ANDHRA JYOTI, Vijayawada. Regd. No H 648

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 8 :: సంచిక 206 | విజయవాడ, జనవరి 28, 1968 ఆదివారం | 8 పేజీలు 15 పైసలు





బీహార్‌లో కొత్త మంత్రివర్గం ఏర్పాటు విషయమై చర్చలు

గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోతో శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా, శ్రీ జి. పి. మండల్‌ల భేటీ

ప్రదేశ్ కాంగ్రెసు నాయకులకు సలహా నివ్వడానికి కేంద్రమంత్రి త్వరలో పాట్నా రాగలరట

పాట్నా, జనవరి 27—

రాష్ట్రంలో కొత్త మంత్రివర్గాన్ని ఎటి జాప్యం లేకుండా ఏర్పాటుచేయాలని బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో. కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా, లోక్‌దళ్ నాయకుడు శ్రీ బి. పి. మండల్‌లకు చెప్పినట్టు తెలుస్తున్నది.

గవర్నరుతో చర్చలు జరిపిన తర్వాత శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా ఎత్తికలవారితో మాట్లాడుతూ మంత్రివర్గం ఏర్పాటు ఏ విషయమై రేపు సాయంత్రం వరకు వ్యవధి నివ్వవలసిందిగా తాను గవర్నరును కోరినట్టు తెలియజేశారు.

ముఖ్యమంత్రిగా శ్రీ మండల్‌ను ఆమోదించడానికి గవర్నర్ ఏదైనా అభ్యంతరం చెప్పారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేదు.

ఈ విషయమై తాను ఇప్పు డేమీ చెప్పజాలనని శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా అన్నారు. శ్రీ సిన్హా, శ్రీ మండల్‌లు గవర్నరితో 30 నిమిషాలు చర్చలు జరిపారు.

మంత్రివర్గం ఏర్పాటు విషయమై బీహార్ కాంగ్రెసు నాయకులకు సలహా ఇవ్వడానికి కేంద్రంలో హోమ్ మంత్రి త్వరలో ఇక్కడకు రాగలరని కాంగ్రెసువర్గాలద్వారా తెలియవచ్చింది.

శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ పి.టి.ఐ. విలేకరితో టెలిఫోనులో మాట్లాడుతూ "నేను ముఖ్యమంత్రిని కాలేకున్నాను. ఈ విషయంలో ఎట్టి సందేహానికి తావు లేదు అని చెప్పాను.

ఈ నాయకులిద్దరూ గవర్నరితో చర్చలు జరిపిన తరువాత రాజభవన్ నుంచి ఈ క్రింది ప్రకటన వెలువడింది:

"కాంగ్రెసు లెజిస్లేచరీ పార్టీ నాయకుడు శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా, శ్రీ బి. పి. మండల్‌తో కలసి నేటి ఉదయం 9.30 గంటలకు గవర్నరితో చర్చలు జరిపారు."

శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా రేపు సాయంత్రం తిరిగి గవర్నరును కలుసుకొంటారు.

శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నాయకత్వాన్ని వ్రంచి మంత్రివర్గం ఏరిపోయిన ఫలితంగా భవిష్యత్తులో అనువరించవలసిన విధానాన్ని గురించి నిర్ణయించడానికి బీహారు కాంగ్రెసు లెజిస్లేచరీ పార్టీ రేపు ఇక్కడ సమావేశమౌతున్నది.

మంత్రివర్గం ఏర్పాటు కృషిలో ఉన్నప్పుడైన కొన్ని ఎరిణామాలు" దృష్ట్యా లెజిస్లేచర్‌పార్టీ సమావేశం అవసరమైనదని కాంగ్రెసు వర్గాలవారు చెప్పారు.

ఈ ఎరిణామాలను గురించి శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా వివరించగలరని కూడా ఆవర్గాలవారు చెప్పారు.

గుంటూరులో ఇండో సోవియెట్ సాంస్కృతిక మహాసభ

నేడే ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

గుంటూరు జనవరి 27— ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం ఎనిమిదవ జాతీయ మహాసభ రేపు ఇక్కడ ప్రారంభమవుతుంది.

రేపు ఉదయం డాకర్ బాలికా నగరిలో తొమ్మిది గంటలకు ప్రతినిధుల రిజిస్ట్రేషన్‌తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

అయితే రేపు సాయంత్రం 4.00 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మహాసభను ప్రారంభిస్తారు. ఈ సందర్భంలో జరిగే సభకు శ్రీ కె. వి. ఎస్. మీనన్ అధ్యక్షత వహిస్తారు. ఆహ్వాన సంఘం తరపున డాక్టర్ డి. ఎస్. రెడ్డి స్వాగతోపన్యాసం ఇస్తారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై రష్యా రాయబారి ఎమ్. ఎం. పెగోవ్, రష్యా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎ. ఎన్. ఎ. గుటిన్ కూడా ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తారు.

పాట్నాలో అల్లర్లు

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో

న్యూఢిల్లీ, జనవరి 27— వివిధ రాష్ట్రాలలో నిన్న రిపబ్లిక్ దినోత్సవం సముచిత రీతిని జరిగింది.

పాట్నాలో గాంధి మైదానం మరియు రిపబ్లిక్ దినోత్సవం తిలకించి తిరిగివస్తున్న ప్రజలపై దుండగులు రాళ్ళు రువ్వడంతో అల్లర్లు జరిగాయి.

ఈ అల్లర్లలో అరడజను మంది పోలీసు సిబ్బంది గాయపడ్డారు.

గాయపడినవారిలో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ కూడా వున్నారు. ఈసందర్భంలో తొమ్మిదిమందిని పోలీసులు అరెస్టు చేశారు.

మొత్తం దేశంలో ఉత్సాహపూరిత వాతావరణంలో రిపబ్లిక్ దినోత్సవం

ఢిల్లీలో సైనిక విన్యాసం: రాష్ట్రపతిచే వందన స్వీకారం

ప్రధాని కోసిగిన్, ప్రెసిడెంట్ టిటో, ప్రధాని ఇందిరాగాంధి, ప్రభృతుల హాజరు

న్యూఢిల్లీ, జనవరి 27—

మొత్తం దేశంలో ప్రజలు 18వ రిపబ్లిక్ దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నారు. 1947 లో స్వాతంత్ర్యం పొందినప్పుడు జరిగిన ఉత్సవాన్ని నిన్న రిపబ్లిక్ దినోత్సవం స్మరణకు తెచ్చింది. అనేక పటణాలలో విద్యుద్దీపాలంకరణ కన్నులపండుగగా వుంది. ముఖ్యంగా ఢిల్లీలో పర్వదిన సంతోష సంరంభాలు వ్యక్తమయ్యాయి.

భారత రాజధానిలో జరిగిన సైనిక విన్యాసంలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ వందనం స్వీకరించారు.

1962లో చైనా దురాక్రమణ అనంతరం విధించిన అత్యయిక పరిస్థితి తొలగిన తరువాత జరిగిన ప్రథమ రిపబ్లిక్ దినోత్సవంలో ప్రజలు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఢిల్లీలో నిన్న రాత్రి ఆకాశం విద్యుద్దీపకాంతితో నిండి వుంది.

రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ వందన స్వీకారం చేశారు.

యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, రష్యా ప్రధాని కోసిగిన్ సైనిక విన్యాసం తిలకించినవారిలో వున్నారు.

నేటి విన్యాసంలో ప్రప్రథమంగా భూమి నుంచి ఆకాశంలోకి ప్రయోగించే రాకెట్లను ప్రదర్శించడం ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా వుంది.

దీనికితోడు 138 విమానాలు వైమానిక విన్యాసంలో పాల్గొన్నాయి. లోగడ ఎప్పుడు ఇన్ని విమానాలు రిపబ్లిక్ దినోత్సవం విన్యాసంలో పాల్గొనలేదు.

వైమానిక దళ విన్యాసంతో రిపబ్లిక్ దినోత్సవం అంతమయింది. ముందుగా హెలికాప్టర్లు వెళ్ళాయి. దానికి పశ్చిమ విభాగం కమాండర్ అధిపత్యం వహించారు. తన్మటి విన్యాసంలో రష్యాలో తయారయిన భారి రవాణా విమానాలు, కాన్ బెర్రా విమానాలు, నాట్, మిస్టిరేస్, హంటర్ విమానాలు కిందిగా ఎగురుతూ పాల్గొన్నాయి.

తరువాత హెచ్చు వేగంగా వయనించే విమానాలకు ముందు ఇండియాలో తయారయిన నాలుగు "మారుత్" విమానాలు వచ్చాయి.

వాటి వెనుకనే 22 మిగ్ ఫైటర్ విమానాలు కన్పించాయి. రష్యాలో తయారయిన ఈ విమానాలు ఒకే సర్యాయం ఇంత పెద్ద సంఖ్యలో కనిపించడం ఇదే ప్రథమం. సైనిక వందన స్వీకారం వేదిక సమీపంలో గానే ఏడు హంటర్ విమానాలు జాతీయ పతాక రంగులను విడిచినవి. త్రివర్ణ పతాక తోరణంగా కన్పించింది.

లక్షలాది ఢిల్లీ పౌరులు రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలను తిలకించారు. సమైక్యతా భావాన్ని భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తూ రిపబ్లిక్ దినోత్సవం జరిగింది.

సైనిక విన్యాసంలో పదివేలమంది పాల్గొన్నారు. వారిలో ఎన్. సి. సి. పట్టుబాలురు కూడా వున్నారు.

తన్మటి ఉదయం నుంచి వేలాది ప్రజలు సైనిక విన్యాసాలు జరిగే మార్గానికి ఇరువైపుల క్రమశిక్షణతో నిలబడివున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్రధాని కోసిగిన్ సైనిక విన్యాసాలు ప్రారంభం కావడానికి కొద్దిక్షణాలముందుగా వచ్చారు.

(మిగతా 6 వ పేజీలో)

లోకంతీరు

"హింసాపూరిత విధానాలను విడనాడాలని రాష్ట్రపతి హెచ్చరించారు పేపరుచూడు కావలిస్తే"

విశాఖలో విద్యార్థుల హిందీ వ్యతిరేక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే నాడు నల్ల బ్యాడ్జీలతో ఊరేగింపు: ప్రధాని, ముఖ్యమంత్రి గడ్డి బొమ్మలు దగ్ధం

27 వ తేదీన పట్టణంలో పూర్తి హర్తాళ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, జనవరి 27—

ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులు నిన్న అధికారభాషల సవరణ చట్టానికి నిరసనగా పెద్ద ఊరేగింపు జరిపారు.

వెయ్యిమందికి పైగా విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఊరేగింపుచేశారు. వీరు భాషాచట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

యూనివర్శిటీలో ప్రారంభమైన ఈ ఊరేగింపు ప్రధాన వీధులమీదుగా సర్వజ్ఞసెంటర్ వద్దకు వచ్చింది. అక్కడ విద్యార్థులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి, విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్ల గడ్డిబొమ్మలు తగులబెట్టారు.

పరిస్థితి ప్రశాంతంగా వున్నదని, ఎటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొన్నామని పోలీసు వర్గాలవారు చెప్పారు.

పంచ విద్రోహశక్తులు, కొన్ని రాజకీయ పక్షాలు విద్యార్థులను దౌర్జన్య చర్యలకు రెచ్చగొట్టడానికి యత్నిస్తున్నట్టు తెలియవచ్చింది.

పట్టణంలో 30 వ సెక్షన్ విధించారు.

విద్యార్థి సంఘం పక్షాన పిలుపునిచ్చిన పురస్కరించుకొని పట్టణంలో నేడు హర్తాళ్ జరిగింది. సినిమాలు, దుకాణాలు మూసివేశారు. ప్రజలు దాదా ఇబ్బందులకు గురియైనారు.

రేపల్లె - తెనాలి రైలు

హింసా వ్యతిరేక ప్రదర్శనల దృష్ట్యా 25 వ తేదీన రద్దుచేసిన తెనాలి-గుంటూరు రైలును విజయవాడనుంచి నడిపించారు.

నెల్లూరులో హౌరా-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ ఆపివేత

హిందీ వ్యతిరేక ప్రదర్శకుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జనవరి 27—హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఇండస్ట్రియల్ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు నేటి మధ్యాహ్నం హౌరా-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెసును లెవెల్ క్రాసింగ్‌వద్ద నిలిపివేశారు. రైలు పెట్టెలపై ప్రదర్శకులు హిందీ వ్యతిరేక నినాదాలు వ్రాశారు. ప్రదర్శన శాంతియుతంగా జరిగింది.

విద్యార్థులు రైలును ఆపివేసి వార్త అందగానే డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎమ్. ఏ. రామకృష్ణప్రసాద్ వెంటనే ఆ ప్రాంతానికి వచ్చి విద్యార్థులను సమర్థించిన వారిని శాంతియుతంగానే అక్కడ నుంచి ఎంపివేశారు.

హిందీ వ్యతిరేకోద్యోగ సందర్భంగా పట్టణంలోని కాలేజీ, హైస్కూల్ విద్యార్థులు తమ తరగతులకు గైర్‌హాజరయ్యారు.

కలకత్తాలో 125 మంది అరెస్టు

కలకత్తా, జనవరి 27—యునైటెడ్ ఫ్రంట్ ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమం మూడవదశలో తొలిదినమైన ఈ రోజు ఎస్‌ప్లనేడ్‌లో 144 సెక్షన్‌ను ఉల్లంఘించి రెండు జట్లుగా వివిధ రాజకీయ పక్షాల వారంటీర్లు 125 మంది అరెస్టయినారు.

యునైటెడ్ ఫ్రంట్ నాయకులు తమ ఉద్యమం మూడవదశ నేలలో జరుగుతుందని గతంలో చెప్పారు.

"ప్రత్యక్షపు పన్నుల భారాన్ని తగ్గించబోము"

ఉపప్రధాని శ్రీ మురార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 27—

ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు ప్రత్యక్షపు పన్నులభారాన్ని తగ్గించాలన్న వాదనను నిరాకరిస్తూ, పెట్టుబడులకు, అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన వనరులను సృష్టించడానికి ప్రభుత్వానికి ఇంద్రజాల సాధన మేమి లేదన్నారు.

అయితే, పన్నుల విధానాన్ని సరళం చేయడానికి తాను సకలయత్నాలు జాగ్రత్తగా పరిశీలిస్తానని శ్రీ దేశాయ్ వాగ్దానం చేశారు.

ప్రయివేటు, పబ్లిక్ రంగాల పాత్రపై పీర్కొనబడ్డ వాదోపవాదాలకు శ్రీ దేశాయ్ ప్రారంభోత్సవంచేస్తూ, కంపెనీపన్ను పన్నుల భారం అధికంగా వున్నదని వాదం చేసారు. తిరుగుబడ్డ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు రేట్లు, అయిదేళ్ళపరిమితి పన్నుల మినహాయింపు, వరదకి సౌకర్యాలు పెక్కు సవరణల రిబేట్లు రూపంలో ఎరిక్షలు పొందుతున్న ప్రయోజనాలను పన్నుకలిసిన మధ్యం సేవించినందుకు మొత్తం తనిఖీయైనవారి సంఖ్య 74కు పెరిగింది.

ప్రయివేటు రంగం అడు, ఏడు సంవత్సరాలలో ఎట్లు జరిగితే అట్లా అనుకొనవలసినదని. అటు పిమ్మట తమకు ఇష్టవచ్చినట్లు రీతిని వ్యవహరించవచ్చునని అనుకు అన్నారు.

ఆ పోరాటి దేశారిక వ్యవస్థకు సహకారం కలిగిస్తున్నదని, పన్నుల పరిధాన్ని సరళం చేసే ప్రయత్నంలో తాను ఈ అంశాలన్నిటి ఎరికిస్తానని శ్రీ మురార్జీదేశాయ్ వివరించారు.

కంటాల్, జనవరి 27 — అనుమతిలేని మరొక 22 మంది మరణించడంతో సత్యాగ్రహం సేవించినందుకు మొత్తం తనిఖీయైనవారి సంఖ్య 74కు పెరిగింది.

కేంద్ర ఉద్యోగాలకు ఇంగ్లీషు, హిందీ ఇతర భారతీయ భాషలలో పరీక్షలు

విధిగా నిర్వహణకు తగు చర్యలు గైకొనవలసినదిగా కేంద్రాన్ని కోరాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హిందీయేతర రాష్ట్రాలు కోరినంతవరకు ఇంగ్లీషు కొనసాగాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27—

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఇంగ్లీషు, హిందీ, ఇతర భారతీయ భాషలలో విధిగా నిర్వహించేటట్టు చూడడానికి తగు చర్యలు గైకొనవలసిందిగా కేంద్రాన్ని కోరాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

దశాబ్దం క్రితమే అన్ని రాష్ట్రాలు అమోదించిన త్రిభాషా సూత్రాన్ని చిత్తశుద్ధిగా అమలు చేయవలసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు పునరుద్ఘాటించింది.

ఇటీవల సవరించిన అధికార భాషల చట్టంలో పేర్కొనబడిన ప్రకారం, హిందీయేతర రాష్ట్రాలు కొనసాగినంతవరకు ఇంగ్లీషును వినియోగించుకొనవలసిందిగా రాష్ట్రాన్ని ఎక్కువగా కోరింది.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల తలెత్తిన భాషా ఆందోళన దృష్ట్యా, భాషా సమస్యను గురించి రాష్ట్ర మంత్రివర్గం నేడు మూడు గంటలకాలంగా చర్చించింది.

మంత్రివర్గం సమావేశం ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎత్తికల వారితో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను ఎన్నికచేసే విధానం పరీక్షలను మూడు భాషలలో (ఇంగ్లీషు, హిందీ మరొక భారతీయ భాషలలో) నిర్వహించడం జరగాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను ఎన్నికచేసే పద్ధతిలో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రతిపత్తి కలిగించేటట్టు తగు చర్యలను గైకొనాలని, హిందీ హిందీయేతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులపై భాషాభారం సమానంగా వుండేటట్టు తగు చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

సమాధాన అనెక్సీ ఇటీవలనే అమోదించిన త్రిభాషా సూత్రం నిజమైన స్ఫూర్తిగా మరొక అనెక్సీ ఆమోదించిన త్రిభాషాసూత్రపు వ్యాఖ్యానించడం తమకు ఆమోదయోగ్యం కాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అయితే ద్విభాషా విధానాన్ని అనుసరించాలని తీర్మానించడం, అంతేకాకుండా వెంటనే విద్యాబోధనను అన్ని దేశాలలో ఇంగ్లీషు పూర్తిగా వినియోగించడమన్నది ఎక్కడ ఉదయించి వేస్తాయని, అభివృద్ధి పరోధానికి మాత్రమే దారితీయగలదని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

భాషా సమస్యపై రాష్ట్ర ప్రభుత్వపైకి ఆరిన తీరు నాయకులకు తెలుపగలరని నేటి పత్రికా సమావేశం ధిల్లి ఎత్తికల వారికి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

తేదీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అర్ శంకర్ జనవరి 26వ తేదీన మాట్లాడుతూ లెఫ్ట్ కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలు దేశ రక్షణ కృషికి భంగకరమైనవని పేర్కొంటూ వాటిని నిషేధించాలని అన్నారు.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణ

ఎస్. సి. సి. సమావేశంలో ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 27— ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ ఎన్. సి. సి. వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, ఎక్కడ వున్నా, ఏమిచేసినా దేశ స్వాతంత్ర్యాన్ని పటిష్ఠం చేయడం ప్రతి పౌరుని విద్యుక్త ధర్మమని ఉద్బోధించారు.

దేశ స్వాతంత్ర్యాన్ని దుర్బలం కావించే ఎటి చర్యకు ఉద్యమించకు రాదని శ్రీమతి గాంధి హెచ్చరించారు.

మనసమైదరిం సమైక్యంగా వుండి, పక్షపాత రహిత ప్రయోజనాలకు మనకు జాతీయ లక్ష్యాలకు ప్రాధాన్య మిచ్చినప్పుడే ఇది సుసాధ్యం కాగలదని ఆమె హితవు పలికారు.

ఇ డియాకు గరకాలమైన, ఉన్నతమైన సంప్రదాయ సంస్కృతులు కలవని. ఎన్.సి.సి. కడెట్లు దేశంపట్ల తమ ఎన్నికల్పిన్యాన్ని వ్యవహరించాలని తాను ప్రత్యేకంగా ఆశిస్తున్నానని శ్రీమతి గాంధి అన్నారు.

మనలో ప్రతివ్యక్తి సాయుధ దళాలలో పనిచేస్తున్నా, మరొక పౌర సేవారంగాన్ని నిర్వర్తిస్తున్నా దేశ స్వాతంత్ర్యం, సమైక్యత విషయంలో ఒక సైనికుడు అని ఆమె ఉద్బోధించారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో సంఘర్షణలు

11 మంది మృతి

రావల్పిండి, జనవరి 27 — ఇక్కడకు నైఋతి దిశగా 150 మైళ్ళ దూరంలో చిన్నూలో ఒక మహిళను అపహరించిన సందర్భంలో జరిగిన సంఘర్షణలో 11 మంది మరణించారు. ఈ సంఘర్షణలో తుపాకులను వినియోగించినట్టు రాష్ట్ర ప్రభుత్వం నిన్న రాత్రి వెల్లడించింది.

ఈ సంఘర్షణ బుధవారంనాడు నిన్న ప్రజలకు పోలీసులకు మధ్య జరిగినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడి ఎత్తికతి అదుపులో వున్నదని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రండి! విరండి!! రక్షణ పొందండి!!!

పిల్లల ప్రధానము ఏమి చూడండి.



వెంకటేశ్వర త్రైస్తవ మహాసభలు

విజయవాడ - (కృష్ణాజిల్లా)

గుణదల ఎవర్ హౌస్ ఎదుటున వేయబడిన పందిరిలో 1968 జనవరి 7 నుండి 11 వరకు

అమెరికా, జర్మనీ దేశములు నుండి ఉపన్యాసకులు రెవ. ఫ్రెడ్ డోయిడ్లిన్, రెవ. ఎ. హెన్రీ మోర్డుకు, రెవ. ఫ్లస్ ఈవింగ్, రెవ హెన్రీ యస్. రిడ్‌మేన్, రెవ. డాల్ రాల్స్‌టాం, మరియు అమెరికా నుండి ఫుల్‌గాస్పెల్ మిషనెసిమెన్ తరపున 19 మంది భక్తులును, మరియు 4 గురు ప్రఖ్యాత ప్రసంగికులును, జర్మనీ నుండి ఒకరును వచ్చెదరు.

డా॥ పి. యం. సామ్యేలు, రెవ. విలిస్ లాస్టి, రెవ. గ్రోస్, రెవ. హారీ డి. పీస్, డా॥ ఇడ్ లాంగ్‌టాం.

లోగుల కొరకు ప్రత్యేక స్థానాలు చేయబడును

రక్షణ — స్వస్థత — విడుదల

పిల్లలకు సుస్వాగతము

వివరములకు: డాక్టర్ పి. యం. సామ్యేలు, డి. డి.

మానవరం :: విజయవాడ-4.

1968 జనవరి 28 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ చతుర్దశి
పగటి: రా॥ 11.15 పూర్వాషాఢ: మ॥ 1.19
వర్జ్యం: రా॥ 9.07 నుంచి 10 41 వరకు

1968 జనవరి 29 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య అమావాస్య
అమావాస్య రా॥ 10.10 ఉత్తరాషాఢ మ॥ 12.43
వర్జ్యం: మ॥ 4.40 నుంచి 6.15 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మరొక ప్రభుత్వం పతనం

బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా చాలా హుందాగా ప్రవర్తించారు. తన ప్రభుత్వం అసెంబ్లీ విశ్వాసాన్ని కోల్పోయినట్టు తెలియగానే రాజీనామా సమర్పించారు.

ఇదేవిధంగా పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ కూడా చేసి వుంటే — గవర్నరు కోరిన ప్రకారం అసెంబ్లీని సమావేశంచేసి దాని విశ్వాసాన్ని కోరివుంటే — ఎంతో బాగుండేది. తన మంత్రివర్గాన్ని గవర్నర్ బర్తరఫ్ చేసి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచి. అసెంబ్లీని సమావేశం చేసినప్పుడైనా ప్రజాస్వామ్య పద్ధతులకు అనుగుణంగా ఆయన వ్యవహరించివుంటే బాగుండేది. అలా కాకుండా స్పీకరు అసెంబ్లీని వాయిదావేయడం, కొత్త మంత్రివర్గాన్ని గురించనడం జరిగింది. అంతేకాక, పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ ప్రజాస్వామ్యేతర పద్ధతులకు దిగి అపకీర్తి పాలైంది.

బీహారులో కడచిన జనరల్ ఎన్నికల తరువాత కాంగ్రెసేతర పక్షాల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడింది. అన్నిచోట వలెనే ఈ కాంగ్రెసేతర ప్రభుత్వం కూడా ప్రజలలో గాఢమైన ఆశాభావం రేకెత్తించింది. అయితే, అది ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ మంతగా కాక పోయినా, మొదటినుంచి కొన్ని ఒడుదుడుకులకు లోనౌతూ వచ్చింది. ఒకదానితో ఒకటి సిద్ధాంత వైరుధ్యాలు, ప్రయోజన వైరుధ్యాలు కలిగిన వివిధ కాంగ్రెసేతర పక్షాలు తమలో తాము కలహించుకొనడం బీహారులో కూడా పరిపాటి అయింది. దాని ఫలితంగా రాష్ట్రంలో ప్రజలకు కూడా అసంతృప్తి జనించడం, పరిపాలనా సామర్థ్యం సన్నగిలడంలో ఆశ్చర్యం లేదు.

అయితే, శ్రీ సిన్హా ప్రభుత్వం పతనానికి ఇవేమీ కారణాలు కాదనుకోండి. కేవలం కొందరు శాసనసభ్యులు పార్టీ మారడంవల్లనే సంయుక్త విధాయక్ దళ్ మెజారిటీ తగ్గిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో వలె ఇక్కడ పెద్దగా సిద్ధాంత సంబంధమైన సమస్యలు తలఎత్తలేదు.

పశ్చిమ బెంగాల్‌లో ఫ్రంట్ ప్రభుత్వం తన స్వీయచర్యల ఫలితంగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. అది ప్రజాస్వామ్య విరుద్ధంగానే కాక, అతివాదుల ప్రాబల్యం క్రింద దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా కూడా ప్రవర్తించింది కనుకనే యునైటెడ్ ఫ్రంట్‌తో మొదటి నుంచి కలిసివున్న డాక్టర్ పి. సి. ఘోష్ దాన్ని వదలిపెట్టి పోవలసివచ్చింది.

బీహారులో అట్టి వంటి దేమీ కనబడదు. ఎస్. ఎస్. పి. సభ్యుడైన శ్రీ బి. పి. మండల్ గణనీయమైన సంఖ్యలో తన అనుయాయులను చీలదీసి వేరే పార్టీ నాపించారు. ఆయన మంత్రి పదవికి భంగం రాకుండా ఎస్.ఎస్.పి. ఏదైనా నిరుబాటు చేసివుంటే ఆయన ఆ పార్టీలోనే వుండేవాడనడంలో సందేహం లేదు. కేవలం పదవి కోల్పోయిన ఆక్రమతోనే ఆయన పార్టీ మారారు. పార్టీలు మారడం ఆయనకు కొత్త కూడా కాదు. కాంగ్రెసు, సోషలిస్టు పార్టీల మధ్య ఆయన రెండు స్తంభాలాట ఆడుతూనే వచ్చారు.

అందువేత శ్రీ సిన్హా ప్రభుత్వ స్థానంలో శ్రీ మండల్ ఆధ్వర్యాన కాంగ్రెసు — సోషలిస్టు దళ్ ప్రభుత్వం ఏర్పడితే, దాన్ని గురించి ఘనంగా చెప్పుకోవలసిందేమీ వుండదు. అది కేవలం అవకాశవాదుల ప్రభుత్వంగానే వుంటుంది. పదవులు దొరికినవెంటనే కొందరు కాంగ్రెసునుంచిగాని, సోషలిస్టుదళ్ నుంచిగాని చీలిపోయి తిరిగి సంయుక్త విధాయక్‌దళ్‌లో చేరవచ్చు. అప్పుడు తిరిగి యథాప్రకారంగా కొత్త ప్రభుత్వం కూడా పడిపోవచ్చు. పశ్చిమ బెంగాల్‌లో ఘోష్ ప్రభుత్వంలో కాంగ్రెసు చేరీ చేరగానే కొందరు విడిపోయినట్టు వార్త వచ్చింది ఈ వార్త ఇంకా ధ్రువపడక పోయినా, ప్రస్తుతం దేశంలో రాజకీయ వాదుల నైతిక పతనాన్ని దృష్టిలో పెటుకుని ఆలోచిస్తే పశ్చిమ బెంగాల్‌లోగాని, బీహారులోగాని ఇటి సంఘటనలు జరిగే అవకాశం లేదనుకొనడానికి వీలులేదు.

ఏమైనా, శ్రీ మహామాయాప్రసాద్ సిన్హాను ఒకందుకు మెచుకొనాలి. ఆయన తన ఓటమిని హుందాగా స్వీకరించారు. తన మంత్రివర్గ పతనానికి ప్రతిపక్షం కుట్ర, అవినీతికర పద్ధతులు కారణమని ఆయన ఆరోపించారనుకొండి. దానిలో అతిశయోక్తి లేకపోవచ్చు కూడా. కాని, ఆ కారణాన గద్దె దిగడానికి ఆయన నిరాకరించలేదు. వెంటనే రాజీనామా చేశారు. తమ ఓటమిని సంయుక్తదళ్ ఎంత హుందాగా స్వీకరించిందో, కాంగ్రెసు తన విజయాన్ని అంతే హుందాగా స్వీకరించడం కూడా మెచ్చుకోదగింది.

ఇదే విధమైన పార్లమెంటరీ ప్రవర్తన ఇకముందుకూడా కొనసాగుతుందా? కాంగ్రెసు ఏమిచేయనున్నదో తెలియదు. పశ్చిమ బెంగాల్ ఉదాహరణ తర్వాత అది మిశ్రమ ప్రభుత్వంలో చేరదనుకొనడానికి ఆస్కారం లేదు. అందుకు దానికి అవరోధంకూడా లేదు. ఉన్న ప్రభుత్వాన్ని ఊడగొట్టడానికి అది కారణభూతమైన తర్వాత కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరిచడంలో పెనుకాడితే అది సమంజసమని అనిపించుకోదు కూడా.

కాగా, ఇరవై సంవత్సరాల కాంగ్రెసు పాలనతో ప్రజలు అసంతృప్తులు కావడం వల్లనే అది క్రిందటి ఎన్నికలలో వీగిపోయింది. పూర్వంకంటె సమర్థమైన, నీతివంతమైన పరిపాలనను అది ప్రజలకు ప్రసాదించగలిగితేనే ఈసారి మాట దక్కించుకోగలదు. లేనప్పుడు, సోషలిస్టుదళ్ అవకాశవాదులతో కలిసి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని పడగొట్టడంలో దాని పదవీ ప్రలోభమే వెల్లడికాక తప్పదు.

"పాబ్లో" ఉదంతం

సుమారు పదిహేనేళ్ళ సుదీర్ఘ వ్యవధితర్వాత ఉత్తరకొరియా తిరిగి ప్రముఖంగా వార్తలలోని కెక్కింది. గత మంగళవారంనాడు జరిగిన "పాబ్లో" నౌక ఉదంతం దీనికి కారణం.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం చాలా యుద్ధాలు పరిమితస్థాయిలో జరిగాయి. పరిమిత యుద్ధాలైనా వాటిలో కొన్ని ప్రపంచ యుద్ధానికే దారితీయగల ప్రమాద హేతువులుగా భీతిగొలిపాయి. వాటిలో మొదటిది ఉత్తర కొరియా, అమెరికాల మధ్య 1950-51 ప్రాంతాలలో జరిగినది.

తిరిగి, అటువంటిది పునరావృతం కానున్నదా? మొన్న జరిగిన సంఘటన ఇట్టి భయ సందేహాలకు కారణమౌతున్నది.

అమెరికన్ గూఢచారి నౌక "పాబ్లో" తమ ప్రాదేశిక జలాలను ఉల్లంఘించినదనే ఆరోపణపై ఉత్తర కొరియన్లు దాన్ని, దానిలోని 83 మంది నావికులను నిర్బంధించారు. నౌకను తమ రేవులోనికి తీసుకుపోయారు.

దీన్ని తీవ్రచర్యగా అమెరికా పరిగణిస్తున్నది. తమ నౌక అంతర్జాతీయ జలాలలో వుండగానే ఉత్తర కొరియను దాన్ని స్వాధీనం చేసుకున్నారని, అది దురాక్రమణ చర్య అని అమెరికా ఆక్షేపణ తెలిపింది. నౌక విడుదలకు తోడ్పడవలసిందిగా సోవియెట్ యూనియన్‌ను కోరింది. కాని, రష్యా అందుకు నిరాకరించింది.

ప్రస్తుతం అమెరికా అభ్యర్థనపై భద్రతా సంఘం ఈ సమస్యను చర్చించడానికి సమావేశమౌతున్నది. అయితే, అదిఎట్టి తీర్మానమైనా చేయడానికి వీలుకలుగుతుందాఅనేది సందేహం. రష్యా వీటో ప్రయోగిస్తే భద్రతా సంఘం ఏమీ చేయజాలదు. సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం కావాలి అక్కడ సుదీర్ఘ చర్చలు కాలయాపనకు దారితీస్తాయి.

అమెరికా అట్టి కాలయాపనకరమైన కార్యక్రమాన్ని ఓర్మితో సహిస్తుందా? లేక పూర్వపు కొరియా యుద్ధంనాటివలె తొందరపడి యుద్ధానికి దిగుతుందా? ఏ యత్నాం యుద్ధానికి తోడు ఇటువంటిదేదైనా సంభవిస్తే ప్రపంచ శాంతికి అంతకంటె మహా ప్రమాదం మరొకటి వుండదు.

ఇండియన్ రిపబ్లిక్ — అవతరణకు దారితీసిన ముఖ్య సంఘటనలు

1929 వ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ రాత్రి 12 గంటల సమయం. స్వతంత్ర భారత చరిత్రలో ఒక మహత్తరమైన సుదినం. ముఖ్యంగా పంజాబ్‌లోని ప్రజలకు ఎముకలు కొరికే చలి. పన్నెండైన రావినదీ తీరాన బ్రహ్మాండమైన పెండాల్‌లో భారత ప్రజల భాగ్యవిధాత స్వర్గీయ పండిత్ నెహ్రూ అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. సంపూర్ణ స్వాతంత్ర్యం పొందేవరకు బ్రిటిషువారితో భారతీయులు ఏ విషయంపై కూడా ఎలాటి సంప్రతింపులకు కూడా అంగీకరించని దారిద్రాత్మకమైన తీర్మానం ఏకగ్రీవంగా చేయబడింది. తీర్మానాన్ని భారత జాతీయ కాంగ్రెస్ దృఢమైన నిశ్చయంగా ఎరగజేయాలని భారత ప్రజలకు 1930 జనవరి 26 వ తేదీన విన్నవిస్తూ ఒక విజ్ఞప్తి చేసింది.

1930 జనవరి 26

1930 జనవరి 26 ఆదివారం సమస్త భారతావని అనేక నగరాలలోను, పల్లె ప్రాంతాలలోను సంపూర్ణ స్వాతంత్ర్య దినపు ప్రతిన పూనింది. త్రివర్ణ పతాక సాక్షిగా "వందేమాతరం, యుండా ఉంఝా రహే హమారా" మొదలైన జాతీయ గీతాలతో కోట్లాది ప్రజానీకపు సంపూర్ణ స్వాతంత్ర్యం మా జన్మహక్కుగా దృఢమైన ప్రతిజ్ఞ చేసింది. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం జనవరి 26వ నవోత్సాహంతో ప్రజలు సింహావలోకనం చేసుకోవడం పరిపాటి అయిపోయింది. ఈ బ్రహ్మాండమైన ప్రదర్శన చూచి బ్రిటిషు ప్రభుత్వానికి కంపరమెత్తింది. భారతదేశపు నలుమూలలు అనేక ప్రాంతాలలో లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగాలు వైర విహారం చేశాయి. అనేకమంది నాయకులు కష్టనష్టాలకు అలవడినారు.

రాజ్యాంగ సభా సభ్యుల ఎన్నికలు

హిందూ, ముస్లిం, సిఖ్ జాతులను ముఖ్య జాతులుగా గుర్తిస్తూ వివిధశాసన సభలు ఒక ప్రతిపదిక చొప్పున అన్ని ప్రాంతాలవారికి సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ 1946 జూలైలో ప్రాంతీయ అసెంబ్లీల ద్వారా రాజ్యాంగ పరిషత్‌కు భారతావనిలో ఎన్నికలు జరిగాయి. 296 సభ్యులలో ముస్లింలీగు పార్టీ వారు కేవలం 73 మంది మాత్రమే ఎన్నికయారు శ్రీ జిన్నా అగ్రనాయకులయ్యారు. లీగుకు ముఖ్యంగా ఆయన వ్యక్తిత్వానికి ప్రత్యేక ప్రతిపత్తి ఏర్పడుతుందని బాహాటమయింది. వెంటనే రాజ్యాంగ సభను బహిష్కరించడం ముఖ్యంగా పాకిస్తాన్ విభజనకోసం ప్రత్యక్ష సంఘర్షణయే మార్గమని ఆయన ముస్లిములను పురిగొల్పడం జరిగింది. ఫిత్పలితంగా బెంగాల్ మొదలైన అనేక రాష్ట్రాలలో మతోన్మాదంతో రక్తపుటేరులు ప్రవహించాయి. బిటిషువారు దేశవిభజనకోసం అలీని నెహ్రూను లండన్ పిలిపించి రాజీచేయు విధి యుండారు. చివరికి అది ఫలించనది. లీగు దృష్టిలో వుంచుకొని మీరట్ కాంగ్రెసు సమావేశంలో నిర్వికల్ప స్వతంత్ర ప్రజాస్వామ్య సమైక్య ప్రభుత్వ నిర్మాణం కోసం లీగ్ దోహదమిచ్చినా మా కార్యక్రమం నిరాటంకంగా కొనసాగిస్తామని ఎండిన జవహర్‌లాలు నెహ్రూ నొక్కి వక్కాణించారు.

రాజ్యాంగ సభ తొలి సమావేశం

1946 డిసెంబర్ తొమ్మిదవ తేదీన రాజ్యాంగ సభ మొదటిసారిగా సమావేశం జరిపింది. ఈ సమావేశానికి తాత్కాలికాధ్యక్షుడుగా గొప్ప వార్తామెంటరీ అనుభవజ్ఞుడు శ్రీ సచ్చిదానంద సిన్హా నియమింపబడినారు. తదుపరి శ్రీ రాజేంద్రబాబు ఎన్నికయిన సంగతి మనందరికీ తెలుసు. డాక్టర్ జయకర్, డాక్టర్ అంబేద్కార్ చేసిన కొన్ని సూచనలతో ఏకీభవిస్తూ డిసెంబర్ 13 వ తేదీతో సమావేశం ముగిసింది. ద్వితీయ సమావేశం 1947 జనవరి 20న తృతీయ సమావేశం 1947 ఏప్రిల్ 28 వ తేదీన, తుదుర సమావేశం 1947 జూన్ 14 వ జరిగాయి. ఈ సమావేశాలలో డాక్టర్ అంబేద్కార్ అధ్యక్షతన ఏడుగురితో రాజ్యాంగ రచనకు ఒక కమిటీని ఏర్పరిచారు. హిందీ అనువాదానికి శ్రీ పురుషోత్తమ్ టండన్‌కు ఈ సమావేశం అధికారం యిచ్చింది.

రాజ్యాంగసభ ఖర్చు

రాజ్యాంగసభ మూడు సంవత్సరాల వ్యవధిలో 11 సమావేశాలు జరిపింది. మొత్తం 165 రోజులే సమావేశాలకు పట్టింది. రష్యా, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, దేశాల రాజ్యాంగ చట్టాలను తరచివేయడంతో 114 రోజులకాలం జరిగిపోయింది. 7635 తీర్మానాలలో 2473 తీర్మానాలపైనే చర్చ జరిగింది కొంతమంది సభ్యులకు కొన్ని ప్రమాదాలు కూడా సంభవించాయి మొత్తంమీద మన రాజ్యాంగసభ అయ్యి 64 లక్షల రూపాయలు.

రాజ్యాంగ చట్టం తుది రూపం

1949 నవంబర్ 26 నాటికి 395 సూత్రాలు, ఎనిమిది అధ్యాయాలతో మన రాజ్యాంగ చట్టం పూర్తయింది. జనవరి 26వ చారిత్రాత్మకమైన దినంగా గుర్తించడానికి రెండు సూత్రాలు అగి 1950 జనవరి 26 న రాజ్యాంగ చట్టం అమలులోకి తీసుకొని రావడం జరిగింది.

రాజ్యాంగ చట్టం విశిష్టత

భారత రాజ్యాంగ చట్టంలో ఫెడరల్ విధానం, యూనియన్ రాజ్యాంగ విధానం రెండూ ద్యోతకమవుతాయి. కేంద్రానికి, రాష్ట్రాలకు గల హక్కులు దేశ ఐక్యతకోసం కేంద్రాని కివ్వబడినవి ప్రత్యేకతదీనిలో ఎమ్మెలమవుతుంది ప్రజాస్వామ్యవిధానానికి సంకుచితత్వం. అసమానత. అంటరానితనం రూపుమాపబడినవి విధానాన్ని గురించిందం జరిగింది. 21 సంవత్సరాల వయస్సు నిండిన వారందరికీ ఓటు హక్కు కలుగజేస్తూ పౌరులకు ప్రాథమికహక్కులు స్వాతంత్ర్యం, సమానత్వం, మత స్వేచ్ఛ, సంస్కృతి, విద్యాసంబంధాధికారాలు. అస్పృశ్యత, ప్రత్యేక న్యాయస్థాన వసతులు ముఖ్యంగా ప్రత్యేక ఎరిస్థికులలో రాజ్యాంగపద్ధ సవరణకు కూడా పార్లమెంటుకు వీలు కల్పిస్తూ ప్రజాస్వామ్య సంస్థల ప్రజాప్రభుత్వపు సిద్ధాంతాన్ని చిరస్థాయిగా నవలీకృతం చేయడానికి తీర్మానించింది.

మన సమస్త భారత పౌరులు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయ, మత, గౌరవ సమానత్వపు ఫలాలను అనుభవించడానికి దేశ ఐక్యతకు, రక్షణకు దృఢమైన దీక్షవహించమని రాజ్యాంగపద్ధం మనకు ఆదేశిస్తూవుంది. ఇక శిరసావహించవలసిన భారం మనది.

—శ్రీ వలేటి వెంకటేశ్వర్లు.

గుంటూరులో నేడు ప్రారంభం కానున్న

ఇండో-సోవియెట్ సాంస్కృతిక మహాసభ విశేషాలు

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం ఎనిమిదవ జాతీయ మహాసభ నేడు గుంటూరులో జరుగుతున్నది. దీనిలో రెండు వేలమంది (అయిదు వందల మంది ప్రతినిధులు, 1500 మంది పరిశీలకులు) పాల్గొంటారు. ఈ మహాసభలో దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొంటారు. వీరు వివిధ రాష్ట్రాలలో వున్న ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘానికి చెందిన 450 గ్రామాలకు ప్రాతినిధ్యంవహిస్తారు. ఈ మహాసభ డాక్టర్ బారిగా నగరంలో జరుగుతుంది. దీనికి వుండే నాలుగు ద్వారాలకు ఇండో-సోవియెట్ మైత్రి కోసం కృషి చేసిన నలుగురు భారతీయ ప్రముఖుల పేర్లు పెట్టారు. వాడ్రేలాలీ బహదూర్ శాస్త్రి రామేశ్వరి నెహ్రూ, డాక్టర్ జయసూర్య, డాక్టర్ ఏ. రామలింగారెడ్డి.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం 1954 లో డాక్టర్ బారిగా, మరికొందరు మేధావులచే స్థాపింపబడింది. ఈ సంఘం కర్షకులు, గోవులు, ఉభయ దేశాల పర్యటనలు, ప్రదర్శనలు, సోవియెట్ తయారి కాలు ప్రదర్శనలు వగైరాలద్వారా ఇండియా, రష్యా ప్రజల మధ్య అవగాహన కోసం గత ఎనిమిదు సంవత్సరాలుగా కృషిచేస్తున్నది. వివిధ రంగాలకు చెందిన మూడు వందల మంది ప్రముఖులు "ఇస్కాన్" జాతీయ కౌన్సిల్‌లో వున్నారు.

ఈ మహాసభలో అరుణాఆసఫ్‌అలీ, పార్లమెంటు సభ్యులు అర్జున్ అరోరా, కె.డి. మాలవీయ, రమేష్‌చంద్ర, శివశంకరపిళ్ళై, జి. శంకరకురుప్, శ్రీశ్రీ, వుద్దవర్తి నారాయణాచార్యులు, డాక్టర్ మీనాక్షి మంచరం, రజనీపటేల్, మోహన్ కుమార మంగళం కొంగర జగయ్య, బలరాజ్ సాహ్నా మొదలైన వారు పాల్గొంటున్నారు.

1952-61 సంవత్సరాల మధ్య జాతీయ దళాధ్యక్షులు రష్యాలో ఇండియా రాయబారిగావున్న శ్రీ కె. పి. ఎస్. మీనన్ మహాసభకు అధ్యక్షత వహిస్తారు. ఈయన ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం అధ్యక్షులు. ప్రారంభోత్సవ సభలో తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ముఖ్య అతిథిగా వుంటారు. ఆంధ్రప్రదేశ్ "ఇస్కాన్" అధ్యక్షులు, ఆహ్వాన సంఘాధ్యక్షులైన డాక్టర్ డి. ఎస్. రెడ్డి (ఉస్మానియా యూనివర్శిటి వైస్ ఛాన్సలర్) స్వాగతం చెబుతారు.

ఈ మహాసభకు సోవియెట్‌రష్యా నుంచి సహృద్భావ ప్రతినిధివర్గం పాల్గొంటున్నది. ఇది రష్యాలోని సోవియెట్-ఇండియన్ సాంస్కృతిక సంబంధాల సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. దానికి సోవియెట్ కార్టియా ఎడిటోరియల్ మంత్రి జి. గోష్వెలి నాయకత్వం వహిస్తారు. ఇండియాలోని రష్యా రాయబారి శ్రీ పెగోవ్, మద్రాసు, బొంబాయి కలకత్తాలలో వైస్-కాన్సల్స్, మద్రాసులోని కాన్సుల్ పాల్గొంటారు.

రష్యాలో 50 సంవత్సరాల సోవియట్ ఉద్యమం సాధించిన విజయాలను వివరించే సాంస్కృతిక ప్రదర్శనలను రష్యా నుంచి వచ్చిన ఒక ప్రతినిధివర్గం నిర్వహిస్తుంది.

మహాసభ మొదటిరోజు బహిరంగ సభకు లక్షమంది ప్రజలు హాజరు కాగలరని భావించబడుతున్నది.

ఈ మహాసభవల్ల ఆంధ్ర ప్రజానీకం అశేషమైన అభిమానాలు ప్రదర్శిస్తున్నది. వివిధాల రూపంలోను, ఇతరత్రాను పలు సహకారం విశేషంగా లభించింది. వివిధ రాష్ట్రాలనుంచి విశేషంగా ప్రతినిధులు పాల్గొంటున్నారు.

1963 లో ఇండియా-సోవియెట్-రష్యాల మధ్య ఇతోధిక సాంస్కృతిక సహకార మార్గాలను ఈ మహాసభలో అన్వేషిస్తారు.

1921 లో "లెనిన్" జీవిత చరిత్రను రచించిన ప్రముఖ ఆంధ్ర జర్నలిస్టు శ్రీ జి. వి. కృష్ణారావును ఈ మహాసభలో సన్మానిస్తారు. మహాసభ ఆఖరురోజున "సోవియెట్ భూమి" 30 వ వార్షికోత్సవం జరుపబడుతుంది.

ఇంతేకాక, ఈ ఏడాది సోవియెట్ భారతీయ సాంస్కృతిక సంఘం ఎదవ వార్షికోత్సవం.

ఇండో-సోవియెట్ మైత్రి, ప్రపంచ శాంతులపైన, ఇండో-సోవియెట్ ఆర్థికసహకారంపైన ఈ మహాసభలో రెండు గోష్ఠులు జరుగుతాయి.

ఎగ్జామినేషన్ హాలులో గందరగోళం

విద్యార్థికి గాయం

జల్పాయిగూరి, జనవరి 27 — మొన్న ఇక్కడ ఒక విద్యార్థిని కత్తి పోట్లతో అనుమతిలో చేర్చారు.

ఎగ్జామినేషన్ హాలులో జరిగిన అవాంఛనీయసంఘటనలలో ఈ విద్యార్థి గాయపడినట్టు తెలుస్తున్నది.

పరిశీలకులు కఠినంగా వున్నవని భావించి పరీక్షార్థులు ఎగ్జామినేషన్ హాలులో తమ జవాబు పత్రాలను చింపివేసి, హాలు వెలుపలికి పరుగెత్తుతూ తరలివెడుతుండగా పెద్ద గందరగోళం జరిగింది.

ఈ దుష్సంఘటనలు ఇక్కడ అనంద బంధ్రప్రసిద్ధింగ్ కాలేజీలో చెలరేగాయి. మూడు పోస్టు బాయిదాపడిన ఉత్తర బెంగాల్ యూనివర్శిటీ పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్ష జరుగుతుండగా ఈ ఉద్రిక్త పరిస్థితి నెర్పడింది.

మొన్నటికి పరీక్షలు ప్రారంభమై రెండు రోజులు అయింది.

నిలిగురి, డార్జిలింగ్‌లలో మాత్రం పరీక్షలు నిర్విఘ్నంగా కొనసాగాయి.

ప్రధాని కోసిగిన్‌చే నెహ్రూ మ్యూజియం సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 27 — సోవియెట్ ప్రధాని కోసిగిన్ నేడు తీన్‌మూర్తి భవనం లోని నెహ్రూస్మారకమ్యూజియమ్‌ను గ్రంథాలయాన్ని సందర్శించిన తర్వాత ఎతికల వారితో మాట్లాడుతూ, "మహా మనిషి స్మారకచిహ్నాలు తనను విదికెక్కుతున్నవని అన్నారు.

విదేశాంగ కార్యదర్శి మంత్రి శ్రీ వి. ఆర్. భగత్, నెహ్రూ మెమోరియల్ మ్యూజియం డైరెక్టర్ శ్రీ వి. ఆర్. సందాలు కోసిగిన్ బృందానికి మ్యూజియంలోని వివిధ భాగాలు చూపెట్టారు.

ప్రెసిడెంట్ టిటో పర్యటన పరిసమాప్తి

న్యూఢిల్లీ విమానాశ్రయంలో రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులచే ఘనంగా వీడ్కోలు

తన చర్చలు అత్యంత ప్రయోజనకరమని యుగోస్లావ్ నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 27 — ఇండియాలో అయిదురోజుల పర్యటన ముగించుకొని, నేటి ఉదయం అడిస్‌అబాబా బయలుదేరిన యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో దంపతులకు నేడు విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు చెప్పారు.

విమానాశ్రయంలో ప్రెసిడెంట్ టిటో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తదితర నాయకులతో తాను ప్రయోజనకరమైన చర్చలు జరిపినట్టు పేర్కొన్నారు.

ఆ తర్వాత ప్రెసిడెంట్ టిటో విమానం నుంచి రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్‌కు ఒక సందేశం పంపుతూ భారత నాయకులతో తన చర్చలు రెండు దేశాలమధ్య మరింత సహకారానికి, ప్రపంచ శాంతికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో బృందానికి విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కేంద్ర మంత్రులు, దౌత్యోద్యోగులు వీడ్కోలు చెప్పారు.

ప్రెసిడెంట్ టిటో విమానంలోకి వెళ్ళిన వెంటనే గౌరవ సూచకంగా 21 సార్లు శతఘ్నులు పేలాయి.

టిటో, కోసిగిన్‌లతో ప్రధాని ఇందిర చర్చలు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ టిటో, సోవియెట్ ప్రధాని కోసిగిన్‌లతో సమస్యలగా చర్చలు జరిపారు.

ఈ చర్చలలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ కార్యదర్శి తోడ్పడ్డారు.

టిటో, కోసిగిన్‌ల పరివారాలు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఈ త్రైపాక్షిక సంభాషణలు ప్రెసిడెంట్ టిటో బసచేస్తున్న గదిలో జరిగినవి.

ఈ చర్చల అనంతరం అధికార ప్రతినిధి మాట్లాడుతూ వారు ప్రపంచ పరిస్థితి గురించి సమీక్షించినట్టు తెలియజేశారు.

నిన్న సాయంత్రం రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, హోం మంత్రి శ్రీ చవాన్, వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌లు ప్రధాని కోసిగిన్‌తో వేరు వేరుగా చర్చలు జరిపారు.

కేరళ ప్రభుత్వం విధించిన సివిల్ సప్లయిల కమిటీలు

గ్రామసీమలను భయభ్రాంతులను కలిస్తున్నవని ఎన్నికలకంటలా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మజీ అలోసిం డాడు.

బి.పి. మండల్‌కు కాంగ్రెసు పార్టీ మద్దతు

బీహార్ గవర్నర్‌తో శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా చర్చలు

పాట్నా, జనవరి 27 — బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా నిన్న ఉదయం రాష్ట్ర గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోను కలుసుకొని అయితో 45 నిమిషాలు చర్చలు జరిపారు.

ఆ తర్వాత శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా పత్రికలవారితో మాటాడుతూ, శ్రీ బి. పి. మండల్ నాయకత్వాన ఏర్పడినున్న కొత్త మంత్రివర్గాన్ని బలపరచడానికి తమ పార్టీ నిర్ణయించుకొన్నట్టు తెలియజేశారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా శ్రీ మండలను ఆహ్వానించాలని శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా గవర్నరును కోరారు.

కొత్త మంత్రివర్గానికి నాయకత్వం వహించడానికి శ్రీ మండల్ అర్హుడా కాదా అన్న విషయాన్ని గురించి చర్చించారా అనిప్రశ్నించగా, మండలను బలపరచాలన్న తమ పార్టీ నిర్ణయాన్ని గవర్నర్‌కు తెలియజేయడమే తమ ప్రధాన కర్తవ్యమని శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా బదులు చెప్పారు.

సంయుక్త విధాయక్ దళ్ విజ్ఞప్తి

పాట్నా, జనవరి 27 — అవినీతి ఆరోపణలు గల కాంగ్రెసు మాజీ మంత్రులు అరుగురిని కొత్త మంత్రివర్గంలో చేర్చుకొనరాదని సంయుక్త విధాయక్ దళ్ విన్నవించింది.

కోషిత్‌దళ్ ఒక పార్టీ కాదని, అది కేవలం కొన్ని పార్టీలనుంచి వేరుపడిపోయిన వారిలో ఏర్పడినందువల్ల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు దానికి లేదని సంయుక్త విధాయక్ దళ్ అభిప్రాయపడుతున్నట్టు శ్రీ కర్పూరీ ఠాకూర్ (ఎస్.ఎస్.పి) చెప్పారు.

కాంగ్రెసు-కోషిత్‌దళ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ బి. పి. మండలే ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కాదని కూడా శ్రీ కర్పూరీ ఠాకూర్ పేర్కొన్నారు.

ప్రతిపక్షంగా వుండడానికి విధాయక్ దళ్ నిర్ణయం

సంయుక్త విధాయక్‌దళ్ చీలిపోకుండా అసెంబ్లీలో శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నాయకత్వం క్రింద ప్రతిపక్షంగా వ్యవహరించగలదని శ్రీ ఠాకూర్ చెప్పారు.

అసెంబ్లీలో బలాబలాల పరిస్థితి తమ పార్టీ గొరవస్తుందని అయిన అన్నారు.

ఈ క్రింది మంత్రులపై ప్రభుత్వంతో సంయుక్త విధాయక్‌దళ్ సహకరించగలదని అయిన తెలియజేశారు.

1. అయ్యర్ కమిషన్ దర్యాప్తులో వున్న అరుగురు కాంగ్రెసు మాజీ మంత్రులను కొత్త మంత్రివర్గంలోకి తీసుకొనరాదు.

2. మంత్రివర్గం ఏర్పాటుచేయడానికి కోషిత్‌దళ్‌కు అనుమతి నివ్వరాదు.

30వ తేదీన బీహార్ బంద్

ఫ్రంట్ ప్రభుత్వం పడిపోయిన తీరుకు నిరసనగా జనవరి 30వ తేదీన బీహార్ బంద్ నిర్వహించాలని సంయుక్త విధాయక్‌దళ్ నిర్ణయించింది.

ఈ విషయాన్ని బీహార్ రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ప్రణవ్ ఛటర్జీ మీడియా

ఆంధ్రజ్యోతి
ఆదివారం అనుబంధం

మహావేదాంతి. వాగ్గేయకారుడు

శ్రీ కాకర్ల త్యాగరాజు

(మహావాగ్గేయకారకుడు శ్రీ కాకర్ల త్యాగరాజు ద్విశతాబ్ద్యుత్సవాలు దేశమంతటా జరుగుతున్న సందర్భంలో సంగీత ప్రపంచానికి ఆయన చేసిన సేవను వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము.
— ఎడిటర్)

క్షయోగానికి పరిపక్వదశ భక్తియోగం. ఈ భక్తియోగంతోనే త్యాగరాజు ఆరాధన వంపూర్ణతను సంతరించుకొంటుంది. అనడంలో అన్నట్లు — "One must die as an artist to reborn as a yog —" అలాంటి యోగే త్యాగరాజు ఆ మహాయోగిలో మనకు ఒక సంగీత తపస్వి-మహాకవి — వేదాంతి-తత్వవేత్త - దర్శనమిస్తారు. ఈ పిన్నమూర్తుల సమన్వయమే కళాకారునికి చిరస్థాయి కల్పిస్తుంది అందుకే త్యాగరాజు చిరస్మరణీయుడైనాడు.

పద్దెనిమిదవ శతాబ్దం కర్ణాటకసంగీతానికి "రినైసాన్స్" యుగమనాలి. ఆ శతాబ్దంలోనే మనకు త్యాగరాజు, త్యాగయ్య దీక్షితార్ వంటి సంగీత త్రిమూర్తులు లభ్యమైనారు. అయితే, అప్పటికన్నా అవుతున్నదాన విషయం ఈ ముగ్గురు వ్యక్తులు కావడం. ఒకే గ్రామంలో జన్మించడం కర్ణాటక సంగీతానికి స్థిరమైన రూపం కల్పించిన త్రిమూర్తులనన్నా "తిరువైయ్యూరు" గ్రామం ఎన్ని నోములు నోచిందో.

సంగీతానికి, పద్యానికి పేరుగాంచిన వంశంలో జన్మించిన త్యాగరాజు చిన్నవాటి నుంచి ఆ రెండిటిలోను తండ్రికి తగ్గ

శ్రీ
కోడూరి
శ్రీరామమూర్తి

వారసుడయ్యాడు. "సంగీతజ్ఞానం, భక్తి నా కర్మాస్త్రం కలదా —" అని తనలోనే చిన్నవాడే అతనికి తల్లి ఉగ్గుపాలతో రంగరించింది వీణకాక హస్తయ్య సంగీత సాంప్రదాయాన్ని చెందిన అతని మాతృమూర్తి దివ్యతనంలోనే త్యాగరాజు రామదాసు కీర్తనలు, జయదేవుని అష్టపదులు, పురందరదాసు కీర్తనలు నేర్చింది. "నరదే సంగీత మనూతో భగవంతుని అర్చి దాం త్యాగరాజు.

ఉపనయనంనాడు కొడుకుకు రామతారకమంత్రోపదేశం చేస్తున్నప్పుడు తల్లి వెంకటరమణయ్యగారి వద్ద సంగీత సాధన ప్రారంభింపజేసింది. తండ్రి రామబ్రహ్మంగారు ఉపనయన పెద్దవాడై "రామనిధి నామామ్యాహమ్" అనినాడు పుత్రుడు. రాగసుధారసపానంతో అలరారుతూ స్వరకీర్తన తండ్రి పచ్చిగా ఉపదేశించి ఉపనయనం పూర్తి చేసి రామనామ్యాన్ని రామనిధి నామామ్యాన్ని ఉపదేశించి పంపించాడు. "స్వరార్థవ" గ్రంథ సహాయంతో నారదుడు త్యాగి జన్మ మహనీయ వాగ్గేయకారుడుగా తరించాడు.

రామకృష్ణ యతీంద్రుల ఆదేశంతో నే త్యాగయ్య రోజుకు 96 వాతాకు చొప్పున రామతారక మంత్రాన్ని 21 సంవత్సరాల కమ్రపాటు జపించి 96 కోటి నామ జపం పూర్తిచేశాడు. ఒకే పాండిత్యంతో త్యాగరాజు గానంచేసిన కీర్తనలు నలుదిక్కులా ప్రతిధ్వనించాయి. "నాదమునా కనవలెను నరాకృతియే" అని త్యాగయ్య శ్రీరాముని కీర్తనా మూర్తిగనించిన గానమునా త్యాగరాజులు జనన అనారింద నాగింది.

త్యాగరాజు సంగీత పద్యంలో వైశిష్ట్యమున్నట్లు అయన భక్తితత్వంలో కూడా ఎమ్మెల్యేపోతే దాన్నాడు. కృతులలో సంగతులు చేయడాన్ని సృష్టించి, నాహాత్మ్యాన్ని లభించ లేకుండా సంగీతాన్ని సేవ కల్పించి, వారేదు పుణ్య భావాలను ఎటిచేందడానికి తాపు కల్పించి, సమాజ రాజసృష్టం గావించి, సంగీతంలో కొత్త పుంతలు తొక్కిన త్యాగరాజు భక్తి పథంలో కూడా తన పేరిమతను నిలుపుకున్నాడు.

త్యాగరాజు భగవంతుని ఎప్పుడూ స్తోత్రం చెయ్యడు. ప్రేమగా పలవరించడం, కోప్పడడం, అలగడం ఇవన్నీ అతనికి భక్తిలో మనకు వ్యక్తమవుతాయి. త్యాగరాజు సమకాలీనులైన శ్యామశాస్త్రి దీక్షితార్లు త్యాగరాజులవలె భగవంతునివద్ద ఆత్మీయత ప్రకటించ లేకపోయారు

త్యాగరాజులకు శ్రీరామచంద్రుని దగ్గిర "బ్రోవవయ్యా:- రఘురామా! - భువనమెల్ల నీవై నన్నొక్కనివి-" అని అడిగి ఆత్మీయం. 'ఎందు వలచితే నీ సౌష్ఠవమిలోపుర-అని కోపగించి అధికారంతో మాటాడినవి చేపట్టి మహారాజవైతివి" అని వేళాకోళం చేయగల తనువు. "అలుగ కారణ నేమిటో రామ. నీ వాదంబిన్నుడు లాడిన నాతో." అని బుజ్జగించగల బాంధవ్యమూ-"రారా! - మామీదిదాక రారా!-" అని నీవవగల స్నేహమూ ఉన్నాయి. శ్రీరాముడు తండ్రుని దగ్గిరే కాదు - అమ్మవారి దగ్గిర కూడా అయన కా దమవు ఉంది. అందుకే అయన "నీతస్య మాయమ్మ- శ్రీరాముడు మాకు తండ్రి-" అని నిర్భయంగా చెప్పుకోగలిగాడు.

త్యాగరాజుకు శ్రీరాముడి మీద కోపం వచ్చే "అనిగి మనము లెవ్వరనుపలించిరి-అమూలానా - ఆశ్రయించి వర మడిగిన పిదప అడవిటోయినను. ఆశలహరణ రక్షనీ యిచ్చుటకు - అవ్వదె ముక్కుపోయే." అంటూ నాలుగూ దులిపేశాడు కాబట్టి అంటే "విను బాసి యరిగినిమను మొయ్యవరానను పిదిచి కడకుకురా" అని బ్రతిమాలుకొంటాడు త్యాగరాజు శ్రీరామచంద్రుని వద్ద మారాం చేసిన సమయనలు కూడా లెకపోలేదు భైరవి రాగంలో కీర్తన మాడింది—

"తనయుని బ్రోవ జనవి వచ్చునో-తల్లి యొద్దకు బాలుడు పోనో - ఇనకులో తమ మా రహస్యము నెరిగించుము-పత్నియనే ఇదే పు చనినో-వారి ముగ కవి పైపలు ఇనునో-నిన్ను కంటికి ఉండు వెడలనో-మనా త్యాగరాజనుత రమ్ము దేవుడా-"

ఎంత బాంధవ్యం లేకపోతే చివరనే దిగి రమ్మని మంకుపట్టు పట్టగలడు త్యాగరాజు!

త్యాగరాజుకు భగవంతుడు - ఆప్తుడు-ఆత్మీయుడు-బంధువు-అన్నీను, అయిన భగవంతుడు ఎదో మహోన్నత శిఖరాలలో కూర్చొని తంతు చెయ్యడు. ఉపవుగా ఎలకలిస్తాడు. ఆలగిస్తాడు. మందలిస్తాడు. తలి పిడ్డలు బుజ్జగి చినట్లుగా బుజ్జగిస్తాడు కడ తల్లిలా లలిస్తూ-గా అలగిస్తాడు.

పరమాత్ముని వద్ద ఇంటి ఆత్మీయత వసుకోగలిగిన ఏకైకశిష్యుడు, త్యాగరాజులే కనబడిపు

దీక్షితార్ అమ్మవారిని సోత్రంలాగ నీలాంబరిగలో "అంబ నీలా తాక్షి కరుణకటాక్షి, అని లోకాక్షి, కటాక్షి-అంటూ (వస్తుతస్తే-త్యాగరాజ అత్మీయుడు లాగా అమ్మవారితో మధ్యమావతి రాగంలో "నీదయకువవలెను బ్రోవవేనిను నీవాపట్టు లెవరమ్మా-" అంటాడు. ఎంత చక్కటి ప్రార్థన: అమ్మను అంతకన్నా ఏమి అడుగుతాము మనం:-

దీక్షితార్ శంకరుని శంకరాభరణ రాగంలో "అక్షయలింగ విభో- సంస్థంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకా" అంటూ స్తుతిస్తే. త్యాగరాజు-అదే శంకరుని అఠాణారాగంలో "ఇంతే ప్రణతార్తిహర దనుచు పేరెవరికో శంకరుడని నీ కీర్తి. దలపక్కరగ చిరకాలము నదిముల దండమిడి నాయెడ దయ లేదా యె॥ఇలు॥ కరుణ యురము నొసటు భుజములు-ధరపై సొక్కి మొక్కగ లేదా-శరణ ననుచును మొరలిడ లేదా-ఎందనటేక-త్యాగరాజనుత. ॥ఇలు॥. ఈ కీర్తనలో త్యాగరాజు శంకరుణ్ణి "ఏమి టోయి-పెద్దపేరు పెట్టుకున్నావ్ "ప్రణతార్తి"హరుడని - నువ్వుచేసే నని యిదేనా" అంటూ అభిమాన పార్టీ లీడర్ల దబాయింపులు అయితే-అందులో అంతర్లీనమైన ఇంది అనన్యసామాన్య మైన భక్తి సంపద.

ఇక - శ్యామశాస్త్రి ఎరమేశ్వరిని సావేరిలో శంకరి-శంకరి దుర్గ-మాకీ- అని లాండేశ్వరి కాలిపు-" అంటూ స్తుతిస్తే త్యాగరాజ అ అమ్మలగన్న యమ్మను ఎంత అందంగా అర్థించాడో ముందే వ్రాశాము.

శ్యామశాస్త్రి, త్యాగరాజు దీక్షితార్ ముగురు మహా భక్తులే. అయితే దీక్షితార్, శ్యామశాస్త్రి విద్వత్తులు ఒక ఉన్నత శిఖరంలో నిలిచి భక్తులవలె - రాధిస్తే త్యాగరాజు భగవంతుడితో చెలిమిచేసి ఆత్మీయుడైనాడు.

త్యాగరాజు గొప్పరామభక్తుడు కాంభోజి రాగంలో "నిదేవే రామదొరకు - ఊరకే చిడిపోకు మనసా." అని తన రామభక్తిని అయిన స్పష్టంగా చాటుకున్నా - రామనామ మహిమ పై కీర్తనాన్ని గానంచేస్తూ "స్వర రాగిలయ సిద్ధారసమంతు - వరరామ నామ మనే కండిమిక్కిర మిక్కిమువుని ఇటింటిలో శంకరుని అలియు-" అని పేనోళ్ళ పని కీర్తనలో మాధవ పథేమనే పంక్తుల సమరంలో ఓక్కుకోలేదు త్యాగరాజు. మత దురభిమానుల కాయన "శివమాధవ పథేము చెయుగాదు" అని హితవు చెప్పాడు. కానడ రాగంలో "నువి ఎవరో" అని కీర్తనలో పశుల లోకులకు భృత్యుడై దైవభేదము లేక విశ్వమైన నుస్వరిగానంతో త్యాగరాజ నుతనామము" ఎవరు ఆపసారో వాడే సుఖి. అన్నాడు — శివ మంత్రాన్ని "మా" జీవము నారాయణ మంత్రానికి "మా" జీవము. ఈ రెండూ కలిస్తే "రామ" అయ్యింది-అంటూ సమతా సిద్ధాంతాలు సమన్వయం చేశాడు. త్యాగరాజు త్యాగరాజుల భక్తితత్వాన్ని "ఎవరని నిర్ణయించిరి-ఇన్నెట్టాలు దించిరిరా శివునినో-మాధవుడినో - శివ మంత్రమ పుడ నో-ఎవ బ్రహ్మనో-" అని కీర్తన స్పష్టంగా దాటుతుంది.

(సశేషం)

ఢిల్లీలో ప్రెసిడెంట్ టిటోను రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ స్వాగతమిస్తున్నప్పటి చిత్రం

గుండెమార్పిడి శస్త్రచికిత్స

-కొన్ని వింతలు, విశేషాలు

ఒకరి హృదయ కోశాన్ని మరొకరికి అమరే గుండె మార్పిడి ఆపరేషన్ అధునిక శాస్త్ర రంగంలో అతి తాజా పరిణామం. ఇప్పటివరకు ప్రపంచం మొత్తం మీద అయిదుగురికి మాత్రమే ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. అయితే, ఈ నూతన అద్భుత శాస్త్ర పరిజ్ఞానానికి దారితీసిన వైద్య పరిశోధనలు అమెరికాలో గత పది సంవత్సరాల నుంచి జరుగుతూ వచ్చాయి వాటి సర్వసమానమే ఇప్పటి సరికొత్త ఆపరేషన్లు

ఇప్పటివరకు ఈ ఆపరేషన్లు మగ్గురు ప్రముఖ సర్జన్లు చేశారు. వీరిలో ఒకటి కేప్ టౌన్ (దక్షిణాఫ్రికా)లో డాక్టర్ క్రెస్టియన్ బర్నార్డ్, మరొకరు పాలో అల్టో (కాలిఫోర్నియా)లో డాక్టర్ నార్మన్ ఎడ్వర్డ్షన్వే. వీరిద్దరు కూడా 1960

శ్రీ
వాల్టర్ ఫ్రాలిక్

ప్రాంతాలలో మినెసోటా విశ్వవిద్యాలయం (అమెరికా)లో గుండె ఆపరేషన్ విద్యలో శిక్షణ పొందినవారే మూడవవారు డాక్టర్ కాంత్ జీ.

అరిజోనా మినెసోటా విశ్వవిద్యాలయ వైద్య శాలలో యువ వర్గాన్ని ఎక్కువ శిక్షణ ఇచ్చే మంచి శిక్షణాలలో ఒకటిగా పేరుతెచ్చుకొన్నది డాక్టర్ మేనీ వాన్ జెన్సన్ అనే ప్రసిద్ధ శస్త్రవేత్త [వ్యక్తి] ఆ శాలకు అధ్యక్షులు పనిచేశారు డాక్టర్ వాన్ జెన్సన్ ప్రస్తుతం ఉద్యోగం పరిమితి వార్ధక్య జీవితం ప్రశాంతంగా గడుపుతున్నారు. ఇప్పుడాయన వయసు 67 సంవత్సరాలు.

దక్షిణాఫ్రికా పర్టన్ డాక్టర్ బెర్నార్డ్ 1956 నుంచి 1958 వరకు మినెసోటా యూనివర్సిటీ వైద్య శాలలో గుండె ఆపరేషన విద్య శిక్షణపొందారు. కాగా, అమెరికన్ సర్జన్ డాక్టరీ వన్వేకూడా 1949, 50 సంవత్సరాలలో ఇదే వైద్యశాలలో ఈ విద్యలో తర్ఫీదు అయినారు. ఈ శాస్త్రంలో పి.హెచ్ డి. డిగ్రీ తీసుకొన్న అనంతరం డాక్టరీ వన్వే 1950 లో కాలిఫోర్నియా రాష్ట్రంలో వున్న స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయానికి మారారు.

అక్కడే ఉండగ ఈ జనవరి (1968) అరవ తేదిన మరి 14 మంది సరిన నర్సుయాంతో గుండెమార్పిడి ఆపరేషన్ చేశారు. ప్రపంచంలో అప్పటికి ఇటువంటి అపరేషన్లు మా రెండు మాత్రమే జరిగాయి. అవి చేసినవారు డాక్టరీ బెర్నార్డ్.

డాక్టర్ వన్వే నాయకత్వాన స్టాన్ఫర్డ్ యూనివర్సిటీలో జరిగిన ఆపరేషన్లో 43 సంవత్సరాల వయస్సుగల ఒక కారు బోర్డు యాజమాని హృదయకోశాన్ని 54 ఏళ్ళవయస్సుగల ఒక ఉక్కు కార్మికునికి అమర్చారు. శ్రీమతి పట్టీయా ఈ ఆపరేషన్ జరగడానికి రెండు గంటలముందే చనిపోయింది. ఎరిజోనా రెండు గంటల తరువాత అమెరికాలో కోశాన్ని తీసి చనిపోయిన గుండెతో బాధపడుతున్న మైక్ కాన్పెర్క్ అనే సంవృద్ధ కార్మికునికి అమర్చారు. ఈ కార్మికుడు 18 మాసాల క్రితమే జబ్బువల్ల ఎవి మాను పున్నారు. ఆపరేషన్ జరగడానికి రెండు రోజుల క్రితం ఈయనకు చాలా తీవ్రంగా గుండెపోటు వచ్చింది.

ఈయనకు గుండెను దానం చేసిన అమె మెదడు సంబంధమైన అకస్మిక జబ్బుతో మరణించింది.

ఈ గుండె మార్పిడి ఆపరేషన్ నాలుగున్నర గంటల పేపు పట్టింది. అయితే శేషం వార్త అమెరికన్ డాక్టర్లకు ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. అంతకు రెండు నెలలముందే డాక్టర్ వన్వే తన పరిశోధన ఫలితాలను ప్రకటించినవి, అవసరమైన రోగికి ఈ ఆపరేషన్ చేయడానికి తాను సిద్ధమైనవి ప్రకటించాడు.

అమెరికన్ వైద్య సంఘం వారి వత్తిక 1967 నవంబరు 20 వ తేదీ సంచికలో తాను ఈ ఆపరేషన్ చేసే పద్ధతిని గురించి ఆయన వివరంగా వ్రాశాడు.

అయితే ఈ ఆపరేషన్ చేయడానికి కొన్ని ఎస్తితులు కలిసి రావాలి. ఆపరేషన్ అవసరమైన రోగిపోటు అందుకు మరొకరి గుండెకూడా లభించాలి. ఆ గుండె ఈ రోగి శరీరంతో అమర్చడానికి సరిపోయేదిగా వుండాలి. ఇప్పటి డాక్టరు బెర్నార్డ్‌కు ముందుగా కలిసి వచ్చాయి. అందుకే మరికలో మొదటి గుండె మార్పిడి ఆపరేషన్ చేసిన ఘనత ఆ దక్షిణాఫ్రికా డాక్టర్‌కే దక్కింది. కేప్ టౌన్‌లో జరిగిన ఆ ఆపరేషన్‌లో డాక్టర్ బెర్నార్డ్ కూడా డాక్టరీ వన్వే చెప్పిన పద్ధతినే అనుసరించారు. 1967 డిసెంబరు 3 అయిన మొదటి అపరేషన్ చేశారు. రోగి లూయి వాష్కన్స్కీ (55 ఏళ్ళు) అపరేషన్ అయిన తరువాత 18 రోజులకు వేరే కారణాలవల్ల మరణించారు. అప్పటివరకు అయనకు కొత్త గుండె బాగా పనిచేసింది మళ్ళీ 1968 జనవరి 2 వ డాక్టర్ బెర్నార్డ్ మరొకరికి ఇటువంటి ఆపరేషన్ చేశారు. ఈసారి కూడా అదే పద్ధతిని అవలంబించారు.

ఎనిమిది సంవత్సరాలకు పూర్వం 1959 డిసెంబరులో డాక్టరీ వన్వే (అమెరికన్ డాక్టరీ) డాక్టర్ రిచర్డ్ లోవర్ అనే మరొక డాక్టరు కలిసి ఒక కుక్క గుండె తీసి మరొక కుక్కకు అమర్చే పద్ధతిని ఎల్లడించారు. ఆ తరువాత కొద్ది రోజులకే అటువంటి అపరేషన్ ఒకటి చేశారు కొత్త గుండెతో ఆ కుక్క ఎనిమిది రోజులు జీవించింది.

ఆ తరువాత సంవత్సరాలలో డాక్టరీ వన్వే లివరెటర్‌లో ఇంకా కొన్ని కుక్కల మీద ఈ ఆపరేషన్ చేసి ఈ పద్ధతి మరింత సిద్ధపరచారు ఒక కుక్క 18 మాసాలు జీవించింది.

డాక్టరీ వన్వే జయప్రదంగా ప్రయోగాలు చేసి నిర్దేశించిన ఈ పద్ధతిలో ఒక ముఖ్యాంశం. ఇక్కడలు మామూలుగా పద్ధతులలో తేడా ఏమిటంటే హృదయకోశం అంతటిని తీసివేసినవలసిన అవసరం లేదు. చెడిపోయిన గుండె గల వ్యక్తి గుండె పైభాగం గోడల (ఆరికిల్స్ లేక అట్రియా)ను ఉంచివిచ్చి. మిగతా భాగాన్ని మాత్రమే తీసివేస్తారు. ఇలా చేయడంవల్ల అపరేషన్ సులభమవుతుంది. ఎదుకంటే ఈ ఆపరేషన్‌లో అర్టరీలను ఎమ్యాలను మాత్రం అతుకు పెడితే సరిపోతుంది.

మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో ఇటువంటి గొప్పగొప్ప సమస్యలు తయారు అవుతున్నాయంటే ఆ విశ్వ విద్యాలయంలో అనుసరించే విద్యార్థికి వ్రేవ్వబడిన పద్ధతి కారణమని తప్పక అంటుంటారు. ఈ వైద్య శాలల అధిపతి డాక్టరీ వాన్ జెన్సన్ తమ విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛ నిచ్చేవారు వారికి నచ్చిన రంగంలో వారు కోరిన విధంగా పరిశోధనలు చేసుకొనే అవకాశాలు కల్పించేవారు. సాంకేతికంగా ఎరిశీనలు జరపడంకంటే సొంతంగా ఆలోచించి ఎదుటివారిని పద్ధతిని ప్రోత్సహించేవారు. ఈ శాలలలో ఉత్తీర్ణులైనవారిలో కొన్ని డజను మంది గొప్ప సర్జన్లుగా పేరు తెచ్చుకున్నారు డాక్టరీ బెర్నార్డ్. డాక్టర్ వన్వే చేసిన మూడు అపరేషన్లు గాక 1967 డిసెంబరు 6న బ్రూక్లిన్ (న్యూయార్క్)లో డాక్టర్ అల్బియన్ కాంతోవిక్ ఒక మరణించిన వ్యక్తి గుండెను మరొక 19 రోజుల వరకు తండ్రికి అమర్చారు. ఈ అపరేషన్ చక్కగా జరిగినప్పటికీ ఆ గుండెలో ఏదో లోపం ఏర్పడింది అందుకని ఈ అపరేషన్ చేశారు అయితే అపరేషన్ తరువాత అదు గుండెలకు అపాన మరణించింది. డాక్టర్ కాంతోవిక్ ఈ నెలలో మరొక అపరేషన్ చేశారు. అయితే రోగి మరణించాడు.

ఇప్పుడిక మానవులకు గుండె మార్పిడి అపరేషన్ సాధ్యమేనని ఋజువయింది. ముందు ముందు గుండె చెడిపోయిన వారికి ఎలాంటి అపరేషన్లు జరగవచ్చు నని డాక్టర్లు అంటున్నారు.

(రేపు కాలం తిరువాయి)

పెద్ద పెద్ద ప్రాణాపాయకరమైన అవసరమైన యంత్రాలను ఇతర పరికరాలను వరవడా చేయడం నిత్యకృత్యమైపోయింది. మన రెండు దేశాలు ఒకదానికొకటి ఎన్నెన్నో విధాల సహాయపడగలవో తెలుసుకోవడానికి, తద్వారా ఆర్థిక సహకారాన్ని ఇనుమడింపచేసుకోవడానికు వివరంగా పరిశీలన జరుగుతోంది.

ఆర్థిక రంగంలో ఇండో-యుగోస్లావ్ సహకారం

యుగోస్లావియా - భారతదేశాల మధ్య వాణిజ్యం అంతేటి కాలేదు వృద్ధిచెందుతూ వస్తున్నది సాధ్యమైనంత వరకూ ప్రతి యేడు ఎగుమతి దిగుమతులు రెండూ సమాన స్థాయిలో ఉండేటట్టు చూచేందుకు శ్రద్ధ వహిస్తున్నారు. సరుకుల విలువను రూపాయలలో పరిగణించే ఏర్పాటు ప్రకారం సాగుతూంది ఈ వాణిజ్యం.

1961 లో భారతదేశం 4 కోట్ల 77 లక్షల రూపాయల విలువగల సరుకులను యుగోస్లావియా నుంచి దిగుమతి చేసుకున్నది. 4 కోట్ల 45 లక్షల రూపాయల విలువగల సరుకులను ఎగుమతి చేసింది. అలాగే 1966 లో మన దిగుమతుల విలువ 19 కోట్ల 16 లక్షల రూపాయలకూ, ఎగుమతుల విలువ 15 కోట్ల అయిదు లక్షల రూపాయలకు పోగాయి ఇక 1967 లో జనవరి నుంచి డిసెంబరు వరకు గల తొమ్మిది నెలలలోను, మన దిగుమతుల విలువ 11 కోట్ల 18 లక్షల రూపాయలు. ఎగుమతుల విలువ 12 కోట్ల 16 లక్షల రూపాయలు ఉన్నాయి.

యుగోస్లావియా నుంచి భారతదేశం ప్రధానంగా భారీరకం యంత్రసామగ్రి, యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు, ఇండస్ట్రియల్ మట్టిని తవ్వేయగలిగేటువంటి ఉపయోగపడే యంత్రాలు, డీసెంట్రలైజ్డ్, కండెన్సర్లు, ఎరిత్రమల్ ఔషధద్రవ్యాలు, రసాయనాలు, మందులు, ఔషధాలు దిగుమతి చేసుకుంటూ ఉంటుంది.

యుగోస్లావియాకు భారతదేశపు ఎగుమతులు

మనదేశం నుంచి యుగోస్లావియాకు ఇటీవల కొంతకాలంగా ఎన్నో రకాల సరుకు సామగ్రులు ఎగుమతి అవుతున్నాయి సంప్రదాయానుగుణంగా ఎగుమతి అవుతుండే తేయాకు కాఫీ ఇనుప ఖనిజం చేతి చెక్కపని టపీకాయ ఎన్నో రకాల ఇంజనీరింగ్ రకాలను ఎగుమతి అవుతున్నాయి. సత్సంబంధమైన పండ్లు, నూలు, వస్త్రాలు, పైర్లు ట్యూబులు, తోళ్లు, చర్మాలు రసాయనం వంటి ఉత్పాదకం సరుకులను కూడా ఇప్పుడు భారతదేశం ఎగుమతి చేస్తున్నది.

యుగోస్లావియాలో వాడకానికి పీయేరకాల వస్తువులూ, సరకులూ అవసరమున్నదో తెలుసుకునేందుకు జరిపిన పరిశీలనవల్ల భారతదేశంలో తయారయే పోత వస్తువులు రైలు వాగన్లు ఇతర రకాల రైల్వేసామగ్రి యంత్ర పరికరాలు తీగెలో పేచీ చేసిన కాగా అల్యూమినియం తీగెలు, పెట్రోలు ఇంధన తైలంవంటి పెట్రోలియం సంబంధమైన సరుకులూ ఆ దేశంలో చలామణి కాగలవని తేలింది ఔషధాలకు, మందులకూ ఉన్నతయారుచేసిన సరుకులకూ కూడా యుగోస్లావియాలో గిరాకి ఉన్నట్లు తెలిసింది. ఇందుకనుగుణంగానే 1963 సంవత్సరపు వాణిజ్యపుటొప్పందాన్ని రూపొందించడమయింది

యుగోస్లావియా ప్రభుత్వం ఆర్థిక రంగంలో ఇటీవల ప్రవేశపెట్టిన కొన్ని సంస్కరణల ఫలితంగా వేర్వేరు దేశాల నుంచి యుగోస్లావియా దిగుమతి చేసుకునే సరుకుల విషయంలో కొత్త రకమైనా ఏవీ లేకుండా, అన్నింటిని ఒకే పద్ధతిని ఎరిగిలేవలసి వస్తుంది. అందువల్ల మనం తయారు చేసే వస్తువులూ, వేరు ఇతర దేశాలవారు చేసే వాటిలో అన్ని విధాలా పోటీకి నిలబడగలిగినవిగా ఉండాల్సి వస్తుంది కనుక. రాగల కొన్ని సంవత్సరాలలో మన ఎగుమతిదారులు ఈ పోటీకి తట్టుకుని నిలబడగల అవకాశాలే కనిపిస్తున్నాయి ఇదియే ఎక్కువ సహృదయతతో వ్యవహరించి సహకరించుకునే విషయంలో 1968 లో యుగోస్లావియాకు మన ఎగుమతుల విలువ ఆరేళ్ళ క్రితం నుంచి మన దిగుమతుల విలువ కూడా 25 మొదలు 30 కోట్ల రూపాయల వరకు వుంటే అదని అంటున్నారు.

వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పరస్పరం సహకరించుకోవడానికు వీలుగా యుగోస్లావియా-భారతదేశాలు కుదుర్చుకునే ఒప్పందాలు కూడా గణనీయమైనవి ఈవిధమైన సహకారం ఇనుమడించడమూలంగా అదివరలో రంగం ఎక్కువ రకాల సరుకు సామగ్రులను రెండు దేశాలు ఇచ్చి పుచ్చుకునేటట్టు, ఇలియు దేశాలు సహకరించుకునే విధంగా చేసే సరుకులను ఇరుదేశాలలో విక్రయించడానికు అవకాశాలు కూడా ఏర్పడుతున్నాయి.

త్రైపాక్షిక సహకారం

దీనికితోడు, యుగోస్లావియా, సమైక్య అరబ్ రిపబ్లిక్, భారతదేశాలు పరస్పరం సహకరించుకునేందుకు కుదుర్చుకున్న త్రైపాక్షిక ఒప్పందాల ఫలితంగా ఈ మూడు దేశాల మధ్య ఆర్థిక రంగంలో సహకారానికి అవకాశాలు ఎంతగానో పెంపొందే సూచనలు వున్నాయి. వాణిజ్య పారిశ్రామిక రంగాలలో తటిణపడే ఇటువంటి త్రైపాక్షిక సహకారానికి అవకాశాలు అప్పుడే కన్పిస్తున్నాయి.

భారతదేశానికి యుగోస్లావియా ఋణ సహాయం

ఆర్థిక రంగంలో మనతో సహకరించడంతోపాటు యుగోస్లావియా 70 కోట్ల అయిదు లక్షల రూపాయలకు రెండు ఋణాలను కూడా భారతదేశానికి సమకూర్చింది. నౌకలను, నౌకలకు అవసరమైన సామగ్రిని, ఎరువులను ఇంకా ఇతర రకాల పారిశ్రామిక యంత్రసామగ్రిని కొనేందుకు ఈ సొమ్మును ప్రధానంగా ఉపయోగిస్తున్నారు ఈ ఋణాల బాకీ సొమ్మును తిరిగి చెల్లించేటప్పుడు కొంతమంది పరికరాలు మన సరుకులను, వస్తువులను ఎగుమతిచేస్తే సరిపోతుంది. ఇలాంటి ఎగుమతులు మూలంగా మన ఎగుమతులు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి.

స్థానికంగా లభ్యమయ్యే ముడిపదార్థాల సద్వినియోగం పారిశ్రామికాభివృద్ధి విషయంలో చేపడుతున్న చర్యలను పరస్పరం చేసుకుని కూడా యుగోస్లావియా-భారతదేశాలు, ఒకరికి కావలసిన సరకు సామగ్రులను మరొకరు పరస్పరం చేసుకోవాలనే ఉద్దేశంతో పుచ్చుకుంటే, ఈ రెండు దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధమైన లావాదేవీలు బాగా పెరిగే అవకాశం ఉన్నది.

సాంకేతిక జ్ఞానంరంగంలో యుగోస్లావియా మంచి అభివృద్ధిని సాధించింది. పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలు పోయి కొత్తకొత్త విషయాలను అలుసుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని నేర్పు నైపుణ్యాలను పెంపొందించుకోడానికి వీలుగా కృషి చేస్తున్నాయి. భారతదేశం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి ఎదుకోగలిగింది. యుగోస్లావియాలో

(మిగతా 6వ కాలంలో)

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ
ప్రకటన

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోకు వచ్చే ప్రధానగా గా, రివెన్యూ పుష్ట జరగాలని కర్ణాటకులకు తమ ప్రచురణలు పంపగోరే గ్రంథకర్తలు, ప్రచురణకర్తలు 1968 ఏప్రిల్ 30వ తేదీలోగా తిరుపతిలోని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు తమ ప్రచురణల ప్రతులను అందజేయాలి. ఈ విషయంలో పాటించవలసిన నిబంధనావళి ప్రతులను రిజిస్ట్రార్ నుంచి తగు స్టాంపుతో వ్రాసి చిరునామా వ్రాసిన కవరుతోపాటు అప్లికేషన్ పంపడం ద్వారా పొందవచ్చు.

కె. వి. వి. సుబ్బరాజు,
తేదీ 20-1-1968 రిజిస్ట్రార్.
యూనివర్సిటీ ఆఫీసు, తిరుపతి



సింహాచలంలోని ఆధార సింహద్వారం (ఫొటో — శ్రీ వి.ఎస్. మూర్తి)

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 4

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.5.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 27th February, 1968 (11th March, 1968 for applicants from abroad). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 3 and 8 permanent. Post at S. No. 1 permanent but appointment on temporary basis. Posts at S Nos. 2, 4, 6, 7 and 9 temporary but likely to be made permanent. Post at S. No. 5 temporary but likely to continue indefinitely.

Post at S. No. 3 reserved for Scheduled Castes candidate if such suitable candidate available, otherwise to be treated as unreserved. Post at S. No. 7 reserved for Scheduled Castes candidate if such suitable candidate available, otherwise to be treated as reserved for a Scheduled Tribes candidate. If no suitable Scheduled Castes/Tribes candidate available, the post is to be treated as unreserved. One post each at S. No. 9 reserved for Scheduled Castes and Scheduled Tribes candidates if such suitable candidates are available, otherwise to be treated as unreserved.

1. One Project Engineer in Aeronautical Engineering, Punjab Engineering College, Chandigarh, Chandigarh Administration. Pay Rs. 375—30—525—40—685/40—925 plus allowances sanctioned at Punjab Government rates. Age 35 years and below. Qualifications essential: First class degree in Aeronautical Engineering of a recognised university or equivalent. *OR* At least second class degree in Aeronautical Engineering of a recognised university or equivalent with at least two years' experience of teaching/laboratory work.

2. One Assistant Architect, Department of Communications, P & T Board. Pay Rs 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. There are prosp

పుస్తకాలు

భూమి-చంద్రుడు: వాటి చుట్టరికాలు

[భూమి కథ: ఆంగ్లమూలం. ఎస్. కృష్ణస్వామి అనువాదం: వి. వెంకటరత్నం, కళాసాహితి, మద్రాసు - 33 వెల: 2.50. చంద్రలోక యాత్ర: జాన్ వెర్నెన్ విలాసు అమ్. అనువాదం: జి. వి. చిదంబరరావు. గాయత్రి పబ్లికేషన్స్. విజయవాడ-2. వెల. రు. 2.45. దక్షిణ భాషా పుస్తక సంస్థ పహాడీషరీఫు ప్రకటితము.]

పరిశీలన, ప్రశ్న, పరిశోధన, ప్రయోగం, ఉన్నతి—ఇవి ఆధునిక శాస్త్రీయ విధానరచనాపద్ధతిలోని ప్రధానాంశాలు. ఫ్రాంసిస్ బేకన్, గెలీలియో వంటి శాస్త్రజ్ఞులు ఈ పద్ధతి అవతరణకు తోడ్పడినారు. ఈ శాస్త్రీయ పరిశోధన విధానం ద్వారా మానవుడు ప్రకృతి రహస్యాలను ఛేదించి నూతన విజ్ఞానాన్ని సముపార్జిస్తున్నాడు. భూగర్భంలోని రహస్యాలను, సముద్రగర్భంలోని వింతలను, లోదనులోని రహస్యాలను, గ్రహాల గతులను, నక్షత్రాల చరిత్రను తెలిసికోగలుగుతున్నాడు.

ఆధునిక వైజ్ఞానిక వేత్తలు తెలియజేసే విషయాలు చదువుతూంటే యదార్థం కల్పన కంటె ఆశ్చర్యంగా పుటలుపుట్టి సూక్తి విశదమవుతోంది. ఉదాహరణకు ఇటీవలి పరిశోధనల ఫలితంగా భూమిని గురించి, చంద్రుని గురించి అనేక కొత్త విషయాలు వెలుగులోనికి వచ్చాయి. "భూమి కథ" అనుపేరుతో ఎస్ కృష్ణస్వామి, "చంద్రలోక యాత్ర" అనుపేరుతో జాన్ వెర్నెన్ విలాసుమ్ అనే రచయితలు గ్రంథరచనం చేశారు. దక్షిణ భాషా పుస్తక సంస్థ పహాడీషరీఫు అను తెలుగు పాఠకులకొరకే అందజేస్తోంది అనగా విషయం.

విశ్వానికి భూమియే కేంద్రమని, భూమి చుట్టూ సూర్యుడు, ఇతర గ్రహాలు తిరుగుతున్నాయని పూర్వం నమ్మేవారు. 16వ శతాబ్దంలో ఈ సిద్ధాంతం అప్పటి భూమితో పాటు గ్రహాలన్నీ సూర్యునిచుట్టూ పరిభ్రమిస్తున్నాయని కోపర్నికస్ ప్రకటించాడు. సూర్యునికి దగ్గరలో వరుసగా బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు అనే గ్రహాలు, దూరంగా గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో అనే గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి. బుధుడికీ, శుక్రుడికీ అన్నిటికీ మధ్యలో గ్రహాలున్నాయి. సూర్యునికి దగ్గరలో ఉన్న చాలగు గ్రహాలలోను భూమియే పెద్దది. వస్తుతాత్పర్యాన్నిబట్టి భూమి వయసు 4.50 కోట్ల సంవత్సరాలని ఊహిస్తున్నారు. ఈ అనంత కాలంలో భూమి చాలా మార్పులు చెందుతూ వచ్చింది. కొన్ని పరిణామ శేషాలు ఇటూ, కొన్ని నశించాయి. ఇప్పుడు హిమాలయ పర్వతాల స్థానంలో పూర్వం పెద్ద సముద్రం ఉండేదట. అలాగే ఈ పోట్ల ఎవరికీ, అట్లాంటిక్ మహా సముద్రాలలో వ్యత్యాసం ఉండేదట. కాగా భూమి ప్రస్తుత స్థితి ఎప్పటికీ వుంటుందని చెప్పలేమా?

భూమి పుట్టు పూర్వోత్తరాలు, వాతావరణం, జీవ సృష్టి, సముద్రాలు, భూమిలోని పొరలు, వేడి రగిలిన పర్వతం భూకంపాలు, అగ్నిజ సంపద— మొదలైన విషయాలను గురించి ఎస్. కృష్ణస్వామి తన్నుగా వివరించాడు. సముద్రాలు సొరంగ పేస్, మెగ్నీషియం, బంగారాలను కడుగులు, అణు శక్తితో పనిచేసే ఉప్పునీరు చేయించగల యంత్రాన్ని కల్పించి సముద్రజలాన్ని తాగునీటిగా మార్చవచ్చునని రచయిత అభిప్రాయం. పుస్తకం చివర పారిభాషిక పదాలకు తెలుగు అనువాదం సమకూర్చారు. ప్రశంసనీయం.

చంద్రుని గురించి పూర్వులకు వింత అభిప్రాయాలుండేవి. పూర్వకాలంలో చంద్రోపాసకులు వుండేవారు. మానవుడు దైవంచిన జీవితాలలో జోక్యంవున్న ఒక దేవతావస్తువుగా చంద్రుణ్ణి అనాడు భావించారు. చంద్రుడు చల్లదనాన్ని కలిగిస్తే వర్షం కురుస్తుందని, నల్లబడితే గాలి రేగుతుందని వారి విశ్వాసం.

కాలక్రమేణా శాస్త్రీయ అభివృద్ధిజ్ఞాన చెందింది. చంద్రుని గురించి ప్రచారంలో వున్న మూఢనమ్మకాలు, పురాణగాథలు ఎలా పటాపంచలైనాయి. జూల్స్ వెర్నే, హెచ్ జి వెల్స్‌లు ప్రాచీన కల్పనా కథలకు ఎలా మెరుగులు దిద్దినదీ తెలిసికొనే రాయడం సంభవం కావచ్చు నంటాడు జాన్ వెర్నెన్.

—బి. ఆర్.

మృగయా వినోదం

వేట సప్త వ్యసనాల్లో పోకడని ప్రాచీనులన్నారు. కాని అర్థశాస్త్రాదులు లేమో దీన్ని రాజులకు వియత ధర్మంగా ఎరిగిజీవించడం సంభవించింది. అయినప్పటికీ వేటకాని అనుభవాలను కళ్ళకు కట్టించగల వర్ణించే అలవాటు ప్రాచీనులకు లేదనే చెప్పాలి. మనకు అశ్వశాస్త్రాలున్నాయి. గజశాస్త్రాలున్నాయి. అయా జంతువుల పుట్టుపూర్వోత్తరాలు, వాటివాటి లక్షణాలను ఆహారవిహార విధానాలను అదిచ్ఛాది చిత్రాలు రచనలను ఆ గ్రంథాలు వివరిస్తాయి, సేనా సంగంలో ఏనుగులు, గుర్రాలు ముఖ్యంగా పరిగణింపబడడంచేత, రాజులకు మృగయా వ్యసనం సంభావనీయంగా లెక్కించబడడంచేత అటు శాస్త్రాలలోను, ఇటు సంస్కృతాంధ్ర సాహిత్యాల్లోను మృగయావర్ణనము, గజతురగాది జంతువర్ణనము ప్రముఖంగా చేయబడ్డాయి. అష్టాదశ పర్వాల్లో మృగయావర్ణనం చరిత్రిం. కావ్యాల్లో గజతురగ వర్ణనం అతిశయోక్తులతో, ఉత్ప్రేక్షలతో సాగిపోతూ వుంటుంది. మృగయావర్ణనం కళ్ళకు కట్టినట్లుగా వుండి, కమనీయ కవితాశిల్పంతో అనందాన్ని కల్గిస్తుంది, శృంగార కావ్యంలా.

ఎదియయినప్పటికీ, అరణ్యాల భౌతిక పరిస్థితులను వర్ణిస్తూ, వేటకుందులని అనుభవాలను చిత్రించే రచనా విధానం నవయుగ వాఙ్మయంలో ప్రధానమైన యంగమవుతున్నది. భారతదేశంలో ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ఎడుగులేకుండా ఎలుతున్నప్పుడు. వేటకు ప్రాధాన్యం కల్గింది. వైస్రాయిగాని, తదితర ముఖ్యోద్యోగిగాని ఏ సంస్థానాన్నో దర్శిస్తే, సందర్శనాన్నిబట్టి వారి కౌశల్యత మంచి వేట అనేది ఒకటుండేది. ఆంగ్ల ప్రభుత్వోద్యోగులు, కొందరు సంస్థానాధిపతులు వేటలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించి పేరుపొందారు. స్వానుభవాలను వర్ణించే గ్రంథాలు వ్యాసాలు రచించారు.

ఇప్పుడు ఏమిటీ అనడే యీ గ్రంథం అనుభవపూర్వకమైన మృగయా వర్ణనంతో కూడినట్టిది. ఎంతో విలువగల గ్రంథాలను వాటికులకు చౌకగా అందించే "జైకో పబ్లిషింగ్ హౌస్, బొంబాయి" వారి గ్రంథాన్ని ప్రచురించారు. దీని రచించింది ఎ. ఎ. రచనలో సిద్ధహస్తుడైన సురేశ్ వైద్య. వ్యాసంగాన్నిబట్టి ప్రపంచ రాజధాని నగరాల్లో నివసించే ఈయన మాతృభూమి యైన భారతదేశంలోని కొండలూ, కోనలూ చుట్టివచ్చి యీ గ్రంథాన్ని రచించారు. గ్రంథమంతా ఒక కథ చెప్పినట్టుగా వుంది. పాఠకులను ఇటే ఆకట్టుకుంటుంది. సురేశ్ వైద్య రచనలో అలవాటే.

సురేశ్ వైద్యతో పాటు మరొకరు కూడా వున్నారు. ఆయన పేరు ఎల్లా, అమెరికాలో పుట్టి పెరిగిన ఆమెకు జంతువుల ఛాయాచిత్రాలు తీయడం సరదా. వీరియపురి భారతాన్యా పర్యటనా సుభవాలే ఈ గ్రంథం.

వారి పర్యటనం ముందు మైసూరుతో మొదలవుతుంది. మైసూరు మహారాజా తిగ్యాన్ని అనుభవిస్తూ, అతని అదవుల్లోని జంతువులను - ముఖ్యంగా ఏనుగులను - గూర్చి వర్ణించడంతో గ్రంథం ప్రారంభిస్తుందనే చెప్పాలి. పులుల్ని వేటాడడం కూడా వర్ణింపబడింది. చెన్నపురి రాజధానిలోని కాళ్ళుడ్డగుండే గజకిరణ ప్రస్తావన యున్నది. ఏనుగులను ఎట్టుకోవడం, వాటికి శిక్షణ యివ్వడం మొదలైనవి అనుక్రమంగా చెప్పబడ్డాయి. ఒక అధ్యాయంలో పాములను పట్టుకోవడాన్ని గూర్చి పాములవాండ్రు గారుడీ "పట్టబడింది. పెరియార్ పరోవరానికి వెళ్ళిన రచయిత అక్కడి అనుభవాలను పూసగుచినట్టు వర్ణించారు. సౌరాష్ట్రీయుడున్ను గిరి అడవులు. అప్పటిలోని భారీరంగారణ్యములు గ్రంథకర్త చూశారు. గిరి అడవులలోని సింహాలు, భారీరంగలోని అడవుల్లోని ఎలుగుబంటి ప్రసిద్ధి గాంచినట్టివి. ఉత్కంఠతతో కూడిన అనుభవాలను గ్రంథకర్త స్వానుభవమ్యంగా చిత్రించారు. అస్సాములోని ఏనుగులు ప్రత్యేకాభవాలను ముచ్చటగా చెప్పారు. అడవులలోని కలపను రైలు వాగులలోకి ఎత్తేప్పుడు అస్సాం ఏనుగులు తూపే తెలివితేటలు ఆశ్చర్యాన్ని కల్గించే మాటవిజం. చివరి మజిలీ రాజస్థాన్. భరతపూర్ సంస్థానంలోని ఒక కుగ్రామ మంచలి ప్రజల వేడుకలను చూడడానికి మరేశ్ వైద్య అమెరికా యువతితో వెళ్ళారు. అచట ఒక ప్రమాదంలో ఎలా మరణిస్తుంది. చివరిరెండు అధ్యాయాలను వెద్య కరుణాన్వితమైన అచట అనుభవాలను పాఠకుడుకూడా ఎల్లా మరణికి బాధపోతాడు. చివరి అధ్యాయం పేరు "అంతిమ యాత్ర" అమెరికా యువతిదే ఆ అంతిమ యాత్ర, ఎక్కడనో పుట్టి పెరిగిన ఆమె చివరకు భారతదేశంలో కన్నుమూయడం కాలవిలాసం గాక మరేమిటి? జీవిత గమ్యాన్ని చేరుకొనే లోపల ఒమె ప్రమాదానికి బలిగావడం మరో సంచిత్రం.

పాఠకుడు ఈ గ్రంథాన్ని చదివి భారతారణ్యములను స్వయంగా చూచినప్పటి ఆనందాన్ని తన్నిక పొందుతాడు. అయినా సన్నివేశాల్లో తారసిల్లే మనుష్యుల మనస్తత్వాలను, అచార వ్యవహారములను సామాజిక తీరు మరేశ్ వైద్య వర్ణించారు. శాంతాయిలో జరిపిన హత్యకు సంస్థకు గూర్చి కూడా ఈ గ్రంథంలో వ్రాయబడింది. అతడ్ని పట్టుకోవడం కష్టతరమైనదని తెలుస్తుంది. అతడ్ని పనిచేస్తున్న దేవతాన గ్రంథకర్త వినిన ఒక ఎత్తుకు సమాధానమిస్తూ "పేత్తిగాన రసిన ఫేజ్" అనే మాట బూటకమని చెప్పారు. అఖిల భారత దేశంలోను, ఆగ్నేయాసియా దేశాల్లోను మావటివాండ్రు గజ కిషణలో ఉపయోగించే కర్రలు, ఒక్కొక్కనారి వాడు వాడే పాటలు ఒకటిగాని వుంటాయని రచయిత ఒకచోట వ్రాస్తాడు. ఇది చదివితే నిజంగా ఆశ్చర్యమే కలుగుకాదు. ఎన్నో చరిత్రచిత్రి రచయితలు ఈ గ్రంథంలో చెప్పబడ్డాయి. ఆంగ్లగ్రంథ చదివి అర్థంచేసికొనగల్గే వారెల్లరూ కాలక్షేపం కొరకేనా ఈ గ్రంథం ఇవ్వ మొదలు పెడితే అంతంమాత్రాన చదివి పట్టలేరని చెప్పాలి. సురేశ్ వైద్య ప్రశంసించదగిన రచన చేశారు. ఈ గ్రంథంలో ఛాయాచిత్రాలున్నాయి.

[Ahead lies the Jungle; Suresh Vaidya; Jaico Pubilshing House, Bombay; Rs 3-75]

—తథాగత

పసం చూడని ప్రపంచం

(మూలం: లెవ్ పొట్కోవు. అనువాదం: శ్రీ కొమా దూపు అనంతాచారి. క్రౌను 20 పుటలు పిలు 1.40. ఎలకులు: కళాలయం పబ్లిషింగ్ హౌస్, బెజవాడ రోడ్డు విజయవాడ -2

నిశాలాంధ్ర ప్రచురణాలయం వారు ప్రతోడయోగార్థమై ప్రకటించిన పుస్తకాలలో ఇదొకటి. రష్యన్ రచయిత యీ ప్రపంచంలో దృగ్గోచరాలైన కొన్ని యదార్థాలను మాత్రమే మాత్రమే చూడగల్గుతున్నామని దృష్టిలో ఉంచుకొని వ్రాసిన కథలు మొత్తం పదిహేనుగా పుస్తకంలో పొందుపరచబడినవి. సేనా సంగంలో ఏనుగులు, గుర్రాలు ముఖ్యంగా పరిగణింపబడడంచేత, రాజులకు మృగయా వ్యసనం సంభావనీయంగా లెక్కించబడడంచేత అటు శాస్త్రాలలోను, ఇటు సంస్కృతాంధ్ర సాహిత్యాల్లోను మృగయావర్ణనము, గజతురగాది జంతువర్ణనము ప్రముఖంగా చేయబడ్డాయి. అష్టాదశ పర్వాల్లో మృగయావర్ణనం చరిత్రిం. కావ్యాల్లో గజతురగ వర్ణనం అతిశయోక్తులతో, ఉత్ప్రేక్షలతో సాగిపోతూ వుంటుంది. మృగయావర్ణనం కళ్ళకు కట్టినట్లుగా వుండి, కమనీయ కవితాశిల్పంతో అనందాన్ని కల్గిస్తుంది, శృంగార కావ్యంలా.

(గ్రంథ పరిచయం అందంలో ఉదాహరణగా ఒక గ్రంథాన్ని తీసికొని, శాస్త్రీయ అనుభవములను సమన్వయం చూపినారు

ఈ గ్రంథం జాతక ఫల విస్తరం చేసే వారికి చాలా సహాయకారి కాగలదనడం సహజోక్తి కి. ఈ గ్రంథం వెల రూ 6.50, ప్రాప్తిస్థానం శ్రీ మల్లికార్జునేశ్వర జ్యోతిష గ్రంథమాల, 28, విజయనగర కాలనీ, హైదరాబాద్ 28, 3 వ లైను. అరడంబరి పేట, గుంటూరు.2

—"సుశాస్త్రి"

జాతక బలము-ఫలము

(ఉత్పత్తి, జన్మలగ్నతత్వము-ఫలితము)

శ్రీ నివాసరావు వెంకట సుబ్బారావు జాతక శాస్త్రంలో పరిశ్రమచేసి అనుభవాన్ని గ్రంథరూపంలో ఆంధ్ర పాఠకులకొరకు అందజేస్తున్నారు. ఈ సందర్భంలో వారి శ్రద్ధ, ఓపిక ప్రశంసార్హమైనవి.

జాతకంమీద ఎంతో ఆసక్తి. దాని గౌరవ లక్షణాలు. ఉత్పత్తి, జాతకరీతి తెలుసుకొనుట, గ్రహముల వివిధ బలములను తెలుసుకొనుట ముఖ్యము. ఇందుకు కేవలం శ్రీపతి మొదలయినవారు గణితం చేసారు. వారి పద్ధతులు ఇవ్వబడినవి.

ప్రత్యేక అధ్యాయాలు శ్రీ సుబ్బారావు పూర్వ అధ్యాయాలు ప్రచురితమైనవి. ఇవి ఆధునిక పద్ధతులు. ఇవి ఆధునిక పద్ధతులు. ఇవి ఆధునిక పద్ధతులు

చిత్రజ్యోతి

"నిలువుదోపిడి" లో జయలలిత

తెలుగు చిత్రవార్తలు

అజమ్ ఆర్టు "తల్లిప్రేమ"

జనవరురణాంకు అతీతమైనటిది ప్రేమ వనిక్రాంతకరణాలతో కూడిన మానవ సమాజంలో తల్లి ప్రకృతిదైవంగా పరిగణింపబడుతూంది. ఆ తల్లి కరుణాపూరితమైన ప్రేమను రుచిచూడని జీవి ఉండనే ఉండదు. ఇతమమైన ఒక కుటుంబగాథకు ఉదాత్తమైన సామాజిక దర్శనాలను జతపరుస్తూ తీర్చిదిద్దబడుతున్న చక్కటికుటుంబగాథా చిత్రం అజంఆర్టువారి "తల్లిప్రేమ" చిత్రం.

మళయాళంలో అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ఉత్సాహవంతుడు, యువకుడు అయిన అజంయువ దర్శకుడు శ్రీ కొచిన్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించారు, త్వరలోనే తుది మెరుగులు దిద్దుకుని విశాలాంధ్ర అంతటా పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదల కానున్న ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు సావిత్రి, రామ్మోహన్, కాంతమ, రేలంగి, పద్మనాభం, గిరిజాంబరి, కె. వి. బలం, నాగభూషణం మున్నగువారు నటించారు.

మాటలు: తుమిడిపాటి రాధాకృష్ణ పాటలు: కొసరాజు, సి. నారాయణరెడ్డి దాశరథి సంగీతం: సుదర్శనం. ఛాయాగ్రహణం: బాలకృష్ణ, కళ: కోటి నృత్యం: చోటా, కూర్పు: ఆర్. ఎం. ఎం నిర్మాణ నిర్వహణ: రాధాబాబు ప్రేక్షక: మక్కీ, టి. ఎర్. ఆర్. ఉత్సవం. పి. వి. శ్రీనివాస్ పిఠాపురం నాగేశ్వరరావు.

"ముద్దుపాప"

రంగారావు, జానకి, పద్మిని, బేబీ రాణి, ముఖ్య పాత్రలు గల శ్రీ రాజ్ ప్రొడక్షన్స్ వారి "ముద్దుపాప" చిత్రం ఫిబ్రవరి ఆఖరి వారంలో గాని, మార్చి మొదటి వారంలో గాని విడుదలకు సిద్ధంగావున్న చిత్రాలలో ఒకటి. తన భక్తులలో దైవం ఎలాగు కాదు, పసిపాప అనే సమస్యను పరిష్కరించుకోవాలంటే "ముద్దుపాప" చిత్రం చూడండి. రచన: ఆచార్టి, దర్శకత్వం: కె. ఎస్. గోపాలకృష్ణ.

అనుభవించు రాజా— అనుభవించు

నాగేశ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రం ఫిబ్రవరి 9 న వూర్డా రిలీజ్ బ్యానర్ ద్వారా విడుదల చేయడానికి సర్వ సన్నాహాలు చేస్తున్నారు. ముత్తురామన్, రాజశ్రీ, జయభారతి, సుందరరాజన్ మొదలైన వారు ముఖ్యపాత్రలలో గలరు. రచన: ఆచార్టి, సంగీతం: కులపతిరావు దర్శకత్వం: కె. బాలచందర్. నిర్మాత: శేషగిరిరావు.

"బ్రహ్మచారి" లో జయలలిత, నాగేశ్వరరావు

జమున ద్విపాత్రాభినయం

గుమ్మడి, జమున, హరనాథ్‌లతో తయారు అయ్యే ఈ సాంఘిక చిత్రం బాహాటి 2వ ఫ్లోర్‌లో జనవరి 22 నుంచి 29 వరకు విరామం లేకుండా షూటింగ్ జరుగుతుంది. ఈ చిత్రంలో జమునా రమణరావు రెండు తుక్కటి పాత్రలను పోషిస్తోంది. ఈమె రెండు పాత్రలను పోషించడం ఇదే మొదటిసారి. ఒక పాత్ర వైదూరి అమ్మాయి, రెండవ పాత్ర మోడరన్ గరల్‌గాను నటిస్తోంది. ఈ చిత్రంలో రాజబాబు, కాకరాల, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య జి పరలక్ష్మి టి.జి. కమలాదేవి, రమాదేవి మొదలగువారు ప్రముఖ పాత్రలలో గలరు దర్శకుడు శ్రీ జి. రామినీడు కెమెరాస్వామి, "అనాథుడు ప్రేమ" సంగీతం: బాబ్ పూర్ణచంద్రరావు సంభాషణలు దాసం గోపాలకృష్ణ. నిర్మాత: శ్రీ వి సత్యనారాయణ, చిత్రమ పేరు.

వాసంతి స్థానే పుష్పకుమారి

"తిండిమీగాని తినేయడం నాకు అలవాటు లేదు" అంటుంది అత్తగారు. "మర్యాదగా వంట చేస్తారా లేదా" "చెయ్యను." చెయ్యకపోతే ఏంచేస్తావే. ఏమండీ.ఏం చేస్తావండి అమ్మాయి అంటే అమ్మకొడుకు ఎలా అవుతారు మీరు. అత్తగారు ఇదిగో మీ అమ్మాయి వ్రాసిన ఉత్తరం. అ.అ.అ. నమిపేసి నన్ను తంపుకున్నావ్."

ఈ సన్నివేశం వాహిని నల్లపు ఫ్లోరిలో కల్పనా చిత్రంవారి "అత్తగారు జాగ్రత్త కోడలు" లో విని. అత్తగారుగా మర్యాకాంతం. మూడవ కోడలుగా విజయనిర్మల. మూడవ కొడుకుగా కృష్ణ సన్నివేశంలో పాల్గొన్నారు. పెద్ద కొడుకులుగా సత్యనారాయణ, హరనాథ్. పెద్ద కోడలుగా పుష్పకుమారి వాసంతి పదుగురు. జమున నటిస్తున్నారు. కథ: పిఠాపట్టి సంభాషణలు: ఆత్రేయ: కెమెరా: ప్రసాద్. సంగీతం: జి. కె. వెంకటేష్. దర్శకత్వం: వంజరి. నిర్వహణ: జి. నాగేశ్వరరావు. నిర్మాత: బాబూరావు రిలీజ్: శ్రీధర్.

రూపశిల్పి పి. భద్రయ్య

డిసెంబరు 31 వ తేదీన కావలిలో రూపశిల్పి పి. భద్రయ్యకు ఘనమైన సన్మానం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని మద్రాసులో జనవరి 29 న జర్నలిస్టులందరికి విందు ఏర్పాటు చేశారు. భద్రయ్య మరుసటి రోజు 15 సంవత్సరాలనుంచి మద్రాసులో వుంటున్నారు. ఈయన మొట్టమొదటగా అశ్వరాజ్ సంస్థ నిర్మాత శ్రీ కె. గోపాలరావుదగ్గర పని నేర్చుకున్నారు. ఏడు స్వర్గీయ మంగయ్య దగ్గర అసిస్టెంటుగా పని చేసి 1952 లో "జైవీరబేతాళ" చిత్రంలో జమునకు మొట్టమొదటిసారిగా మేకప్ వేశారు. అది భద్రయ్యకు, జమునకు మొట్టమొదటిచిత్రం కావటం అదిచిత్రం విడుదలకాలేదు. ఆ తరువాత "అలీబాబా" అనేచిత్రంలో హారాలక్ష్మి పూర్తిగా మేకప్ చేశారు. 1954 లో విడుదలైన "అమరసందేశం"లోని నటులకు మేకప్ చేశారు. ఇప్పటికి సుమారు 200 చిత్రాలకు పైగా పనిచేశారు. ఈ చిత్రాలలో 25 చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకొన్నాయి. రెండు మూడు చిత్రాలు రజతోత్సవాలు చేసుకొన్నాయి. ఈయన తెలుగు చిత్రాలేకాక హిందీచిత్రం "గ్రహస్థి" లో జెమినీస్వామిని దేవికా మేకప్ చేశారు తన కన్న పెద్దవారు. అనుభవంగలవారు చేయని ప్రయోగాలు చేశారు.

1. లెప్రసీగేటప్ కె. వి. ఎస్. శర్మ "సతీఅనసూయ" లో 2. "కంచుకోట" ఇండియాలో ఎవ్వరు చేయని మాస్కోగెటప్ కనిపెట్టారు. శ్రీ భద్రయ్యతోపాటు తెలుగుకి కుమారి దేవిక. భాయిదేవి. పద్మశ్రీ నాగయ్య, సత్యనారాయణ, లింగమూర్తి, ఎర్రాకారెడ్డి, ప్రసాద్, ఏ. వి. శ్రీనివాస్ జానకి, కుమారి యాదవల్లిరమ ఎలాగు, గోగమ్, కాగడకార్మ అర్నపిన్ తదితరులు పెళ్లారు. సుమారు రెండువందలమంది శ్రీనివాస్. జానకిలచేత గానకచేరి చేయబడింది. కుమారి రమచేత కూచిపూడి నృత్యం చేయబడింది. కుమారి దేవిక తనాతిథి సన్మానం జరిగే సమయంలో భద్రయ్యకు ఇంగారు ఉంగరాన్ని బహూకరించింది. మద్యాని పేద మంత్రి శ్రీ వెలగల్ల సత్యనారాయణ షీల్డును బహూకరించారు.

"ముహూర్తబలం" లో హరనాథ్‌రాజు

హిందీ చిత్రాలు

ఖామోషి

వీకపాల్‌బాస్. కోహోలతో ప్రకటించిన చిత్రనిర్మాణంలో కొత్తతెమ్మలు చూపించిన నిర్మాత హేమంతకుమార్ తన గీతా జరి బ్యానర్ క్రింద ఈసారి "ఖామోషి" అనే చిత్రం నిర్మిస్తున్నారు. బెంగాలీ భాషలో ఆశ్రోపే ముఖర్జీ నవల ఆధారంగా తయారైన "దీప్ జాలెజ్" చిత్రం ఉత్కృష్ట కథకత్తాలో 52 వారాలు ప్రదర్శింపబడింది. దీనికి ఆధారం. బెంగాలీ చిత్రదర్శకుడు అసిత్ సేన్ ఈ చిత్రంకూడా తై రెక్షు చేశాడు. నహీదారహామాన్. రాజేష్ ఖన్నా. నజీర్ హుస్సేన్, అస్వీర్ హుస్సేన్ మున్నగువారు నటించిన ఈ చిత్రానికి హేమంతకుమార్ సంగీత దర్శకుడు. రామకృష్ణా ఫిలింస్‌వారి ద్వారా ఈ చిత్రం ఆంధ్రలో విడుదల కానున్నది.

ఫ్యార్ కా సప్నా

విశ్వజిత్, మాలాసిన్హా, జాన్‌వాకర్. ఆశోకుమార్, హెలెన్‌లతో వృషీకేశ్ ముఖర్జీ దర్శకత్వంతో తయారౌతున్న ఈస్ట్మన్ కలరి హిందీ చిత్రం "ఫ్యార్ కా సప్నా" సంగీత దర్శకుడు చిత్రగుప్త. లండన్, పారిస్ జెనీవా, స్విట్జర్లాండ్ మున్నగు చోట్ల బొటబోరు దృశ్యాలు చిత్రీకరించబడిన చిత్రమిది.

నసీర్ హుస్సేన్ ఏడవ చిత్రం

ఆశాపరేఖ, శశికపూర్, ఉదయరాయ్, రాజేంద్రనాథ్ ప్రధానభూమికలు నిర్వహిస్తున్న ఎస్ హుస్సేన్ ఫిల్మ్స్‌వారి ప్రొడక్షన్ నెంబరు ఏడవ త్వరితగతిన తయారౌతున్నది. నసీర్ హుస్సేన్ స్వయంగా దైరెక్షు చేస్తున్న ఈ చిత్రానికి రాహుల్‌దేవ్ బర్మన్ సంగీత దర్శకుడు. ఉదయం రామకృష్ణ ఫిల్మ్స్.

విజయవాడలో సినిమాలు

విజయా	జయసింహ (ఉదయం: మధన్ చంద్రబోస్)
పోరా	చిక్కడు.దొరకడు
లక్ష్మి	నర్తనశాల
బైహింద్	విజయవిలాస్
దుర్గాకామందిరం	ఉమ వండి గొరి శంకరుల కథ
అలంకార్	పూలరంగడు
రామాటాకీస్	అదృష్టవంతుడు
ఈశ్వర	శ్రీ తిరుపతమ్మ కథ
మారుతి	సుఖ దుఃఖాలు
శేషమహల్	మేరామున్నా
సరస్వతి	కొంటె అరాజ కథ
రాజకుమారి	అదృష్టవంతుడు
శ్రీనివాస్	శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం
నవరంగ్	రామ్ ఔర్ శ్యామ్
లీలామహల్	ఈజ్ పాటన్ బర్మింగ్
దుర్గామహల్	శ్రీకృష్ణావతారం



రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో "పద్మశ్రీ" బిరుదులు పొందిన ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు శ్రీయుతులు ఏ. నాగేశ్వరరావు, ఎన్. టి రామారావు

"లక్ష్మీనివాసం" లో వాణిశ్రీ, శోభన్‌బాబు, భారతి

చిత్రసమీక్ష-

నిలువుదోపిడి

డబ్బు పాపిష్టిది ఎంత అకృత్యమైనా చేయిస్తుంది. చుక్కమ్మ. శేషమ్మలు తమ అన్న రంగారావుపురం జమిందారు. పదివేలు దక్కితే వారి జీవితాలు రామకృష్ణులను తలపించడానికి ప్రయత్నించింది. ఆ ఆస్తి నంతా కాజేస్తారు. చుక్కమ్మకు

"తల్లిప్రేమ" లో సావిత్రి

రాధ అనే కుమార్తె. శేషమ్మకు జానకి అనే కుమార్తె వుంటారు.

తమిదోయిరనుకున్న రామకృష్ణుడు ఒక స్వామి దయవల్ల పెరిగి పెద్దవాడు అవుతాడు. పెద్దవాడు రాము మెకానిక్ అయి తమ్ముని చదివిస్తాడు. రాము జానకి ప్రేమలో, కృష్ణ రాధ ప్రేమలో పడతారు. ఇద్దరు మారువేషాలు వేసుకొని, చక్కమ్మ తన పని ఎలా నటించిందీ నిలువు దోపిడీ చేస్తున్న సమితి ప్రెసిడెంట్ ఇంటిదారం ఎలా జయపడపెట్టారన్నది రసవత్తరమైన కథ.

ఈ చిత్రంలో అన్నివిధాలుంటే హైరైటే రాజబాబు చెప్పే ఖరీదుకథ కొందరు సమితి ప్రెసిడెంట్లు చేసే అఘాయిత్యాలు, అక్రమాలను బట్టబయలుచేసే ఈ ఖరీదుకథ (పటపీ వుద్దేశించకపోయినప్పటికి) ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తుంది. అలాగే నాగరికత పాలాలపరుకువున్న పిరిగ్గల మంచి తోడిల పైకి డాబుసరికను ఎలాగైతే పెట్టారో చిత్రంచే జయలలిత నృత్యం మరొక హైలైటే.

రామారావు ఎన్. టి. రామారావు రకరకాల వేషాలలో అద్భుతంగా నటించారు. జానకిగా దేవిక "బ్రెట్"గా వుంది. రాధగా జయలలిత అలాగే నటించింది. సమితి ప్రెసిడెంటుగా నాగభూషణం విలన్ పాత్ర ను చక్కగా చెప్పారు.

"ప్రేమకథ" లో సన్నా, కె. ఆర్. విజయ

సురేష్ అండ్ విజయా కంబైన్స్

శ్రీ రామానాయుడు, ఏ.ఎస్.ఆర్. ఆంజనేయులు అండ్ విజయా సంస్థ నిర్మాతలు కలిసి నిర్మించే చక్కటి సాంఘికాన్ని నవయువకుడు సమయస్ఫూర్తి. అనుభవం గల దర్శకుడుగా శేషగిరిరావు కిచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకొంటున్నాడు. ఈ చిత్రంలో ముగ్గురు దొంగలుగా త్యాగరాజు, రామదాసు, సత్యనారాయణనటిస్తున్నారు. కథ మూర్తి, సంభాషణలు: ఆత్రేయ. సంగీతం: పెండ్యాల. ఆర్ట్: రాజేంద్రకుమార్.

నాగేంద్రా ఫిల్మ్స్

నాగేంద్రా ఫిల్మ్స్ (వుయూడు) వారు హైదరాబాద్ నవజన్ మూవీటోన్ స్టూడియోలో ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మించడానికి కి యింది, కారణలోపం అన్వేషిస్తున్నారు. ఈ సందర్భంగా జనవరి. 17, 18 తేదీలలో విజయవాడలో కొంతదేశీయుల ఇంటరవ్యూ జరిగింది. శ్రీ పాలిశ్రీ వాసినకథ ఆధారంగా తీస్తున్న ఈ చిత్రంలో అంతా కొత్తవారే వుంటారని. మద్రాసులోను, హైదరాబాద్‌లోను ఇంటర్వ్యూలు జరుగుతాయని నిర్మాత శ్రీ ఎన్. శివేంద్రరావు నాగభూషణం విలన్ పాత్ర ను చక్కగా చెప్పారు.

"తిక్కశంకరయ్య" లో జయలలిత, సూర్యకాంతం, నాగయ్య, రామారావు, పద్మనాభం

"తిక్కశంకరయ్య" విశేషాలు

"తిక్కశంకరయ్య" పేరు చెప్పగానే, "ఎవరూ. ఆ అల్లరి చిల్లరి అబ్బాయా:" అంటారు. పశ్చాత్తాపయిలయిన ప్రేక్షకులు.

అలాంటి అల్లరి చిల్లరివాని కథను, అతనిలాగావుండే మరో అందమైన అబ్బాయి కథను కలిపి డి. వి. ఎస్. ప్రొడక్షన్స్‌వారు "తిక్కశంకరయ్య" చిత్రంగా రూపొందిస్తున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే ఇదిఅందాల హావ్యరసభరిత సాంఘికం. ఇద్దరు అందమైన అబ్బాయిల మనసులను దోచుకున్న ఇద్దరు మందరాంగులు—ఇందులో నటించగల ప్రేమికు లంటారు. వ్రణయాన్ని మధురంగాను, ఆహ్లాదంగాను చిత్రకరిస్తూ, మరొకవైపు ఎనూల్మైనహాస్యాన్ని కుంభకోణాలా కురిపిస్తూ. చిత్రం ముందుకు సాగుతుంది.

అటు ఒకేలా వుండే ఇద్దరు యువకుల పాత్రలను శ్రీ ఎన్. టి. రామారావు నటించి ద్విపాత్రాభినయంలో తమకున్న ప్రతిభను మరోమారు చాటిచెప్పారు.

మంచితనం, ముమ్మూర్తులా మూర్తీభవించిన తెలుగు కన్నెపడుచుగా కృష్ణకుమారి అధునిక నాగరికతను జీర్ణించుకుని, అన్ని మానమూ పాశ్చాత్య నృత్యాల ప్రపంచంలో విహరించే నవయువతిగా జయలలిత తమ తమ పాత్రలను ఎనూల్మైన పద్ధతిలో పోషించారు.

వీరుకాక ఇతరపాత్రలలో మనందరికి తెలిసిన గయ్యాళిగంప సూర్యకాంతం. హేమలత, లక్ష్మీ ప్రభృతులు, అలు పడుచులో పద్మనాభం, నాగభూషణం, నాగయ్య, అల్లరాజులింగయ్య, బాలకృష్ణ, శివరామమూర్తియు ప్రభృతులు ప్రత్యేకమైన కృషితో తమ పాత్రలను పోషించారు.

"అతిథిదేవోభవ" అన్నట్లు అతిథినటులుగా రేంగి, రాజబాబు, రాజబాబు, రాధి విచరాలు పొందవచ్చు.

కొండలరావు మొదలయిన విష్ఠాతులు చిన్న పాత్రలలో కనిపించిన మరచిపోని మరపురాని నటనను అగుపరిచారు.

లోగడ "మంగమ్మ శపథం", "పిడుగు రాముడు" లాంటి మేటిరకపు చిత్రాలను మన కందించిన డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ అధినేత శ్రీ డి. వి. ఎస్. రాజు నిర్మించే ఈ చిత్రానికి దర్శకులు శ్రీ యోగానంద్: సంభాషణలు: శ్రీ డి. వి. నరసరాజు పాటలు: సి. నారాయణరెడ్డి కొసరాజు సంగీతం: టి. వి. రాజు, కెమెరా: జి. కె. రాము, నృత్యాలు: పెంపటి, చిట్టిబాబు, కళ: తోట, ఎడిటింగ్: జోషి.

చిత్రం షూటింగ్ దాలాపరకు పూర్తయి నట్టే. మరొకవైపు ఎడిటింగ్ మొదలయిన కార్యక్రమాలు శరవేగాన సాగుతున్నాయి.

"తిక్కశంకరయ్య" ను ఆంధ్రలో విజయా పిక్చర్స్ రిపబ్లిక్ బ్యాటర్స్, విశాంతి షా ఫిలిం సిండికేట్‌లో ఏదానమూ పిక్చర్స్ విడుదల చేస్తున్నారు.

మార్చినాటికి "తిక్కశంకరయ్య" ప్రేక్షకులకు పరిచయం చేయాలని నిర్మాతల సంకల్పం.

పాలకొల్లు నాటికల పోటీలు

పాలకొల్లు, జనవరి 27— స్థానిక శ్రీ సీతారామా ప్రెండ్సు అసోసియేషన్ ఆధ్వర్యాన వచ్చే ఏప్రిల్ నెల 11 వ తేదీ వరకు నాటికల ప్రదర్శనం పోటీలు జరుగుతాయి. ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ స్థాయిలో వుంటాయి. బహుమతులు నగదు రూపంలో ఇస్తారు. పాల్గొనగోరే సమాజాలవారు "శ్రీ వేగేళ్ళ వెంకట్రామరాజు, గౌరవ కార్యదర్శి, శ్రీ సీతారామా ప్రెండ్సు అసోసియేషన్, లజపతిరాయి పేట, పాలకొల్లు. పశ్చిమగోదావరి జిల్లా" చిరునామాకు వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చు.

నవయువ దర్శకుడు శ్రీ శేషగిరిరావు

శ్రీ రామానాయుడు, శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు. శ్రీ బుగిరెడ్డిగారు కలిసి సురేష్ అండ్ విజయా కంబైన్స్ అనే పేరుతో "పాపకోసం" అనే చక్కటి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరేటి సంస్థలో అభినయిస్తూ నటిస్తున్న శ్రీ శేషగిరిరావుకు చక్కటి అవకాశాన్ని అందించారు. ఆయన తన దాక్షిణ్యాన్ని, నైపుణ్యాన్ని సహనాన్ని సమన్వయం చేసుకొని ఈ చిత్రాన్ని పూర్తి చేశారు. స్క్రీన్‌ప్లేకు అదుగజేశారు. ఈ చిత్రం రసిక మూసనవారు శ్రీ శేషగిరిరావు దర్శకత్వంలోనున్నదని అంటున్నారు. ఈ చిత్రంలో ముగురు దొంగలుగా త్యాగరాజు, రామదాసు, సత్యనారాయణ నటించారు. దేవిక నాయికపాత్రను ధరించింది. వేదిరాజు (పటపీ మాస్టరీ హాంబికిరావుకుమార్తె) అయిదు సంవత్సరాలబాలిక అయినా చక్కని నటన బాగుర్యాని చూపిస్తుంది. శ్రీ అగ్గిమ్యాజర్‌గా నటించారు. కృష్ణ, కర్మల అతిథినటులు కథ: తుర్లపాటిమూర్తి. సంభాషణలు ఆత్రేయ: సంగీతం, పెండ్యాల: నిర్మాత. రామానాయుడు: ఈ చిత్రం విజయా పిక్చర్స్‌వారా ఫిబ్రవరిలో విడుదల.

శ్రీమంతులు

"ఆరోజుల్లో నేను పైలాపచ్చీసుగా తిరిగే రాజే పైపాలెపిరాడు ఎక్కడా అన్నాడు మా భాయాయి, ఎలాగో ఒకలా శ్రీమంతుణ్ణయ్యాను, తరోజు నాకు అప్పిస్తమస్యలే. తన్నకూతురు నోరారా నాన్నా అనిపిలిస్తే పది మందిలో మ అలా పిలవవద్దని శ్రీమంతులే ప్రాధేయపడ్డాను. లోకంలో ఎంత పేదవాడైనా వంశోద్ధారకుడు కావాలనుకుంటాడు. తన్నపిల్లే బదులైందా అంటుంది తన్నకూతురు. నా కుమార్తె కూడ మనసువిప్పి చెప్పరాని రహస్యముంది. అది మీకు శ్రీమంతులు చిత్రంలోనే తెలియగలదం"టాడు ఆశోకన్.

ఆశోకన్, ఎం. జి. రామచంద్రన్, పరోక్షాదేవి. తండ్రి కుమారుడు. కాతగా మూడు వేషాలలో నాగేష్ నటిస్తున్నారు.

ఇంద్ర ఆర్ట్ పిక్చర్స్ వారి కొత్త చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవంలో నాగేశ్వరరావు, రేలంగి, సూర్యకాంతం, పి. ఎస్. రావు కుడినుంచి రెండవవారు నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి

"బ్రహ్మచారి" హిందీ చిత్రం

నిర్మాత జి.పి. సిప్పి తనుమన్ కలర్‌లో భాసిపోపీ దర్శకత్వంలో నిర్మించిన "బ్రహ్మచారి" హిందీచిత్రం నిర్మాణంపూర్తయింది. రాజశ్రీ, నమ్మీక పూర్, ప్రాణ్, ముంతాజ్, దుర్గాఖోటా మొదలగువారు నటించిన ఈ చిత్రం 12 మంది అనాథ బాలబాలికలను బ్రహ్మచారి ఎలా పెంచినది వివరిస్తుంది. కంటిన్యూటీ సంగీత దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రం త్వరలో శ్రీ వెంకటరమణా పిక్చర్స్ వారి ద్వారా ఆంధ్రలో విడుదల కానున్నది.

మెరే హంసఫర్

నాయిక బెంగాలీతార వర్షిణాబాగూర్, నాయకుడు జితేంద్ర. పైగా లక్ష్మీరాయ్, జలాల్ సాహిబీలు కూడా నటించిన తన్‌మన్ కలర్ హిందీ చిత్రం. "మెరే హంసఫర్" దులాల్ గుహ దర్శకత్వంలో తయారౌతున్నది. మాటలు కూడా శ్రీ గుహయే వ్రాస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ జీ. ఆనంద్‌జీలు సంగీత దర్శకులు. రామకృష్ణా ఫిలింస్‌వారి ద్వారా ఆంధ్రలో విడుదల.

పుష్పా పిక్చర్స్‌వారి చిత్రం

కపీంద్రహామాన్, ధర్మేంద్ర శశికళ. మహమూద్, మనీ మోహన్‌కృష్ణ, జెమిని, సుజత్‌కుమార్, మనోరమ మున్నగు వారితో పుష్పా పిక్చర్స్‌వారు శ్రీ రమానాథ్ దులానా దర్శకత్వంలో నిర్మిస్తున్న (ఇంకాపేరు పెట్టని) చిత్రానికి కథ, మాటలు అందించక్కి వ్రాయగా సంగీత దర్శకులు లక్ష్మీకాంత్ ప్యారేలాల్ విడుదల రామకృష్ణా.



"సతీ అరుంధతి" లో కాంతారావు

ఫోన్ : 3467

'ఇండియా శాంతితో వర్ధిల్లాలి'

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం విందులో ప్రధాని కోసిగిన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 27—

ఇండియా శాంతితో వర్ధిలాలని సోవియెట్ యూనియన్ ఆకాంక్షిస్తున్నట్టు సోవియెట్ ప్రధాని కోసిగిన్ పేర్కొన్నారు.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం వారు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ, ఇండియాను దిక్కులలో పెడ్డ ఆటకి యాత్ర నున్న విదేశాలవారు తమదర్శ అకు వ్యక్తిస్తేస్తారని ఆయన అన్నారు.

ఇండో-సోవియెట్ మైత్రి దృఢమైనదని ఆయన అన్నారు. రిపబ్లిక్ డే రోజున భారత ప్రజలకు ఆయన తన అభినందనలు తెలియజేశారు.

ఇండియా తన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, ఈ లక్ష్యసాధనకు శాంతి కాయకల్పులా తోడ్పడుతుందని సోవియెట్ ప్రధాని స్పష్టంచేశారు.

కోసిగిన్ తన ప్రసంగంలో వియత్నాం, పశ్చిమ ఆసియా, గ్రీసులో పాస్టు ధోరణి గురించి కూడా ప్రస్తావించారు.

సోవియెట్ యూనియన్ శాంతి కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

అక్టోబరు విప్లవం తర్వాత గత అర్ధశతాబ్దంలోను సోవియెట్ యూనియన్ సాధించిన విజయాలను గురించి ప్రస్తావిస్తూ, తాము పట్టుదలను అనుభవించినా, ఎన్నడూ ఓటమిని ఎదుగనని ఆయన అన్నారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో ఇండో సోవియెట్ సహకార వార్షం పేర్కొన్నారు.

సాంస్కృతికసంఘం నిర్వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. పి. ఎస్. మీనన్ కూడా ఆయన ప్రసంగించారు.

ధర్మతేజ దంపతులు

వెనిజులాకు పలాయనమవుతారా?

వాషింగ్టన్, జనవరి 27— కోస్టారికా నుంచి ధర్మతేజ దంపతులు వెనిజులాకు పలాయనమవుతారని ఇక్కడి విదేశీయులు వ్యాపించాయి.

కోస్టారికా అధికారులు ధర్మతేజ దంపతులను అమెరికాకు పంపివేయకపోతే ఎత్తి యిందాం. అమెరికా నుంచి కూడా వారిని భారత ప్రతినిధి స్వదేశానికి పట్టి తెప్పించడ పిలుపేలేదు. ఇప్పుడు కోస్టారికాలో వుండడం ధర్మతేజ దంపతులకు కష్టమైపోయింది.

హాంకాంగ్, జనవరి 27 — మహా మాయా ప్రసాద్ సిన్హా మంత్రివర్గం పతనం కావడంవల్ల మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. సి. మహాయే వార్షం పేర్కొన్నారు.

ఉత్తర, దక్షిణ కొరియాల బలాబలాలు

వాషింగ్టన్, జనవరి 27— ఉత్తర కొరియాకు మొత్తం 3 68 000 సైనికులుండగా, అమెరికా, దక్షిణ కొరియాలకు ఇంతకా ఎక్కువగా సైనికులున్నట్టు మొన్న తెలియవచ్చినది.

ఉత్తర కొరియాకు 3.40.000మందిసైనికులు. 20వేల మంది వైమానికులు వున్నారు. ఇక్కడ రక్షణశాఖ వర్గాలవారు అందజేస్తున్నారు.

అయితే దక్షిణ కొరియాకు 5 40 000 మంది సైనికులు, 30 వేలమంది మెరైనీలు 25 వేల మంది వైమానికులు, 17 వేల మంది నావికులు వున్నారు

దక్షిణ కొరియాలో మొత్తం 55 వేల మంది అమెరికా సైనికులు కూడా వున్నట్టు రక్షణ శాఖ తెలియజేసింది.

ఇటాలియన్ కన్యతో ప్రధాని ఇందిర కుమారుని వివాహం

న్యూఢిల్లి, జనవరి 27 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రథమ కుమారుడు శ్రీ రాజీవ్ గాంధి త్వరలో 21 సంవత్సరాల వయస్సుగల ఒక ఇటాలియన్ కన్యను వివాహమాడనున్నట్టు ఎన్న ఇక్కడ తెలియవచ్చింది. ఆ కన్య పేరు కుమారి సోనియా మయినో.

కుమారి సోనియా మెయినోను వివాహమాడకోరుతున్నట్టు శ్రీ రాజీవ్‌గాంధి మొన్న ఒక రోజు మిత్రులకు ఎలాగా దరిశిస్తను దాఖలు చేశారు.

లాంఛనప్రాయంగా వారి వివాహ విషయం గురించి కొద్దిరోజులలో ఒక ప్రకటన వెలువడుతుంది.

కుమారి మెయినో ప్రస్తుతం ఢిల్లీలో వున్నది.

పశ్చిమ సరిహద్దులో మరికి భూకంపం

పాలెర్మో, జనవరి 27.—పశ్చిమ సిసిలీ తిరిగి మొన్న తీవ్రమైన భూకంపానికి గురైంది. గిబెల్లినాలో ఎలుపు గాయపడినారు. కొన్ని మరణాలు సంభవించినట్టు కూడా తెలుస్తున్నది.

సిసిలీలోను, పాలర్మోలోను, కాంటానిపాలోను ఎలుపురు గాయపడినారని తెలుస్తున్నది. పాలెర్మోకు దాదాపు 20 మైళ్ళ దూరంలోగల పార్టినికోలో వేలాది ప్రజలు భయభ్రాంతులై ఎదగెత్తారు.

రాంచి, జనవరి 27—బీహార్‌లో ప్రస్తుత మంత్రివర్గం పతనంవల్ల ఇక్కడి కాంగ్రెసు వాదులు హర్షం వెలిబుచ్చగా, ఇతరులు తమ ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు.

ఈ వార్త అందిన తర్వాత మిఠాయి నందుకున్న ఒక కాంగ్రెసు కార్యకర్తను కొంతమంది కొట్టారు

మణిపూర్ నుంచి వచ్చిన జానపద నృత్య కళాకారులు ఢిల్లీలో నృత్య ప్రదర్శన మిచ్చినప్పటి చిత్రం

మొత్తం దేశంలో రిపబ్లిక్ దినోత్సవం

(1వ పేజీ తరువాయి)

వారికి రక్షణ మంత్రి స్వాగతం చెప్పారు. ప్రధాని కోసిగిన్, ప్రధాని ఇందిరా గాంధి వచ్చిన కొద్ది నిమిషాలకు ప్రెసిడెంట్ టిటో వచ్చారు. ప్రెసిడెంటు టిటోతో పాటు రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ వచ్చారు.

విద్యార్థులు పారంభం కావడానికి ముందు 21 పిరంగులు ప్రేల్చారు. దానితో విద్యార్థులు ప్రారంభమైనాయి.

ఢిల్లీ ప్రాంతం కమాండర్ ఎయిర్ మార్షల్ డి. జి. ఆర్. రాజ్‌వాడే సైనికులకు ముందు నడిచారు.

అశ్వికదళం కూడా విద్యార్థులలో పాల్గొన్నది. గంగా జైసల్మార్ ఒంటెల దళం కూడా పాల్గొన్నది.

సాయుధ శకటదళం తరువాత పాల్గొన్నది ఇండియాలో తయారయిన టాంకు ప్రదర్శనం కూడా దీనిలో వున్నది.

సాయుధ శకట దళం వెనుక శతఘ్ని దళం వచ్చింది.

ఎన్నో యుద్ధాలలో విజయతను ప్రదర్శించిన మద్రాసు, మహారాష్ట్ర ఏదాతి దళం, పారాట్రూపర్ దళం, సిఖ్ దళం, గూర్ఖా రైఫిల్స్ కూడా విద్యార్థులలో పాల్గొన్నాయి.

సైనిక దళం వెనుక నౌకాదళం విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రపతి వున్న వేదిక వద్దకు వచ్చినపుడు వారు "జయహిందు" వాయిద్య గానం వినిపించారు. నౌకాదళం వినియోగించి అయుధాలను కూడా ప్రదర్శించారు.

నౌకా దళం వెనుక వైమానిక దళం వచ్చింది.

హెలికాప్టర్ పైలట్ విమానాన్ని కూడా ప్రదర్శించారు. 1965లో పాకిస్తాన్ ఫారిజెట్ విమానాలను నాట్ విమానాలు కూలి చేసిన సంఘటనను ప్రజలకు గుర్తుచేశారు. భూమి నుంచి ఆకాశంలోకి ఎయోగించబడే రాకెట్ కనిపించడంతో వేడుకలు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు

శత్రు విమానాలు రాకుండా మన గగన వీధిని ఉల్లంఘించి ఎక్కడో ఈ రాకెట్ ద్వారా దాటిని కూలిపోయేవచ్చు. విమాన దళం వెనుక ప్రాంతీయ సైనిక దళం వారు నడిచారు.

సైనిక విద్యాలయం తరువాత వివిధ ప్రాంతాల సాంస్కృతికులను ప్రదర్శించే ప్రదర్శన ప్రారంభమయింది. ఈ ప్రదర్శనకు ముందు దళ్ళుగా అలంకరించిన ఏనుగులు నడిచాయి. ఏనుగులపైన వహనాయి వాయిద్య బృందం, శకుంతలా శాఖ బహుమతులు పొందిన బాలురు వున్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సాంస్కృతిక బృందాల వారు. వ్యవసాయ వారిశ్రామిక రంగాలలో సాధించిన విజయాలను వ్యక్తపరచారు.

రాజధానిలోని వివిధ విద్యా సంస్థలకు చెందిన రెండువేల మంది విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ వచ్చారు.

వీరి వెనుక వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలవారు జానపద గేయాలను పాడుతూ, నృత్యంచేస్తూ వచ్చారు.

గాంగ్టక్‌లో

నిన్న ఉదయం నివారితంగా శీతల వాయువు వస్తున్నప్పటికి ఇక్కడ రిపబ్లిక్ దినోత్సవం సముచిత రీతిలో జరిగింది సిక్కిం టూటాన్‌లో ఇండియా పొలిటికల్ ఆఫీసర్ శ్రీ ఎస్. డి మీనన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనేకమంది భారతీయులు, సిక్కిం పౌరులు కూడా ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

శ్రీనగర్‌లో

మంచు కురుస్తున్నప్పటికి, ఎముకలు కొరికే చలి గాలి వస్తున్నప్పటికి కాశ్మీర్‌లోయలో నిన్న రిపబ్లిక్ దినోత్సవం ఉత్సాహంగా జరిగింది.

శ్రీనగర్‌లో పి స్టేడియంలో జరిగిన పోలీసు బాండ్ గార్డ్స్ దళాల సైనిక వందనాన్ని కాశ్మీర్ హోంమంత్రి స్వీకరించారు వేలాది ప్రజలు ఈ ఉత్సవం చూడడానికి వచ్చారు.

అంతకుముందు, బరాముల్లా, సోపోర్‌లలో కూడా రిపబ్లిక్ దినోత్సవాలు జరిగాయి.

నాగభూమిలో

కోహిమాలో రిపబ్లిక్ దినోత్సవం జరుపుకోవడంతో నాగభూమిలో ఈ ఉత్సవాలు అరంభమైనవి.

ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నాగభూమిలో వివిధ పదవులలోను, గ్రామాలలో జరిగిన కోహిమాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పిదప నాగభూమి ఆర్థిక మంత్రి కొకసెనెమా మాట్లాడుతూ, నాగభూమి కొద్దిమంది పెద్దదారిపోతున్నారని, నాగభూమి వచ్చి తికి దారితీసే పద్ధతిగా వ్యవహరిస్తున్నారని, కమ్యూనిజం నాగ ప్రజలకు నష్టకరమైంది కాదని అన్నాడు.

నీఫా

అగర్తలా లో నగరంలోను, నీఫాలో ఇతర ప్రాంతాలలోను నిన్న రిపబ్లిక్ దినోత్సవం జరిగింది సైనికవందనం. ప్రదర్శనలుకూడా జరిగాయి, తవాంగ్‌లో కూడా రిపబ్లిక్ దినోత్సవం జరిగింది.

దేశ సమగ్రత పరిరక్షణకు ఖట్మండూ భారతీయుల ప్రతిజ్ఞ

ఖట్మండూ, జనవరి 27— ఇండియా ప్రజాదేశిక సమగ్రతను పరిరక్షించడానికి ఇక్కడివున్న మూడువేలమంది భారతీయులు ప్రకటనమూలం ఖట్మండూలో జరిగిన భారత రిపబ్లిక్ దినోత్సవాలలో ప్రదర్శన విశేషం.

భారతీయ దౌత్య కార్యాలయం ఆవరణలో ఖట్మండూలోని భారత రాయబారి శ్రీ రాజ్ బహదూర్ భారత జాతీయజెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఇండియా తన పొరుగుదేశాలతో స్నేహ సంబంధాలను కొనసాగించాలని ఆశిస్తున్నదని, అయితే ఇందుకు తమ భూభాగాన్ని, ఆత్మగౌరవాన్ని త్యాగం చేయబోదని ఉద్ఘాటించారు.

భారత భూభాగంపై రెండుసార్లు దురాక్రమణ జరిపినప్పుడు ఇండియా తన బలాన్ని ప్రదర్శించినదని, సమైక్యంగా వున్నప్పుడే ప్రపంచంలో ఇండియా గౌరవం మనగలదని శ్రీ రాజ్ బహదూర్ అన్నారు.

ఈ సందర్భంలో రాజా మహేంద్ర, ప్రధాని సూర్య బహదూర్ థాపా ఉప ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా ప్రభృతులు శుభాకాంక్ష సందేశాలు ఎంపారు.

విన్న సాయంత్రం భారత రాయబారి శ్రీ రాజ్ బహదూర్ విందు ఏర్పాటు చేసిన విందులో రాజా మహేంద్ర దంపతులు, ప్రధాని సూర్యబహదూర్ థాపా, ఆయన మంత్రివర్గ సహచరులు హాజరైనారు.

ఈ సందర్భంలో భారత నేపాల్ జాతీయగీతాలను ఆలాపించారు.

సింహళం పత్రికల ప్రత్యేక సంచికలు

భారత రిపబ్లిక్ 18 వ వార్షికోత్సవం సందర్భంలో కొలంబోలోని కొన్ని వార్తాపత్రికలు ప్రత్యేక సంచికలను ప్రచురించినవి.

ఇటు వార్తాపత్రికలు ఇండియాలో వివిధ అభివృద్ధి పథకాలపై ప్రత్యేక వ్యాసాలను ప్రచురించినవి.

ఈ సందర్భంలో కొలంబోలోని భారత హైకమిషనర్ శ్రీ వై. డి. గుండేవియా ఒక సందేశమిస్తూ, ఇండియా, సింహళాల మధ్య సుహృద్భావం, అవగాహన పెంపొంద గలదని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

1967 సెప్టెంబర్‌లో ప్రధాని ఇందిరా గాంధి సింహళం పర్యటనకు వచ్చి నప్పుడు అమెరికా సింహళం ఎడల, ప్రభుత్వం ఇచ్చిన మనస్వాగతాన్ని ఆయన ఈ సందర్భంలో జ్ఞప్తి తెస్తారు.

రిపబ్లిక్ డే సందర్భంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సింహళం ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే అభినందన సందేశాలు ఎంపారు.

సౌత్ సెంట్రల్ రైల్వే

విజయవాడ డివిజన్ - మెకానికల్ బ్రాంచి

27.12.1967 న నెం. వి / టి పి / 68 / పి క్షికతో ప్రచురితమైన టెండర్ నోటీసులో విజయవాడ డివిజన్, రాజమండ్రి స్టేషన్‌లో 1968 - 70 సంవత్సరాలకు ఇండెంటు రవాణా కంట్రాక్టుకు సంబంధించిన 3, 4, 5 పేరాలో దిగువ సవరణలు చేయబడినవి.

3) కంట్రాక్టుకు అవసరమైన ధరావతును విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ పే మాస్టర్‌కు 1968.2.2 న సాయంత్రం 3 గంటలలోగా జమకట్టాలి;

4) టెండర్ ఫారాలను పోస్టుద్వారా పంపే మనియార్డరును 27.1 1968 తర్వాత డివిజనల్ పే మాస్టర్ స్వీకరించరు. అంతే. డివిజనల్ పే మాస్టర్ నుంచి 2.2.1968 మధ్యాహ్నం 12 గంటల వరకు టెండరుదారులు స్వయంగా ఫారాలను కొనగలరు చేయవచ్చు.

5) 5.2.1968 న మధ్యాహ్నం ఒంటిగంటలోగా విజయవాడ, సౌత్ సెంట్రల్ రైల్వే. డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్)కు టెండర్లను అందజేయబడతవి. అ అదే రోజున సాయంత్రం 3 గంటలకు తెరువబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ.

తేది 24.1.1968.

"పాబ్లో" సంఘటన

(1వ పేజీ తరువాయి)

తర్వాత భద్రతా సదస్సు అధ్యక్షుడు, పాకిస్తాన్ రాయబారి అఫాహా సమావేశాన్ని భారతకాలమానం ప్రకారం శనివారం రాత్రి 8 మ్మిది గంటలవరకు వాయిదావేశారు.

ఉత్తర కొరియాకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 27— అమెరికా నౌక పాబ్లో స్వాధీనం యుద్ధ నేరమనుగా ఎంచి ఇప్పటికి ప్రమాదకారి చర్యను పరిస్థితిని మరింత అధ్వాన్నం చేయడమేనని ఎదేశాలకు కూడా నిన్న ఉత్తర కొరియాను హెచ్చరించింది.

ఆ నౌకలోని 83 మందిని "యుద్ధ నేరస్తులు"గా దాదాపు జరపగలమని ఉత్తర కొరియా పేర్కొన్న దృష్ట్యా అమెరికా ఈ హెచ్చరిక చేసింది.

జాన్సన్ ప్రకటన

పాబ్లో సంఘటనను తీవ్రతరంగా పరిష్కరించడానికి అమెరికా కొయికలు యత్నించగలదని, అయితే ఎట్టి పరిస్థితులు అయినా ఎదుర్కొనడానికి తమ సాయుధ దళాలు సంసిద్ధంగా వున్నవని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారు.

పరిస్థితుల తీవ్ర స్వరూపాన్ని ఉత్తర కొరియా గుర్తించగలదని కూడా అన్నారు.

ఈ గూఢచారి నౌకను ఉత్తర కొరియా స్వాధీనం చేసుకోవడాన్ని అమెరికా సహించబోదని ఆయన స్పష్టం చేశారు.

ఆయన రేడియో, టెలివిజన్‌లో పై విధంగా పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ సంఘానికి విజ్ఞప్తి

పాబ్లో సంఘటనలో పట్టుబడిన నావికులను ఎడుదలచేసేందుకు ద్యుత్యాగ్రహంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘాన్ని అమెరికా కోరింది.

వారి ఆరోగ్యాన్ని గురించి దర్యాప్తు జరపవలసిందిగా జనీవాలోని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థను కోరినట్లు ఎదేశాలు కూడా ఒక ప్రకటనలో పేర్కొన్నవి.

రష్యా వైఖరి

మాస్కో, జనవరి 27— పాబ్లో వ్యవహారంలో మధ్యవర్తిత్వం నెరపే ఉద్దేశం సోవియెట్ యూనియన్‌కు లేదని నిన్న ఇక్కడి అధికారవర్గాలవారు చెప్పారు.

అమెరికా రాయబారి థాంప్సన్ సోవియెట్ విదేశాంగ శాఖ ఉద్యోగులను కలుసుకొన్న తర్వాత ఆ వర్గాలవారు ప్రకటించారు.

'నాటో' రాజ్యాల ధోరణి

అమెరికా గూఢచార నౌకను ఉత్తర కొరియా స్వాధీనం చేసుకోవడం 1953 తర్వాత పెద్ద సంక్షోభానికి దారితీయ లనని అమెరికా తన నాటో మిత్రరాజ్యాలకు తెలియజేసింది.

నిన్న బ్రస్సెల్స్‌లో జరిగిన నాటోమండలి అత్యవసర సమావేశంలో అమెరికా ప్రతినిధి పై విధంగా ప్రకటించినట్టు అధికారవర్గాలవారు చెప్పారు.

45 నిమిషాలు జరిగిన ఈ సమావేశానికి 15 దేశాల ప్రతినిధులు హాజరైనారు.

సరిహద్దులలో ఉత్తర కొరియా విమానాల గస్తీ : సియోల్ ప్రకటన

సియోల్, జనవరి 27— వోన్ సాన్ అఖాతంవద్ద, దక్షిణ కొరియా సరిహద్దుల లోను ఉత్తర కొరియా జెట్ విమానాలు గస్తీ తిరుగుతున్నట్టు దక్షిణ వియత్నాం సైనికాధికారులు నిన్న ఇక్కడ చెప్పారు.





చిల్లలచివరు వ్యాధులందు - ముందుకలుగు కృశత్వము, మాంద్యము, ఉబ్బరము, ఆహారమునందు తిరస్కారము నివారించును. పెద్దలకు చివరునందు రసక్షీణము, విరేచన బద్ధకము, నీరసము నివారించును. డా॥ కాళ్ళకూరి శేషారావుయ్యగారి చిరకాల చిల్లల వ్యాధులందు అనుభవముచే తయారుచేయబడినది.

ఔషధి ఫార్మస్యుటికల్స్, గుడివాడ

ఆకాశవాణి

సోమవారం, జనవరి 29

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మా కిష్టమైన పాట, 6.50 జానారుధరలు, 6.55 సినిమాసంగీతం. 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ వలె, 7.45 సంగీతశిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ ఉన్నత పాఠశాలలకు, 12.30 కార్మికులకార్యక్రమం. 1.00 చిత్రరంగీతి. పిల్లలసంగీతం, 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 హిందీలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు, 2.01 వాద్యసంగీతం, సా॥ 5.35 స్థానిక ప్రకటనలు. 6 00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 లలితసంగీతం, 6.30 గానమధు. 6.45 గాంధీజీ అత్యవసరవచనము. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు. 7.45 చిత్రతరంగిణి, 8.00 పశ్చిమవిద్యాలయాలు. 8.45 లలిత సంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 9.30 హైదరాబాద్ వలె. 9.45 స్వరతరంగిణి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

495.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని. 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఎ. సోమేశ్వరరావు : వీణ. 7.40. మా కిష్టమైనపాట, 7.50 జానారుధరలు. 8.00 ఆంగ్లంలోవార్తలు. 8.15 హిందీలోవార్తలు మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పి. సోమ్మన్న రావు, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులోవార్తలు. 2.00 గానసుధ, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రాంతీయ వార్తలు(ఉర్దూ) 6.25 ముఖ్యప్రకటనలు. విరామ సంగీతం 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులోవార్తలు. 7.15 మహాత్ముని యథార్థ చరిత్ర పఠనము. 7.30 చిత్రసీమ. 7.45 వికాసతరంగిణి. 8.00 పశ్చిమ విద్యాలయాలు. 8.45 చిత్రసీమ 9.00 ఆంగ్లంలోవార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 9.30 కలకలలాడే కుటుంబం. 9 45 స్వరతరంగిణి. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 హిందీలో వార్తలు. 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

2.00 లాల్‌గిరిజీ : భజన్లు. 2.10 ఉర్దూలో వార్తలు. 2.20 సుగం సంగీత్. 2.30 8.00 కన్నడలో కార్యక్రమం. 8.30 బ్రిడ్జ్ పే. 9.00 సుబద్ధి సంగీత్. 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00వందేమాతరం. మంగళగానం. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45సుప్రభాతం. 6.50 టి. జి. కృష్ణస్వామి : నాదస్వరం. 7.00 టి. జి. వాతాపి : ఎదుట 8.45 తిగానం. 9 45సంగీతమంత్ర . 10.00టి. ఎస్. జ్యోతి నాదస్వరం. 10.30 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి. 1.40 చిత్రగానం. సా॥ 6.30 సంగీతవారం. 7.30 వ్యవసాయదారులకు. 9.25 విరామసంగీతం. 10.30 చిత్రగానం. 11.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.07 వందేమాతరం. మంగళధ్వని. 7.00 తెలుగులో వార్తలు. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 7.00 తెలుగులో వార్తలు. 9.00 ఆంగ్లంలోవార్తలు. 9.15 ఢిల్లీనుంచిరిలే. 9.45వాద్యసంగీతం. 10.00 హిందూస్థానీ సంగీతం. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.



మీకు మీరు సహాయం చేసుకుంటూ దేశానికి తోడ్పడండి

యూనిట్లు కొనండి!

యూనిట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మన దేశానికి సహాయం చేస్తున్నారు; వివిధ రీతులలో ఆర్థిక వ్యవస్థ వృద్ధిచెందటానికి దాని అవసరమయిన సేవింగ్సు మీరు సమకూరుస్తున్నారు. యూనిట్లు సురక్షితమైన పెట్టుబడి... మంచి ఆదాయాన్నిచ్చే లాభదాయకమైన పెట్టుబడి. యూనిట్లనుండి వచ్చే ఆదాయంలో 1000 రూపాయలవరకు పన్ను వుండదు.

యూనిట్లు కొనటం సులభము: 14 000 పోస్టాఫీసులలోను, 4,000 బ్రాంచీ బ్యాంకు బ్రాంచీలలోను ఇప్పుడు యూనిట్లు అమ్మబడుతున్నాయి. ఏజెంట్లద్వారా, స్టాకు బ్రోకర్లద్వారా కూడా అవి అమ్మబడుతాయి.

యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా

41 చౌరంగీ రోడ్, కలకత్తా 1 * రిజర్వు బ్యాంకు బిల్డింగ్, న్యూ ఢిల్లీ 1 * 8, కాన్సిల్ హౌస్ స్ట్రీట్, బొంబాయి 1 * రిజర్వు బ్యాంకు బిల్డింగ్, మద్రాసు 1

67/69

"ఉత్తర కొరియా హెచ్చరిక"

ప్యాంగ్‌యాంగ్ వార్తా సంస్థ ప్రకటన

ప్యాంగ్‌యాంగ్, జనవరి 27— ఉత్తర కొరియా వార్తా సంస్థ ప్రకటనపై ఆమెరికా నౌక పాబ్లో స్వాధీనం చేసుకోవడం పై పికింగ్ రేడియో విన్నవి ప్రసారంలో పేర్కొన్నది.

ఈ విషయంలో కొరియా వార్తాసంస్థ చేసిన ప్రకటనను పికింగ్ రేడియో ప్రసారం చేసింది.

పికింగ్ రేడియో ప్రకటన

ప్యాంగ్‌యాంగ్ ఉత్తర కొరియా వాదం చేసుకొంటూ పికింగ్ రేడియో విన్నవి ప్రసారంలో పేర్కొన్నది.

ఈ విషయంలో కొరియా వార్తాసంస్థ చేసిన ప్రకటనను పికింగ్ రేడియో ప్రసారం చేసింది.

ఉత్తర కొరియా హెచ్చరిక

ప్యాంగ్‌యాంగ్ సంబంధాలపై అమెరికా కవ్వింపు చర్యలకు తలవంచి ఎదిలో ఉత్తర కొరియా ప్రస్తుతం ప్యాంగ్‌యాంగ్ వార్తా సంస్థ వెల్లడించింది.

రష్యాకు జపాన్ విజ్ఞప్తి

ప్యాంగ్‌యాంగ్ సంక్షోభం కాంక్షియాపరిష్కారానికి కృషి చేయాలని సోవియెట్ యూనియన్‌కు జపాన్ విదేశాంగ మంత్రి టికాబోమికి విన్న విజ్ఞప్తి చేశారు.

వర్గీకృత ప్రకటనలు

లాడ్జింగు

విజయవాడలో ఆనందదాయకమైన, ప్రశాంతికరమైన పాగల్ బూస్టు హోం నామ మందిరం ఎదుట, ఎలూరు రోడ్డు విజయవాడ - 2.

గదులు నెలవారీ అద్దెకు ఇవ్వబడును.

PHOTOGRAPHY

కెమెరాలు రోలు ఫిలిం, ఫ్లాష్ యూనిట్లు, ఎక్స్‌పోజరు, ఇంటరు ఎడిటర్ బులకు,

మూర్తి ఆండ్ సన్స్,
ఎలూరురోడ్డు, విజయవాడ.2.

బీహార్ లో ప్రంట్ ప్రభుత్వం పతనం

అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన ఫలితంగా

యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో

భోపాల్ నుంచి తిరిగి న్యూఢిల్లీ ప్రయాణం

భోపాల్, జనవరి 25— భోపాల్ కు 40 కిలోమీటర్ల దూరంలో వున్న అడవులలో 30 గంటలపాటు వేటాడటంతో గడపిన పిమ్మట యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో వేట పాయింట్రం ఇక్కడనుంచి ఎమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

పరిసర ప్రాంతాలలో వి రిజర్వు అడవులలో పులులవేటకు నిన్న నేడు కూడా ప్రెసిడెంట్ టిటో అనేక ప్రయత్నాలు చేశారు.

మదాం టిటోచే అజంతా గుహల సందర్శన

బొరంగాబాద్, జనవరి 25— యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో సతిమణి మదాం టిటో వేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అజంతా గుహలను సందర్శించి. అక్కడి గంటన్నర వేపు గడిపారు. పరిసర వేట పాయింట్రం భాగాన వైమానిక దళానికి చెందిన ప్రత్యేక ఎమానంలో న్యూఢిల్లీ తిరిగి వెళ్ళారు.

ఇండియా, సింహళాల మధ్య ఆర్థిక సహకారం

న్యూఢిల్లీ జనవరి 27— నౌకా నిర్మాణం నౌకా రవాణా రంగం, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, నౌకా నిర్మాణ, రేవు పొరుగాల విషయంలో ఇండియా - సింహళం దేశాల మధ్య సహకారానికి అవకాశాలు మెరుగుగా వున్నట్లు వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్ సింగ్, సింహళం మంత్రి శ్రీ జె. ఆర్. జయవర్ధనేలు నేడు అంగీకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ మహామాయాప్రసాద్ సిన్హా రాజీనామాకు గవర్నర్ ఆమోదం

పాట్నా జనవరి 25— శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నాయకత్వంలో గత పది నెలల నుంచి పనిచేస్తున్న యునైటెడ్ ఫ్రంట్ మంత్రి వర్గం నేడు రాష్ట్ర గవర్నర్ కు రాజీనామాను సమర్పించింది.

బీహార్ శాసనసభలో శ్రీ సిన్హా మంత్రివర్గంపై ప్రతిపాదింపబడిన అవిశ్వాస తీర్మానం 163-150 ఓట్ల తేడాతో నెగ్గిన తర్వాత అందించిన ఈ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు.

అవిశ్వాస తీర్మానంపై మొత్తం 314 ఓట్లు పోలు కాగా వాటిలో ఒక ఓటు చెల్లలేదు.

ఓట్ల లెక్కింపు సాయంత్రం 4-15 నిమిషాలకు ప్రారంభమైనది సుమారు రాత్రి ఎనిమిది గంటలకు పని కాస్త ఎక్కువగా ఓటింగ్ ఫలితం వెలువడినప్పుడు ముఖ్యమంత్రి మహామాయా ప్రసాద్ సిన్హా శాసనసభలో లేరు.

శ్రీ సిన్హా రాష్ట్ర గవర్నర్ విశ్వనాథ్ సింగ్ సమక్షంలో సాయంత్రం కలసి తాము రాజీనామా కొత్త ప్రభుత్వానికి తెలిపారు.

యునైటెడ్ ఫ్రంట్ సభ్యులు నలుగురు చీలిపోవడం, మరి ఒకరు శాసనసభకు నేడు హాజరు కాకపోవడంవల్ల అవిశ్వాస తీర్మానం నెగ్గగలదని ముందుగానే గ్రహించిన శ్రీ సిన్హా గవర్నరును కలుసుకొనడానికి నిర్ణయించుకొన్నారు.

అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ ఫలితం వెల్లడి కాగానే సిన్హా గవర్నరుకు తమ రాజీనామా లేఖను ఎంపారు. ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసే వరకు సిన్హాను ఎదిపలో ఉండవలసినదిగా గవర్నరు కోరారు. శ్రీ సిన్హా రాజీనామాను ఆమోదించారు.

బీహార్ శాసనసభ సభ్యుల మొత్తం సంఖ్య 318. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఒక నామినేటెడ్ సభ్యుడు ఉన్నాడు.

112 మంది ఉపరాష్ట్రపతి పోలీసు పతకాలు

న్యూఢిల్లీ, జనవరి 25— దేశానికి మిక్కిలి ప్రతిష్ఠాకరమైన సేవను చేసిన 112 మంది అధికారులకు 19వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పోలీసు పతకాలు బహూకరించబడినవి.

వీరిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు ఎనిమిదిమంది వున్నారు. వారు. శ్రీ చెరుకూరి చెన్నకృష్ణయ్య, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, నరసరావుపేట సబ్ డివిజన్. శ్రీ పందిరి నరసింహులు, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు కైస్థం ప్రాంతం నెర పరిశోధన శాఖ ఆంధ్రప్రదేశ్. శ్రీ గొపాలెట్టి మహేశ్వరరావు పోలీసు ఇన్ స్పెక్టర్, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్. శ్రీ అరీ. సయ్యద్ హుసేన్. పోలీస్ ఇన్ స్పెక్టర్, అవినీతి నిరోధక శాఖ ఆంధ్రప్రదేశ్. శ్రీ ఎస్. సుబ్బారాయుడు పోలీసు ఇన్ స్పెక్టర్. కైస్థం ప్రాంతం, నెర పరిశోధన శాఖ ఆంధ్రప్రదేశ్. శ్రీ కొత్త హనుమంతరావు. పోలీసు ఇన్ స్పెక్టర్ ఆంధ్రప్రదేశ్. శ్రీ సయ్యద్ అష్ఫుద్దీన్ అహ్మద్, పోలీసుసబ్ ఇన్ స్పెక్టర్ ఆంధ్రప్రదేశ్. టి. నారాయణ హెడ్ కానిస్టేబుల్, వరంగల్లు జిల్లా ఆంధ్రప్రదేశ్.

ఉథాంట్ ఇండియా పర్యటన రద్దు

అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యా

మాస్కో, జనవరి 27— పూర్వపు వ్యవహారంలో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తన ఇండియా పర్యటనను రద్దు చేసుకున్నారు.

ఆయన 3 రోజుల క్రితం ప్రకారం వచ్చే జనవరి 1 వ తేదీన న్యూ ఢిల్లీ సమితి అదనార్థాన జరగనున్న వాణిజ్యం, అభివృద్ధి సమితి మహా సభకు ప్రారంభోత్సవం చేయవలసి వుంది.

ప్రపంచ సంఘం సమావేశం దృష్ట్యా, అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యా ఈ వారంలో తన పర్యటనను రద్దు చేసుకోవడానికి నిర్ణయించుకొన్నట్లు ఇండియాకు ఉథాంట్ తెలియచేశారు.

మార్చి 25వ తేదీన వాణిజ్యం, అభివృద్ధి సమితి మహాసభ ముగియవలసి వున్నది అయితే ఈ సమావేశం ముగిసే లోగా ఉథాంట్ ఇండియా పర్యటన పోవచ్చు.

కేరళ ప్రభుత్వం పట్టణ నిర్వహణలో కానవస్తున్న వివిధ లోపాలను తొలగించడానికి స్థానిక నిర్వహణ సంస్థలను ఏర్పాటు చేయడం దోహదకరం కాగలదని మాజీ మంత్రి ప్రొఫెసర్ జోసెఫ్ మందస్సేరి నూచించినట్లు తిరువేంద్రం వార్త.

తూర్పుగోదావరిజిల్లా పాఠశాల విద్యార్థుల సాంస్కృతికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 27— తూర్పుగోదావరిజిల్లా పరిషత్ ఆధ్వర్యాన కాకినాడలో జరుగుతున్న అంతర్ పాఠశాల చిత్రకళ, సంగీతనృత్యకళాపోటీల సమర్థవంతంగా ఏర్పాటు చేసిన మూడవనాటి పథకం రాజమండ్రి నగర పౌరులు గుర్తుకులలో నిలిచిపోయేలా జిల్లా పరిషత్ అధ్యక్షులు వహించారు.

వాగ్వాదకులుగా, వారి విద్యపట్ల అత్యంతాసక్తి చూపుతున్న జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. టి. పి. కె. సత్యనారాయణరావు శ్రీ బుల్లయ్య ప్రశంసించారు.

శ్రీ సత్యనారాయణరావు పెద్ద పిఠాపురం, 80 ఎకరాల స్థలం అవసరం అంగన్ వాడీ లాంటి నగర కేంద్రంగా ఉన్నదని శ్రీ బుల్లయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కు ఇది గర్వకారణం కాగలదని అయన చెప్పారు.

వాయకులు రాజకీయ రంగములో కొట్టుమిట్టాడుతూ, విద్యార్థులు సమాజ విద్య అవసరంలేనే విధంగా వ్యవహరిస్తున్న తరుణంలో చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు దివ్యశక్తి కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి వలె కలకు సాంస్కృతిక పోటీలను ఏర్పాటుచేయడం సాహసంతో కూడినట్టిదని అయన అన్నారు. ఇందుకువారు అన్ని విధాలా ప్రశంసాపాత్రులని అయనచెప్పారు.

జిల్లా ప్రాథమికవిద్యాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి రిమోటనాటిసభకు అధ్యక్షత వహిస్తూ, రాష్ట్రంలో స్కూల్ విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు జరపడం ప్రప్రథమ కర్తవ్యమని చెప్పారు.

పాకిస్తాన్ తో స్నేహ సంబంధాల అభివృద్ధి

కోసిగిన్ కు ఇచ్చిన విందులో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 25— పాకిస్తాన్ తో స్నేహ సంబంధాలను తిరిగి నెలకొల్పుకొనడానికి వీలుగా సహకారం, సదవగాహనతో వ్యవహరిందడానికి ఇండియా సంసిద్ధంగా వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సోవియెట్ ప్రధాని కోసిగిన్ కు వివరించారు.

ఇండియాలో ఆరు రోజులపాటు పర్యటించే నిమిత్తం నేడిక్కడకు వచ్చిన సోవియెట్ ప్రధాని కోసిగిన్ కు అఖండ స్వాగతం లభించింది.

అయితే ఇందుకు పాకిస్తాన్ సహకారం కూడా ఎంతో అవసరమని ప్రధాని అన్నారు. సోవియట్ ప్రధాని కోసిగిన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి పైవిధంగా అన్నారు.

"ఒక చేతితో చప్పట్లు కొట్టడం సాధ్యం కాదు కదా" అనే సూక్తిని ఈ సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధి వివరించారు.

భద్రతాత్మకమైన "తాష్కెంట్ ప్రకటన" రూపొందించిన ముఖ్య వ్యక్తిగా సోవియెట్ ప్రధాని కోసిగిన్ ను శ్రీమతి గాంధి అభివర్ణించారు.

పాకిస్తాన్ తో స్నేహ సంబంధాలను పునరుద్ధరించుకొనాలని ఇండియా అభిలషిస్తున్నట్లు ఎప్పటి చెప్పారు.

ప్రధాని శ్రీమతి గాంధి హిందీలో ప్రసంగించారు. వియత్నాం, ఆఫ్రో ఆసియా సమస్యలను గురించి క్లుప్తంగా తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి ప్రస్తావించారు.

వియత్నాం సమస్య పరిష్కారానికి వీలుగా శాంతి సంప్రతింపులకు బాంబుల దాడిని విరమించవలసినదిగా అమెరికాకు ఇది చాలా అవసరమని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

ఐక్యరాజ్య సమితి కృషివల్ల పశ్చిమ ఆసియా సమస్య పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

ఇండో - సోవియెట్ మైత్రి

ఇండియా, సోవియెట్ దేశాల మైత్రి, సహకారం ఎల్లప్పుడూ ప్రపంచంలో శాంతి సాధనకు దోహదం చేయాలని ప్రధాని అన్నారు.

సోవియెట్ యూనియన్, ఇండియాల ఆర్థిక సంబంధాలను గురించి శ్రీమతి తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి వివరించారు. ఉభయదేశాలమధ్య ఆర్థిక సహకారం, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలలో కొత్త దశను సృష్టించినట్లు ఆమె పేర్కొన్నారు.

నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ వచ్చిన వెంటనే సోవియెట్ ప్రధాని కోసిగిన్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ఆమె కార్యాలయంలో కలుసుకొని 20 నిమిషాల పేపు చర్చలు జరిపారు.

ఉభయ దేశాల నాయకుల మధ్య కలివారం మధ్యాహ్నం రాజకీయ విషయాలపై సంభాషణలు జరుగుతాయి.

రాష్ట్రపతితో సోవియెట్ ప్రధాని చర్చలు

సోవియెట్ ప్రధాని కోసిగిన్ నేటి సాయంత్రం రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ను కలుసుకున్నారు.

గుంటూరు - తెనాలి, రేపల్లె బ్రాంచిలైనులో రైళ్ల రద్దు

హిందీ వ్యతిరేక ప్రదర్శనల దృష్ట్యా అధికారుల చర్య

తెనాలి, జనవరి 25— రేపల్లెలో హిందీకి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుగుతున్న దృష్ట్యా గుంటూరు, తెనాలి, రేపల్లె బ్రాంచి లైనులో అన్ని రైళ్ళ రాకపోకలను నేటి మధ్యాహ్నం 2-30 గంటల నుంచి రద్దు చేశారు. తిరిగి ఉత్తర్వు చేసేంతవరకు రైళ్ళ రాకపోకలను రద్దుచేయడం జరిగింది.

హిందీ వ్యతిరేక ప్రదర్శకులు రేపల్లెలో సిగ్నలు పరికరాలను ధ్వంసం చేశారని, తెలుస్తున్నది.

భీమవరంలో రైళ్ళ ఆపివేత

భీమవరం, జనవరి 27— అధికార భాషల బిల్లుపట్ల నిరసనగా పట్టణంలోని కాలేజీలతోసహా అన్ని విద్యా సంస్థల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. నేటి ఉదయం రెండు వేలమంది విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపుగా రైల్వే స్టేషనుకు వెళ్ళారు. సర్కారీ ఎక్స్ ప్రెస్ ను గంటకు పైగా నిలిపివేశారు. బోగీలపై వున్న హిందీ అక్షరాలను చెరిపివేశారు. రైలు పెట్టెలపై హిందీ వ్యతిరేక నినాదాలు వ్రాసిన సిమెంటు ప్రదర్శకులు రైలును కదలడానికి అనుమతించారు.

తరువాత వారు ఒక గుడ్స్ రైలును గంటసేపు నిలిపి వేశారు.

తూర్పుగోదావరిజిల్లా పాఠశాల విద్యార్థుల సాంస్కృతికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 27— తూర్పుగోదావరిజిల్లా పరిషత్ ఆధ్వర్యాన కాకినాడలో జరుగుతున్న అంతర్ పాఠశాల చిత్రకళ, సంగీతనృత్యకళాపోటీల సమర్థవంతంగా ఏర్పాటు చేసిన మూడవనాటి పథకం రాజమండ్రి నగర పౌరులు గుర్తుకులలో నిలిచిపోయేలా జిల్లా పరిషత్ అధ్యక్షులు వహించారు.

వాగ్వాదకులుగా, వారి విద్యపట్ల అత్యంతాసక్తి చూపుతున్న జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. టి. పి. కె. సత్యనారాయణరావు శ్రీ బుల్లయ్య ప్రశంసించారు.

శ్రీ సత్యనారాయణరావు పెద్ద పిఠాపురం, 80 ఎకరాల స్థలం అవసరం అంగన్ వాడీ లాంటి నగర కేంద్రంగా ఉన్నదని శ్రీ బుల్లయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కు ఇది గర్వకారణం కాగలదని అయన చెప్పారు.

వాయకులు రాజకీయ రంగములో కొట్టుమిట్టాడుతూ, విద్యార్థులు సమాజ విద్య అవసరంలేనే విధంగా వ్యవహరిస్తున్న తరుణంలో చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు దివ్యశక్తి కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి వలె కలకు సాంస్కృతిక పోటీలను ఏర్పాటుచేయడం సాహసంతో కూడినట్టిదని అయన అన్నారు. ఇందుకువారు అన్ని విధాలా ప్రశంసాపాత్రులని అయనచెప్పారు.

జిల్లా ప్రాథమికవిద్యాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి రిమోటనాటిసభకు అధ్యక్షత వహిస్తూ, రాష్ట్రంలో స్కూల్ విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు జరపడం ప్రప్రథమ కర్తవ్యమని చెప్పారు.

రిపబ్లిక్ డే అవార్డులు

మామిడిపూడి వెంకటరంగయ్య, చలపతిరావుగార్లకు పద్మభూషణ్

-అక్కినేని, ఎన్. టి. ఆర్. గార్లకు పద్మశ్రీ

న్యూఢిల్లీ, జనవరి 27— వివిధ జీవన రంగాలలో నిరుపమాన సేవలొనరించిన ప్రముఖులకు ఈ సంవత్సరం మొత్తం 77 రిపబ్లిక్ అవార్డులు లభించాయి. వారిలో అయిదుగురు పద్మ విభూషణ్, 28 మంది పద్మభూషణ్, 44 మంది పద్మ శ్రీలు పురస్కారాలు పొందారు.

పద్మ భూషణ్ బిరుదులో సత్కారం పొందిన ప్రముఖులలో ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య, ప్రసిద్ధ పత్రికా రచయిత శ్రీ మానుకొండ చలపతిరావు వున్నారు.

పద్మశ్రీ లభించినవారిలో ప్రఖ్యాత ఫిలిం నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ ఎన్. టి. రామారావు కలరు.

పద్మ పురస్కారాలు పొందినవారిలో ప్రసిద్ధ రాజకీయజ్ఞులు, దేశంలో పనిచేస్తున్న శాస్త్రవేత్త, మాజీ చీఫ్ ఎలెక్షన్ కమిషనరు వున్నారు.

ఇతర బహుమాన గ్రహీతలలో ఒక అధ్యాపకుడు, సంగీత విద్వాంసులు, సంఘ సేవా పరాయణుడు, సంస్కృతభాషా పండితులు, న్యాయవాదులు, కవులు రచయితలు, శాస్త్రజ్ఞులు, ఒక డాక్టర్, ఒక ఫ్రెడ్ యూనియన్ నాయకుడు వున్నారు.

అయిదుగురు ఫిలిం నటి నటులు పద్మశ్రీ అవార్డును పొందారు కాగా, అయిదుగురు స్త్రీలకు ఈ సంవత్సరం అవార్డులు లభించగా, వారిలో ఇద్దరికి ఘంటసాలగా ఒక్కరికి మాత్రమే పద్మభూషణ్, తక్కిన వారికి పద్మశ్రీ సిద్ధించాయి.

డాక్టర్ ఎం. ఎస్. అణేకు పద్మ విభూషణ్

ప్రఖ్యాత రాజనీతిజ్ఞులు డాక్టర్ ఎం. ఎస్. అణే ఉత్తరియ జాతీయోన్నత బిరుదమైన పద్మ విభూషణ్ చే అలంకృతులైనారు.

మరిగిలిన ఇద్దరు వీరు: రైల్వే బోర్డు మాజీ చైర్మన్ శ్రీ కృపాల్ సింగ్, మాజీ చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం. కేంద్రప్రభుత్వం గౌరవగణాంక సలహాదారు ప్రొఫెసర్ పి. సి. మహాలనోబిస్, అమెరికాలో భగోళశాస్త్ర ఎమెరిటస్ గా వున్న డాక్టర్ సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్.

శ్రీమతి మేరీ క్లబ్ వాలా సంఘ సేవా పరాయణురాలుగా చేసిన సేవలకు తగిన జాతి ప్రశంసలను పొందారు. ఆమె పద్మభూషణ్ బిరుదును పొందారు. ఇప్పటికి పదమూడేండ్లక్రితం ఆమె పద్మశ్రీని గడించారు. ఈ సంవత్సరం పద్మభూషణ్ అవార్డును పొందిన మహిళ ఈమె ఒక్కరే.

ప్రసంగ పాఠాలు చెప్పిన సంగీత విద్వాంసుడు శ్రీ విస్మిల్లా ఖాన్ తరిగి పద్మభూషణ్ బిరుదు తో జాతిమన్ననలను పొందారు. 1961 లో అయన పద్మశ్రీ గడించారు.

మద్రాసు, న్యూఢిల్లీ, ఒరిస్సాల నుంచి ముగ్గురు అర్హులినులు పద్మభూషణ్ బహూకృతులైనారు. వారిలో "నవ భారత్ హెరాల్డ్" పత్రికా సంపాదకుడు శ్రీ ఎం. చలపతిరావు ఒకరు.

మిగిలిన ఇద్దరు అర్హులినులు కూడా పద్మశ్రీ బిరుదభూషణులైనారు: శ్రీ టి. ఎం. పాటిల్, సంఘసేవా కర్తలు, మహారాష్ట్ర. శ్రీ కేదారి మోహపాత్ర బెంగాలీ.

ఇద్దరు సంస్కృత భాషా కోవిదులు శ్రీ ఎస్. డి. సతలేకర్ (గుజరాతీ), ఆచార్య విశ్వేశ్వరుడు (ఎంబాడ్) పద్మభూషణ్ పొందారు

మలయాళం కవి శంకరకురుప్ (కేరళ), పద్మభూషణ్. మైసూరుకు చెందిన మరొక కవి డాక్టర్ ఆర్. పింపాడి పద్మశ్రీ పొందారు.

ఈ మేడాది జాతిమన్ననలను పొందిన ఏకైక అధ్యాపకుడు ఆచార్య. మామిడిపూడి వెంకటరంగయ్య. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఈయన పద్మభూషణ్ చే సన్మానితులైనారు.

మైసూరు నేత్ర శస్త్రచికిత్స నిష్ణాతుడు డాక్టర్ ఎం. సి. మోడి పద్మభూషణ్ ను పొందారు.

ఎల్ఐసి ఫెడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. ఆర్. దామోదర్ పద్మభూషణ్ బహూకృతులైనారు.

ఈ సంవత్సరం నూతన బిరుదాంకితులైన అయిదుగురు స్త్రీలలో నిల్గురు పద్మభూషణ్ ను, ఒకరు పద్మశ్రీని పొందారు. ఇద్దరు అణుశాస్త్రజ్ఞుడు డాక్టర్ బ్రహ్మప్రకాశ్, డాక్టర్ ఎం. ఆర్. జోషి పద్మభూషణ్ ను పొందారు. మిగిలినవారి పేర్లు డాక్టర్ ఎల్లు లాలీ భట్నాగర్, డాక్టర్ జి. ఎస్. రే, అయిదవ శాస్త్రవేత్త డాక్టర్ రామా రామన్ను పద్మశ్రీని గడించారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిరుదులను పొందిన అయిదుగురు ప్రఖ్యాత రచయితలలో కాశ్మీరుకు చెందిన అఖ్తార్ మొహియుద్దీన్ ఒకరు. ఈయన పద్మశ్రీ పొందారు.

పద్మశ్రీలభించిన ఏడింకతగాళ్ళు వీరు: శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ ఎన్. టి రామారావు, (ఆంధ్ర ప్రదేశ్), మణిలిదత్, (ఉత్తర ఖోపే, పైజయంతిమాల (మహారాష్ట్ర).

ఇద్దరు పారిశ్రామిక వేత్తలు శ్రీ జి. ఎం. పాటిల్ (పటేల్ ప్రపంచం) విద్యాలయాలకు పరవనగా పరి హెచ్. పి. మోడి. పరి ఎస్. ఆర్. సర్కారీ కూడా రాజీనామా చేశారు.

తరువాత అయిన సింహళంలో ఇండియా హైకమిషనరుగా కొంతకాలం వున్నారు.

1948 నుంచి 1952 వరకు బీహార్ గవర్నరుగా ఎన్నికైనారు. అస్వస్థత కారణంగా బీహార్ గవర్నరు పదవికి అయిన రాజీనామా చేశారు. రెండు సంవత్సరాలపాటు అయిన అస్వస్థతతో బాధపడ్డారు. అదే దశలో తిలక్ జీవిత చరిత్రను సంస్కృతంలో వ్రాశారు.

1953 లో ప్రత్యేక సందర్భ రాష్ట్రం కోసం ఉద్యమం సాగించారు 1959 లో లోక్ సభకు ఎన్నికయ్యారు 1967లో తిరిగి పోటీచేసి ఓడిపోయారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంతాపం

డాక్టర్ అణే మృతికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ సంతాపం ప్రకటించారు.

తన అభిప్రాయాలను వ్యక్తపరచడంలో డాక్టర్ అణే ఎవరూ వెనుకాడలేదని ఏటికి ఎదురీదే తత్వంగలవారని అయిన పేర్కొన్నారు.

ఎత్తైన వెంగాలీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ వేదాంత ప్రకటన చేస్తూ "వారాడ అణే మృతి దేశానికి తీవ్ర నష్టం" అని అన్నారు. తనకు వ్యక్తిగతంగా నష్టం సంభవించిందని అయిన అన్నారు.

ప్రధాని జోహార్లు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి డాక్టర్ అణే మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ, దేశం గొప్ప దేశభక్తుని కోల్పోయినదని అన్నారు.

ఆధునిక యుగానికి తిలక్ నాటి కాలానికి సేతువు వారిది వంటివారు డాక్టర్ అణే అని ఆమె అన్నారు.

కోడాడులో మహిళా మండలికి భవనం

పంచాయతీచే గ్రాంటు

కోడాడ, జనవరి 27— పంచాయతీ సమితి నాయి పంచాల సమావేశాలు ప్రెసిడెంటు శ్రీ పైతేంద్రరెడ్డి అధ్యక్షతన మొన్న రెండు రోజులపాటు జరిగాయి.

భూమి తనఖా బ్యాంకుద్వారా దీర్ఘకాలపు అప్పులపథకం కింద వ్యవసాయపు పనుల త్వరితం కొరకు రు. 7500 లను వసూలు చేయుటకు పత్యులు తీర్మానించారు.

కోడాడు పంచాయతి బడ్జెట్లో గ్రామ మహిళామండలి భవన నిర్మాణానికి రు 1500 లు గ్రాంటు మంజూరు చేసినందుకు పత్యులు హర్షం వెలిబుచ్చారు.

పి. డి. పథకంలో వ్యవసాయం, నీటి పోషణలకు రు 3500 లు, పాఠశాల భవన నిర్మాణాలకు రు 4100 లు కేటాయించారు. సమితి సిబ్బంది ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్య క్రమం వివరాలను పత్యులు కూలంకషంగా సమీక్షించారు.

కంబోడియాలో అంతర్యుద్ధం

కమ్యూనిస్టులు ప్రారంభించారని ప్రిన్స్ సిహనౌక్ వెల్లడి

బాంకాక్, జనవరి 27— తన కంబోడియాలో పి బాంబాన్ ప్రాంతంలో కమ్యూనిస్టులు అంతర్యుద్ధాన్ని ప్రారంభించారని కంబోడియా అధినేత ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ నేడు తెలిపారు.

బాంబాన్ రాష్ట్రంలో తమ ప్రభుత్వం కొత్త ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని సిహనౌక్ పత్రికలవారికి వివరించారు. గత ఆరు నెలలనుంచి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు పద్దుపణిగి వున్నారు.

హైదరాబాద్ లో పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, జనవరి 27— డిగ్రీ కోర్సులో డిప్లొమా హోల్డర్లకు ప్రవేశం కల్పించాలని కోరుతూ గత 11 రోజుల నుంచి సమ్మె చేస్తున్న నగరంలోని రెండు పాలిటెక్నిక్ ల విద్యార్థులు నేడు కూడా తమ సమ్మెను కొనసాగించారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎదుట విద్యార్థులు బృందాలు వారీగా నిరసనదీక్ష చేస్తున్నారు.

"పద్మ విభూషణ్" శ్రీ అణే నిర్యాణం

హృద్రోగంతో శుక్రవారం నాడు బొంబాయిలో కన్నుమూత

గొప్ప దేశభక్తుని కోల్పోయామని ప్రధాని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభృతుల సంతాపం

బొంబాయి, జనవరి 27— ప్రముఖ విదర్భ నాయకులు, బీహార్ మాజీ గవర్నరు డాక్టర్ ఎం. ఎస్. అణే నిన్న సాయంత్రం అయిదు గంటలకు ఇక్కడ మరణించారు.

అయనను నిన్న ఉదయం అస్వస్థతలో చేర్చారు. అయన హృద్రోగంతో బాధపడుతున్నారు. నిన్న మధ్యాహ్నం 3-30 గంటలకు ఎడిస్తితి విషమించింది.

డాక్టర్ ఎం. ఎస్. అణేకు నిన్ననే పద్మ విభూషణ్ బిరుదును ప్రదానం జేశారు. అయన వయస్సు 88 సంవత్సరాలు.

డాక్టర్ అణే మొన్న సోమవారంనాడు నాగపూర్ నుంచి బొంబాయివచ్చారు. అయిన పెద కుమారుడు పారిశ్రామిక న్యాయస్థానం జడ్జి శ్రీ డి. ఎం. అణే గృహంలో వున్నారు.

కడచిన మూడు రోజులుగా అణే దగ్గు, జలుబుతో బాధ పడుతున్నారు.

డాక్టర్ అణేను మహారాష్ట్ర ప్రజలు ప్రేమపూర్వకంగా లోక నాయక్ అనే అని పిలుస్తారు. అయన 1880 అగస్టు 29 వ తేదిన జన్మించారు.

విద్యాధ్యాయం అంతరం డాక్టర్ అణే వ్యాయవాది వృత్తిని స్వీకరించారు. లోక మాన్య తిలక్ సహచరుడు.

1921 నుంచి 1930 వరకు బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నారు. 1924-25 లో మరు, 1931-34వరకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులుగా వున్నారు.

1936లో అయనను మహాత్మా గాంధి కాంగ్రెసు అధ్యక్షులుగా నామినే. చేశారు.

1924లో కేంద్ర శాసనసభకు ఎన్నికయారు. మూడు పర్యాయాలు అయిన తిరిగి కేంద్ర శాసనసభకు ఎన్నికయారు. పండిట్ మదన్ మోహన్ మాలవ్యా స్థాపించిన కాంగ్రెసు సమనలిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా వున్నారు.

1941 లో బొంబాయి కార్పొరేటర్ సభ్యులుగా చేరారు. సభానాయకులుగా కూడా వ్యవహరించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంలో బ్రిటిషు ప్రభుత్వం అవలంబించిన నిర్బంధ చర్యలను అయిన సమర్థించవలసి వచ్చింది.

1943లో మహాత్మాగాంధి నిరశన వ్రతం ప్రారంభించినప్పుడు వైస్రాయి కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అయనతో పాటు బ్రిటిష్ ప్రభుత్వం విధానాలకు నిరసనగా పరి హెచ్. పి. మోడి. పరి ఎస్. ఆర్. సర్కారీ కూడా రాజీనామా చేశారు.

తరువాత అయిన సింహళంలో ఇండియా హైకమిషనరుగా కొంతకాలం వున్నారు.

1948 నుంచి 1952 వరకు బీహార్ గవర్నరుగా ఎన్నికైనారు. అస్వస్థత కారణంగా బీహార్ గవర్నరు పదవికి అయిన రాజీనామా చేశారు. రెండు సంవత్సరాలపాటు అయిన అస్వస్థతతో బాధపడ్డారు. అదే దశలో తిలక్ జీవిత చరిత్రను సంస్కృతంలో వ్రాశారు.

1953 లో ప్రత్యేక సందర్భ రాష్ట్రం కోసం ఉద్యమం సాగించారు 1959 లో లోక్ సభకు ఎన్నికయ్యారు 1967లో తిరిగి పోటీచేసి ఓడిపోయారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంతాపం

డాక్టర్ అణే మృతికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ సంతాపం ప్రకటించారు.

తన అభిప్రాయాలను వ్యక్తపరచడంలో డాక్టర్ అణే ఎవరూ వెనుకాడలేదని ఏటికి ఎదురీదే తత్వంగలవారని అయిన పేర్కొన్నారు.

ఎత్తైన వెంగాలీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ వేదాంత ప్రకటన చేస్తూ "వారాడ అణే మృతి దేశానికి తీవ్ర నష్టం" అని అన్నారు. తనకు వ్యక్తిగతంగా నష్టం సంభవించిందని అయిన అన్నారు.

ప్రధాని జోహార్లు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి డాక్టర్ అణే మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ, దేశం గొప్ప దేశభక్తుని కోల్పోయినదని అన్నారు.

ఆధునిక యుగానికి తిలక్ నాటి కాలానికి సేతువు వారిది వంటివారు డాక్టర్ అణే అని ఆమె అన్నారు.

పాక్లో సంఘటనపై చర్చకు భద్రతా సంఘం అంగీకారం

నౌకా సిబ్బందిని యుద్ధ నేర

సిడ్నీ క్రికెట్ టెస్టు

317 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్

రెండవరోజు ఆటముగిసేసరికి ఇండియాచే ఆరు వికెట్లు నష్టానికి 196 పరుగులు

సిడ్నీ, జనవరి 27—

ఇండియా, ఆస్ట్రేలియాల మధ్య ఇక్కడ జరుగుతున్న నాలవ క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సులో 317 పరుగులుతీసి అంతా ఔటయ్యారు.

లంచ్ విరామ సమయానికి ముందు మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టు నేడు ఆట ముగిసే సరికి 196 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయింది.

భోజన విరామ సమయానికి 15 నిమిషాలకు ముందుగా ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు ముగిసింది. వార్దర్స్ 94 పరుగులు చేసి ఔట కాలేదు.

ఇండియా మొదటి ఇన్నింగ్స్ ఇంజనీర్ ఆటను ప్రారంభించాడు. స్కోరు 56 పరుగులు వుండగా వార్దర్స్ బౌలింగ్‌లో దావల్ ఐంతి పట్టుకొనగా ఇంజనీర్ 17 పరుగులే చేసి ఔటయ్యాడు.

ఆ తర్వాత వాడేకర్ బ్యాటింగ్ ప్రారంభించాడు. అతడి ఆటకు గ్రీవస్ బౌలింగ్‌లో 78 పరుగులకు ఔటయ్యాడు

ప్రిన్సెస్‌లో జరిగిన మూడవ టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులు చేసిన జయసింహా ఇవాళ సింప్సన్ బౌలింగ్‌లో ఒక్క పరుగుకూడా చేయకుండా ఔటయ్యాడు. నడీకర్ణికూడా స్కోరుచేయకుండానే ఔటయ్యాడు.

ఆటముగిసే సరికి వజీరీ 14, ప్రసన్న 2 పరుగులతో బ్యాట్ చేస్తున్నారు.

మొదటి రోజు ఆట వివరాలు

నిన్న ఇక్కడ వాల్లవ టెస్టు ప్రారంభమవడానికి ముందు కెప్టెన్ వజీరీ నవదీప్ టాస్ గెలుచుకొని బ్యాట్ చేయవలసిందిగా ఆస్ట్రేలియాను కోరాడు.

ఆస్ట్రేలియా తరపున కెప్టెన్ బిల్ లారీ, బాబ్ కౌపర్‌లు బ్యాటింగ్ ప్రారంభించి వికెట్ నష్టపోకుండా 61 పరుగులు చేశారు. అత్యధిక కౌపర్ అతడి ఆటలో బౌలింగ్‌కు 38 పరుగులకు ఔటయ్యాడు.

లారీ, క్లీవ్‌లాండ్ కలసి మరో 75 పరుగులు చేసిన తర్వాత ప్రసన్న బౌలింగ్‌లో ఇంజనీర్ ఐంతి పట్టుకొనడంతో 86 పరుగులకు లారీ ఔటయ్యాడు.

ఆస్ట్రేలియా జట్టులో యువకుడైన క్లీవ్‌లాండ్, డబ్బీ వార్దర్సలు మూడవ వికెట్ స్టాండ్‌లో 88 పరుగులు చేశారు. వే డబ్బీ బౌలింగ్‌లో క్లీవ్‌లాండ్ 72 పరుగులకు ఔటయ్యాడు.

అంటే టీ విరామ సమయానికి ఆస్ట్రేలియా జట్టు మూడు వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది.

ఆ తర్వాత కొద్దిసేపట్లోనే ఆస్ట్రేలియా మరో మూడు వికెట్లను కోల్పోయింది. తగిన వెలుతురు లేనందువల్ల 54 నిమిషాలు ముందుగానే ఆట నిలిపివేశారు. ఆస్ట్రేలియా మొదటి 44 నిమిషాలలో మరో 60 పరుగులు చేసింది.

నిన్న ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా ఆరు వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది.

ఆ తర్వాత నేడు ఆట ప్రారంభించి, భోజన విరామ సమయానికి 18 నిమిషాలు ముందుగానే చివరి నాల్గు వికెట్లు కోల్పోయింది.

నేడు మూర్తి బౌలింగ్‌లో బార్క్లన్ నాల్గు పరుగులు, కుల్కర్ణి బౌలింగ్‌లో గ్రీవస్ 11 పరుగులకు, కులకర్ణి బౌలింగ్‌లో వెహాక్ 1 పరుగుకు ఔటయ్యారు. ప్రసన్న బౌలింగ్‌లో, గ్రీవస్ 14 పరుగులకు ఎల్.బి.డబ్ల్యు అయ్యాడు.

వార్దర్స్ 94 పరుగులు చేసి ఔట కాలేదు.

భారతీయ బౌలర్స్‌లో ప్రసన్న మూడు వికెట్లు, లారీ, జోసన్, గ్రీవస్‌లు ఒక్కొక్కటి గొట్టారు. ఇంజనీర్ రెండు, బేడీ రెండు వికెట్ల నష్టపరచగా మూర్తి, అండ్రూలు చెరి ఒక వికెట్టు నష్టపరిచారు. దావల్ రన్ అవుట్ అయ్యాడు.

స్కోరు వివరాలు:

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్: లారీ 66 కౌపర్ 32, క్లీవ్‌లాండ్ 72, వార్దర్స్ (నాటౌట్) 94 జోసన్ 7, సింప్సన్ 7, డబ్బీ 0, బార్క్లన్ 4 గ్రీవస్ 11, హాక్ 1, గ్రీవస్ 14, ఎక్స్‌ట్రాలు 9 మొత్తం 317 వికెట్ల పతనం: 1.61, 2.136, 3.219 4.223 5.239 6.242, 7.258, 8.265 9.277.

బౌలింగ్ వివరణ: కులకర్ణి 17-0-73-2 మూర్తి 11-1-64-1, అండ్రూ 15-1-58-1 ఎం. ఎల్. జయసింహా 2-0-9-0. బి. ఎస్. బేడీ 21-4-42-2. ప్రసన్న 19-6-5-62-3.

ఇండియా మొదటి ఇన్నింగ్స్: ఇంజనీర్ 17, అండ్రూ ఆలీ 78, వాడేకర్ 49, మూర్తి 29, వజీరీ (బ్యాటింగ్) 14, జయసింహా 0, నడీకర్ణి 0, ప్రసన్న (బ్యాటింగ్) 4 ఎక్స్‌ట్రాలు 5.

ఆరు వికెట్ల నష్టానికి 196 పరుగులు. వికెట్ల పతనం: 1.56. 2.111, 3.178, 4.178, 5.184, 6.184.



రామచంద్రపురం పురపాలక సంఘం చేసిన పౌర సన్మానానికి సమాధానమిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

ప్రత్యేక కర్షణలతో వైభవంగా ఆంధ్ర రాజధానిలో రిపబ్లిక్ ఉత్సవం

ఉత్తేజపూరితంగా నగర వీధులలో పెరేడ్

హైదరాబాద్, జనవరి 27 —

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో నిన్న ఆకర్షణీయమైన పెక్కు ప్రత్యేక కార్యక్రమాలతో రిపబ్లిక్ దినోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

హైదరాబాద్ ముఖ్య రాజమార్గాల గుండా కన్నులపండువుగా పెరేడ్. ఊరేగింపు జరిగడం గమనార్హమైన విషయం. పెరేడ్ ప్రారంభమయిన తర్వాత పెరియోటిస్, అసెంబ్లీ భవనాలను, ఎలిక్ గార్డెన్స్ గేట్లను ఉదా వాలను రంగురంగుల విద్యుద్దీపమాలికలతో శోభాయమానంగా అలంకరించి, ప్రజలను రంజింపజేయడం మరొక ముఖ్యాంశం.

పెరేడ్‌లో పైనిక వందనం స్వీకరించిన నివృత్త గవర్నర్ పంచదాయసిద్ధమైన ప్రసంగం చేయకపోవడం ఈ వత్సరపు ఉత్సవాలలో మరొక ముఖ్యమైన మార్పు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో హైదరాబాద్‌లో పూర్వాంధ్రంపై ప్రభావం గా, అత్యంత రమ్యంగా జరిగిన పెరేడ్ చూచి ఆనందించారాల ప్రజలు అనందాబ్ధిలో మునిగు లైనారు.

ఇంతకుముందు జాతీయ పర్వదినాల సందర్భంలో సైనిక విన్యాసాలు నిర్వహించడం పరిపాటి. గారిజన్ పెరేడ్ గ్రౌండ్‌లో జరుగుతూ వుండేవి. ఆంధ్ర ప్రాంతం సైనికాధికారి బ్రిగేడియర్ ఫెరేరా చేసిన సూచన ననుసరించి ఈసారి ఉత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సంవత్సర ప్రత్యేకంగా నగరముఖ్య రాజమార్గాలగుండా పెరేడ్ మార్చ్ పాస్టు నిర్వహించారు. అపరిమితమైన ప్రజా సందోహం దాన్ని తిలకించి ఆనందసాగరంలో మిన్నుమోంది.

సుశిక్షితమైన ఎలిక్ గార్డెన్స్ ముఖ్యద్వారం ముందు అత్యంత రమణీయమైన సుశిక్షిత ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్మితమైన వేదికపై కల్పించి, మూడు మైళ్ళ పొడవున పెరేడ్ జరుగుచుండగా గవర్నరు శ్రీ పద్మనాభయ్యకు సైనిక వందనాన్ని స్వీకరించడం ప్రతి ప్రేక్షకుని ముగ్ధుని కావించింది.

అశ్వదళమైన పెరేడ్‌లో ఆర్టిలరీ, ఫీల్డ్ బ్యాటరీ, హెవీ మోర్టార్ బ్యాటరీ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీ దళాలు, పెక్కు పదాతి దళాలు, పోలీసు, ఎన్.సి.సి, హోంగార్డు, సైరీ బిగేడ్ దళాలు పాల్గొన్నవి.

పెరేడ్ వందనసమర్పణ కేంద్రానికి వచ్చే ముందు ప్రత్యేకోత్సవంలో విజయ మాల సేవలకు లభించిన పోలీసు ఎతా లను అయిదుగురు పోలీసు అధికారులకు గవర్నర్ బహూకరించారు.

గాంధి భవన్‌లో

గాంధిభవన్‌లో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం జాతీయ పతాకావిష్కరణ కావించారు.

ఇంటర్నేషనల్‌లో విద్యార్థులకు, అధ్యాపకులకు, ఎల్లిక్ ఎయిడెడ్ భవనాలు, పిఠికాకూటముల సమేతంగా వందలాది ఇతర ప్రదేశాలలో త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు.

పతాకోత్సవాల అనంతరం బడిపిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు.

రాత్రి సమయంలో పబ్లిక్ భవనాలను శోభాయమానంగా విద్యుల్లతలతో అలంకరించారు.

జిల్లా కేంద్రాలలో కూడా ఉత్సాహంగా రిపబ్లిక్ వేడుకలు జరిగాయి. కలెక్టర్లు పతాకావిష్కరణ కావించి, గౌరవ వందనం స్వీకరించారు.

గవర్నర్ సందేశం

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో గవర్నరు శ్రీ పట్టం భాషపిళ్ళై నిన్న రాత్రి రేడియోద్వారా ప్రజలకు సందేశమిస్తూ మనం గతంలో సాధించిన విజయాలను సమీక్షించి, సుఖవంతమైన, సౌభాగ్యవంతమైన నవభారత నిర్మాణ మహా తపఃకృషి పునరంకితంకావడానికి ఇది తగిన సమయమని ఉద్బోధించారు.

దేశరక్షణకు క్లిష్టతకను మనం ఎదుర్కొంటున్నామని, ప్రజలు తమ విధులను చిత్తశుద్ధి పూర్వకంగా నిర్వర్తించడం ద్వారా దేశాన్ని పటిష్టపరచేయాలని ఆయన హెచ్చరించారు.

కలకత్తాలో చెదురు మదురు సంఘర్షణలు

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో

కలకత్తా, జనవరి 27— ఉత్తర కలకత్తాలో కూడని ప్రాంతంలో వాణసందా ప్రేలుడు పదార్థాలతో పోలీసు పద్దెనిమిది కార్లు, ఒక బస్సు పోలీసు వెంకన్నపూజకు నిర్వహించాయి.

శ్రీ ముదిలి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ బొటా కొండలరావు అహ్మద్ ఖాన్ సేవాదళం తరపున బాల బాలికలకు ఎండు, మిఠాయిలు పంచిపెట్టారు.

సేవాదళ కార్యాలయంవద్ద శ్రీ పిల్లా వెంకటరత్నం కన్ పతాకావిష్కరణ చేశారు.

శ్రీముదిలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది.

శ్రీయుతులు శిరివురపు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పొలిత్సు, పిల్లా వెంకటరత్నం, వీరంరాజు మల్లారావు, కర్రి వెంకటేశ్వరరావు, దత్తుల పల్లా వెంకటరమణయ్య పాల్గొనగా ఎళ్ళుటలు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు.

శ్రీ దామోదరి సంజీవయ్య యువజన కాంగ్రెసు సేవాదళం అధ్యక్షుని సేవాదళం కార్యాలయంపై శ్రీ పైడిపాట సింహాచలం పతాకావిష్కరణ చేశారు.

బావాజీ పేగహోవికి పూజ జరిపారు. శ్రీ ఉట్ల తనికారావు, శ్రీ పువ్వాల నాగభూషణ త్రివంగించారు.

బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

పట్టణ ఆర్. ఎ. ఎం. ఎమెచ్యూరి పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఏహెచ్ రోజీమేరి పతాకావిష్కరణ చేశారు. బాల బాలికలకు తిమ్మరాండారాలు పంచిపెట్టారు.

విజయవాడలో రిపబ్లిక్ దినోత్సవం

విజయవాడ, జనవరి 27 — రిపబ్లిక్ దినోత్సవం పట్టణంలో పలుచోట్ల వేడుకగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపైన, ప్రజా సంస్థలపైన జాతీయ పతాకా విష్కరణలరిపి అధికారులు అనధికారులు వందన స్వీకారం చేశారు.

పట్టణంలో పలు పేర సంస్థలు, పేరా దళాలు అయా కార్యాలయాల ప్రాంగణాలలో సమావేశాలు జరిపి, జాతీయ వాయికుల ధ్యాయ దీక్షలకు పూజలు సలిపి, పుష్పమాలలు, సమర్పించి హారతులు అందించారు.

భగత్‌సింగ్ సేవా దళం

భగత్‌సింగ్ సేవాదళం ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవం, వైభవంగా జరిగింది.

సేవాదళం అధ్యక్షులు శ్రీ నూలరామారావు కార్యాలయంపై ఉదయం జాతీయ పతాకావిష్కరణ జరిపారు.

శ్రీ కె. సీతారాజు, శ్రీ టి. దర్గారావు బాల బాలికలకు మిఠాయి, పలాలు పంచిపెట్టారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో మందు గుండు సామగ్రిని పేలిగించారు.

శ్రీ కొలికెటి హనుమయ్య అధ్యక్షతన జరిగిన సభలో జరిగినది.

శ్రీయుతులు దిగవాయి సుబ్బరామయ్య, డి. రాజారావు ఎస్. పి. మల్లికార్జునరావు, ఎం. పి. దాసి, ఎ. శ్రీరాములు ఎళ్ళుటలు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు.

కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

లాల్ బహదూర్ కాంగ్రెసు సేవాదళం

లాల్‌బహదూర్ సేవాదళం అధ్యర్యాన కాశీశ్వరరావు మార్కెట్‌వద్ద గాంధీజీ విగ్రహానికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. శ్రీ పోతిన వెంకన్నపూజకు నిర్వహించాయి.

శ్రీ ముదిలి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ బొటా కొండలరావు అహ్మద్ ఖాన్ సేవాదళం తరపున బాల బాలికలకు ఎండు, మిఠాయిలు పంచిపెట్టారు.

సేవాదళ కార్యాలయంవద్ద శ్రీ పిల్లా వెంకటరత్నం కన్ పతాకావిష్కరణ చేశారు.

శ్రీముదిలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది.

శ్రీయుతులు శిరివురపు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పొలిత్సు, పిల్లా వెంకటరత్నం, వీరంరాజు మల్లారావు, కర్రి వెంకటేశ్వరరావు, దత్తుల పల్లా వెంకటరమణయ్య పాల్గొనగా ఎళ్ళుటలు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు.

శ్రీ దామోదరి సంజీవయ్య యువజన కాంగ్రెసు సేవాదళం అధ్యర్యాన సేవాదళం కార్యాలయంపై శ్రీ పైడిపాట సింహాచలం పతాకావిష్కరణ చేశారు.

బావాజీ పేగహోవికి పూజ జరిపారు. శ్రీ ఉట్ల తనికారావు, శ్రీ పువ్వాల నాగభూషణ త్రివంగించారు.

బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

పట్టణ ఆర్. ఎ. ఎం. ఎమెచ్యూరి పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఏహెచ్ రోజీమేరి పతాకావిష్కరణ చేశారు. బాల బాలికలకు తిమ్మరాండారాలు పంచిపెట్టారు.

'పరిపాలనా రంగాన్ని స్వీయ ప్రయోజనాలకు వినియోగిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు'

-కేంద్రమంత్రి రఘురామయ్య హెచ్చరిక

గుంటూరు జనవరి 27—

కుల, మత, కాళ, బంధు వర్గాల, స్వీయ ప్రయోజనాలకు పరిపాలనా రంగాన్ని దుర్వినియోగంచేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని మొన్న ఇక్కడ కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య హెచ్చరించారు.

గుంటూరు అగ్రహారంలో శ్రీ నృసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గౌరవార్థం పట్టణ కాంగ్రెసు కమిటీ అభినందన సభ జరిగింది. అల్పాహార విందు జరిగింది.

శ్రీ రఘురామయ్య ప్రసంగాన్ని కొనసాగిస్తూ, దేశంలో విరిస్థితులు అవాంఛనీయ స్థితిలో వున్నాయని, ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ మన రాష్ట్రంలో అనైక్యతతో మనస్పర్థలతో ప్రవర్తిస్తే భవిష్యత్తు అంధకారమయమైపోతుందని, అందువలన గతాన్ని విస్మరించి అందరి శ్రేయస్సుకోసం, రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థల పటిష్టతను అరికి రాజీమార్గాలు ఏమనరించవలసివచ్చిందని వివరించారు.

తనకు కాకపోయినా తన తరంలో వేకులు, మత, బంధు ఎక్కువ ప్రాతిపదికతో వ్యవహరించేవారు ఎక్కువ కాక తప్పదని శ్రీ రఘురామయ్య అభిప్రాయపడ్డారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి పరిచయులకు, శ్రీ రఘురామయ్యకు స్వాగతం చెబుతూ భారత దేశాన్ని, ప్రజాస్వామ్య విధానాలపై విశ్వాసం వుంచి ప్రజాశ్రేయస్సును ఆకాంక్షించి, నాటినుంచి నేటివరకు పరిపాలన చేయగల కీలకమార్గాలుకల్గిన పార్టీ కాంగ్రెసు ఒక్కటే అని, పరిపాలనా రంగంలో ప్రజాస్వామ్య విధానాలకు సమన్వయం కలిగిన కాంగ్రెసు పార్టీ పంచ ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య విధానాలకు బోధపడుతుని తగు పరిష్కారంవలె ప్రాథమిక పద్ధతులో కాని, క్రియాశీలక పద్ధతిలో కాని కమిత్తం లేకుండానే పేరు ప్రముఖుల విధానంపలన రంగంలో ఏర్పడిన కార్యకర్తలు బాధపడుతున్నారని ఇలా అయితే, ముందు కాంగ్రెసులకి యువజులను ఎలా ఆకర్షించగలరని ఇదంతా ఆరోగ్యకర మైన సంప్రదాయం కాదని అన్నారు.

గుంటూ I, II నియోజకవర్గాలనుంచి ఎవరికి కాంగ్రెసుకమిటీ పద్యులలోనే ఎవరికి తెలియదని, ఇట్టి స్థితిలో కాంగ్రెసు కార్యకర్తల కర్తవ్యమేమిటో అయోమయంగా వున్నదని, కాంగ్రెసులో చీలికలు అవాంఛనీయమని, కాంగ్రెసువారు అందరు ఐక్యతతో కృషిచేసినకాని ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెసుకు లభించిన విజయం నుస్థిరంగా వుండదని, అటి ఎరికామంకొరకై కాంగ్రెసు వాదులు ఐక్యతతో కృషిచేయవలసిన అవసరం ఎక్కువగా వున్నదని అవేదన పూర్వకంగా ప్రసంగించారు.

ప్రాథమిక పురపాలక సంఘం పద్యులు, ప్రసిద్ధ న్యాయవాది శ్రీ లక్ష్మీరాజు సూర్యనారాయణ కర్మ మాట్లాడుతూ, ప్రజలతోను, కాంగ్రెసు కార్యకర్తలతోను నిమిత్తం లేకుండా ఏ ఒక్కరిద్దరో కొల్పోయి వారి సులెని వారితో జిల్లా, పట్టణ కాంగ్రెసు కమిటీలు ఏర్పాటుచేస్తే అట్టి సంఘాలు ఆశించిన ఫలితాలు పొందవచ్చు కాని, ప్రజలు అట్టివారి సహకారం ఇవ్వరని, ఎదికొలాలా పాటు కాంగ్రెసు పార్టీ ప్రజలలో మనసులలో లంచే అంతకన్నా పేరొల్లుగా అది ప్రజల మధ్యకు వెళ్ళాలంగాలని, అనాడే కాంగ్రెసుకు సుస్థిరత్వం చేకూరుతుందని వక్కాణించారు.

శ్రీ పంద్యాల కొండమాదాయ్యుడు వందన సమర్పణం కావించారు.

చీరాలలో భారత-సోవియెట్ సాంస్కృతిక సమితి

చీరాల జనవరి 27 — మొన్న ఇక్కడ ఇండో-సోవియెట్ సాంస్కృతిక సమితి మహా సభ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. జాలీశ్వరరావు అధ్యక్షతన టౌను హాలులో జరిగినది. ఈ సంఘం ఆంధ్ర శాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఎస్ శర్మ మాట్లాడుతూ రాజకీయాలు, విమర్శలు లేకుండా ఈ సంఘం పని చేస్తున్నదన్నారు.

శ్రీయుతులు వేమవరపు వెంకటేశ్వర్లు, పి. పి రావు, అబ్రహాం, కృష్ణమూర్తి, డి. పీతా రామాంజనేయులు, జె. తోషి ప్రసంగిస్తూ మనదేశం విషయంలో అనేక సందర్భాలలో సోవియెట్‌రష్యా అనుసరించిన విధానం మనకు ఎంతో మేలు చేకూర్చినదన్నారు.

కస్వనరు శ్రీ శిరిగిరి సత్యనారాయణ అభివందనలతో సభ జయప్రదంగా ముగిసినది.

ఉయ్యూరులో లారి ప్రమాదం

బాలుని దుర్మరణం

ఉయ్యూరు, జనవరి 27 — ఇక్కడికి జిల్లా పరిషత్ హైస్కూలులో మూడవ ఫారం చదువుతున్న 12 సంవత్సరాల విద్యార్థి పరిషత్ తేది ఉదయం హైస్కూలుకు వెళుతున్నవుడు విజయవాడ వైపున వెడుతున్న లారీ అకస్మాత్తుగా ఎళ్ళిన దుస్సంఘటనలో అనునే ఆ బాలుడు మరణించాడు.

లారీ డ్రయివరు, క్లీనరు పారిపోయారు.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers, Ltd., Vijayawada-2 Editor : Narla Venkateswara Rao